
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 267, పేజీలు : 10+4 వెల : 6.50


ఆజంఖాన్‌కు జైలు.. బెయిలు

భారత్‌పై పాకిస్థాన్ భారీ కుట్ర

5లో


గురువారం నరసాపురం మండలం పెదమైనవానిలంక గ్రామంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## పల్లె ప్రజల ఆత్మవిశ్వాసమే
# ప్రగతికి తొలిమెట్టు

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

### సముద్రపు కోత నివారణకు రూ.15 కోట్లు

### దత్తతగ్రామంలో పర్యటించిన కేంద్ర మంత్రి

**నరసాపురం- ప్రభాతవార్త :** గ్రామస్తుల ఐక్యత అందరూ ఒకే మాటపై ఉండి అభివృద్ధి పనులు చేసుకుంటే సమస్యలు పరిష్కారం కాగలవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆత్మ విశ్వాసంతో ఒకటిగా కదిలినప్పుడు సముద్రపు కోతనుకూడా నివారించుకోగలుగుతారని ఇందుకు పెదమైనవానిలంక గ్రామం చక్కని ఉదాహరణగా నిలుస్తుందన్నారు. గురువారం నరసాపురంమండలం, పెదమైనవానిలంక గ్రామంలో దాదాపు మూడు గంటల పాటు ఉండి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా గ్రామాన్ని పట్టి పీడిస్తున్న సముద్రపు కోతనుకూడా నివారించడానికి ఆమె నడుంబిగించారు. నాలుగేళ్ల క్రితం నిర్మలా సీతారామన్ ≫2

# విద్యుత్‌లో మరో ముందడుగు

- ఎపిజెన్‌కో మూడవ యూనిట్‌ను జాతికి అంకితం చేసిన సిఎం జగన్
- నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాయే లక్ష్యం
- పెన్నానదిపై కాజ్‌వేకు శంకుస్థాపన
- సాగుకు 9 గంటల ఉచిత విద్యుత్ కొనసాగిస్తాం: సిఎం


ఎపిజెన్‌కో మూడవయూనిట్ ప్రారంభిస్తున్న సిఎం జగన్

**నెల్లూరు కలెక్టరేట్, ముత్తుకూరు, అక్టోబరు 27 ప్రభాతవార్త:** శ్రీదామోదరం సంజీవయ్య ఎపిజెన్‌కో థర్మల్‌స్టేషన్‌లో మూడవయూనిట్‌ను జాతికి అంకితం చేసిన నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ రంగంలో మరో ముందడుగు వేసినట్లయ్యిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం నేలటూరులో గల శ్రీదామోదరం సంజీవయ్య ఏపిజెన్‌కో థర్మల్‌స్టేషన్‌లో 800 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసే మూడవ యూనిట్‌ను ఆయన గురువారం జాతికి అంకితం చేశారు. దీనితోపాటు మత్స్యకారేతర ప్యాకేజీ కింద ముత్తుకూరు మండలంలోని 1,61,128 మంది లబ్ధిదారుల ఖాతాలో రూ. 36 కోట్లు జమ చేసిన ముఖ్యమంత్రి, 400 పడవలు నిలిచేలా రూ. 25 కోట్ల రూపాయలతో ముత్తుకూరు సమీపంలో నిర్మించనున్న ఫిషింగ్‌జెట్టికి శంకుస్థాపన చేయడంతోపాటు కోవూరు నియోజకవర్గంలోని ముదివర్తి-ముదివర్తిపాలెంలమధ్య పెన్నానదిపై రూ. 93.32 కోట్ల రూపాయలతో నిర్మించనున్న కాజ్‌వేకు శంకుస్థాపన చేశారు.

అనంతరం నేలటూరు సమీపంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సిఎం మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీలతోఎపిజెన్‌కో స్వయంగా నిర్మించిన శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్‌పవర్ స్టేషన్‌లో 800 మెగావాట్ల ప్లాంట్‌ను జాతికి అంకితం చేయడంతో రాష్ట్ర విద్యుత్‌రంగంలో మరో ముందడుగు పడిందన్నారు. దివంగత ముఖ్య మంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి 2008లో శంకుస్దాపన చేసిన థర్మల్‌స్టేషన్‌కు రాష్ట్ర తొలి దళిత ముఖ్య మంత్రి శ్రీదామోదరం సంజీవయ్య పేరు పెట్టుకో వడం జరిగిందన్న ఆయన దేశంలోనే తొలిసారి ప్రభుత్వ రంగంలో సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి మహానేత రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు.

**నాణ్యమైన..నిరంతర విద్యుత్ సరఫరానే లక్ష్యంగా..**

రాష్ట్రంలో గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల వినియోగదారులందరికీ రోజంతా నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యమని పేర్కొన్న ముఖ్యమంత్రి దీనితోపాటు వ్యవసాయానికి తొమ్మిది గంటలపాటు ఉచితవిద్యుత్‌ను అందించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ పవర్‌స్టేషన్‌లోని మూడవయూనిట్ కోసం రూ. 3200 కోట్లు యుద్ధ ప్రాతిపదికన ఖర్చుచేశామన్న జగన్మోహన్ రెడ్డి మూడు సంవత్సరాల నాలుగు ≫2

## ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా హాస్యనటుడు ఆలీ



**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. చలనచిత్ర హాస్యనటుడు,కథానాయకుడు ఆలీని ఎపి ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారునిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గత కొద్ది సంవత్సరాలుగా అధికారిక పదవి కోసం ఎదురు చూస్తున్న ఆలీకి ఇది శుభవార్తగా మారింది. సిఎం జగన్ తనకు నమ్మకంతో అప్పజెప్పినందుకు ఆలీ కృతజ్ఞతలు తెలిపినట్లు సమాచారం. ఈ పదవిలో తాను బాధ్యతాయుతంగా నియమ నిబంధనలతో నిర్వహిస్తానని ఆలీ ఆనందంతో చెప్పినట్లు తెలుస్తోంది. ఆలీ సిఎం జగన్ వెన్నంటి ఉంటున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఆయన వైఎస్సార్సీ ఎన్నికల ప్రచా ≫2

# ఇక రవాణా వ్యవస్థ పటిష్టం

### నేషనల్ హైవేలను అనుసంధానిస్తూ 25 రహదారుల నిర్మాణం

### వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు కనెక్టివిటీ

### ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని రవాణా వ్యవస్థలో పూర్తి స్థాయిలో మార్పులు తీసుకుని వస్తామని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో పారిశ్రామికరణను ప్రోత్సహించే దిశలో ఈ చర్యలను చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ రహదారుల నిర్మాణం, నిర్వాహణ, నూతన వంతెనల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. రెండు విడతలుగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోని రవాణా వ్యవస్థలో పటిష్టమైన మౌలిక మార్పులు తీసుకుని రావాలని ప్రభుత్వం భావిస్తోంది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు, నిరంత పర్యవేక్షణలో అయిదు ప్రధాన పోర్టులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. రవాణా వ్యవస్థలో మౌలిక మార్పులు తీసుకుని రావడం ద్వారా మంచి ఫలితాలను సాధించడానికి నేషనల్ హైవేలను అనుసంధానిస్తూ 400కిలోమీటర్లు మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించింది. ఇందుకు అనుగుణంగా అత్యధిక హైవేల నిర్మాణానికి సంబంధించి కేంద్రంతో సమన్వయం చేసుకునే దిశలో అడుగులు వేస్తోంది. ఇందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారయంత్రాంగంతో చర్చించి కార్యచరణ ప్రణాళికను రూపొందించారు. రవాణా వ్యవస్థ అన్ని విధాలుగా మెరుగుపడితే పారిశ్రామికాభివృద్ధి సతర్వం జరుగుతుందని పలు సందర్భంలో వెల్లడించారు. అధికార వర్గాల సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో నిర్దేశిత రహదారుల అభివృద్ధిపై సిఎం జగన్ తరచు ఉన్నతస్థాయి అధికార యంత్రాంగంతో ఇటారక్ట్ అవుతున్నారు. అయిదు ప్రధాన రోడ్డులు అభివృద్ధి, 25 వాటికి అనుసంధాన రహదారులకు సంబంధించి సమాచారాన్ని అనుసరించి ఈ సందర్భంలో ఆయన ఆయా అధికారులు మార్గదర్శనం చేస్తూ ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగవలసివుందన్నారు. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుందన్నారు. దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమవుతుందన్నారు.

విజయవాడ బెంజి సర్కిల్ వద్ద పశ్చిమ వైపుకు మూడు లైన్ల ప్లైవోవరుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. ఈ దారిలో ట్రాఫిక్‌నునియంత్రించే క్రమంలో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలి దశలో నిర్మించాల్సి వుందన్నారు. ఇందుకు కేంద్రం అనుమతి లభించిందన్నారు. వెనుకబడిన రాయలసీమ జిల్లా లలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటుచేసి బెంగుళూరు- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయమాల తొలిదశలో చేపట్టాల్సి వుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేంద్రానికి జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి స్దానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు. ఇప్పటికే కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ ≫6



# బ్రేక్ దర్శనాల్లో మార్పులు!

### తిరుమలలో భక్తుల సౌకర్యం కోసం నవంబర్ 8 నుంచి కొత్త వేళలు!

### ప్రయోగాత్మకంగా అమలుకు టిటిడి నిర్ణయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలలో సుదీర్ఘ కాలంగా అమలవుతున్న శ్రీవేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందుకు ప్రయోగాత్మకంగా ఆచరణలోకి తీసుకురావడానికి నవంబర్ 8,9,10తేదీలను ఖరారుచేసింది. సాధారణరద్దీ ఉండే మంగళ, బుధ, గురువారాల్లో విఐపి బ్రేక్ దర్శనాల వేళలను ఉదయం 5.15గంటలకు బదులు ఉదయం 10గంటలకు మార్పుచేస్తే ఎలా ఉంటుందనే సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నారు. ఈ సమయంలో విఐపిల నుంచి శ్రీవారి సామాన్యభక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకపోవడం, విఐపిలు సాఫీగా, ప్రశాంతంగా కొండకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని రెండుమూడు గంటల్లోపే తిరుగుప్రయాణం కావడానికి సులభంగా ఉంటుందనే అంచనా. దీనివల్ల రాత్రివేళల్లో సర్వ దర్శనం కోసం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచివుండే భక్తులకు ఉదయంవేళ మరింత త్వరగా, సులభంగా స్వామివారిని దర్శించుకునే వీలుకల్పించినట్లవుతుందనేది టిటిడి వర్గాల ఆలోచన.

అంతేగాక ఇప్పుడు అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల వేళ తెల్లవారుజామున 5.15గంటల నుంచి ఉదయం 8,9గంటల వరకు సుమారు మూడుగంటలు విఐపి బ్రేక్ దర్శనాలే అమలవుతున్నాయి. దీనివల్ల ముందురోజు తిరుమలకు చేరుకొంటున్న ప్రముఖ భక్తులేగాక సిఫార్సు లేఖల ద్వారా విఐపి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు పొందిన భక్తులు వసతికోసం గదులను ముందురోజు ఉదయం 10గంటలకే బుక్‌చేసుకుని మరుసటిరోజు మధ్యాహ్నం 12,1గంటలోపు ఖాళీచేస్తున్నారు. ఇది సామాన్యభక్తులకు చాలా అసౌకర్యంగా మారిందనేది టిటిడి పాలకమండలి, అధికారుల అంచనా. ఈనేపథ్యంలో విఐపి బ్రేక్‌దర్శనాలవేళలను మార్పుచేస్తే వసతి సౌకర్యం కొంత సులభమవుతుందనేది భావిస్తున్నారు. ఈవిషయంలో ఇప్పటికే బ్రహ్మోత్సవాల ముందు పాలకమండలి కూలంకుషంగా చర్చించి వెల్లడించింది. దీన్ని వెంకన్న బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించినా ≫2

## అమరావతి పాదయాత్రపై విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైతుల పాదయాత్రకు అనుమతిని రద్దు చేయాలంటై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్, పాదయాత్రకు అడ్డంకులు లేకుండా చూడాలని రైతులు వేసిన పిటిషన్లపై హైకోర్టు గురువారం విచారించింది. పాదయాత్రలో 600 మంది రైతులు మొదటి నుంచి చివరి వరకు పాల్గొనడం కష్టమని రైతుల తరుపు న్యాయవాది కోర్టులో వాధించారు. రోటేట్ అవతుంటారని తెలిపారు. ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలువిన్పిస్తూ హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి మాత్రమే పాదయాత్రకు సంబంధించి పోలీసులు వ్యవహరించారని వివరించారు. ఈ విషయంలో తమకు సమయంలో కావాలని కోర్టును కోరారు. పోలీసు ఆంక్షలు కారణంగా తాము బలవంతంగాయాత్రను వాయిదా వేసుకున్నామని రైతుల తరుపు న్యాయవాది కోర్టుకు వివరించారు. తమకు వెంటనే కేసు విచారించాలని కోరారు. దీనిపై న్యాయస్దానం స్పందిస్తూ విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. రేపు అన్ని పిటిషన్లు కలిపి విచారించి ఉత్తర్వులు జారీ చేస్తామని వెల్లడించింది.

## పిల్లలపై విచారణ ఏమిటి? హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి ప్రధానకార్యదర్శి చింతకాయల విజయ్‌పై సిఐడి కేసులో అధికారులు పదే,పదే ఆయన ఇంటికి వెళ్లడం ఎందుకని, పిల్లలను విచారించడం ఏమిటనిహైకోర్టు ప్రశ్నిం ≫2

# బిగ్‌బాస్‌కు చిక్కులు!

### నాగార్జున సహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగులో ప్రసారమవుతున్న బిగ్‌బాస్ ఆరవ సీజన్‌కు న్యాయపరమైన చిక్కులు ఎదురవుతున్నాయి. ఈ షో మధ్యలో నిలిచిపోతుందా? అనే సందేహాలు తలెత్తున్నాయి. అశ్లీలత అనగా కేరాఫ్‌గా బిగ్‌బాస్ రియాల్టీ షోమారిందనే విమర్శలున్నాయి. ఇటీవల మూడు నాలుగు వారాలుగా ఈ షోలో వస్త్రధారణ విషయంలో ఇంటి సభ్యులు జాగ్రత్త పడినా, ఆరో సీజన్ ఆరంభం నుంచి షోను పరిశీలిస్తే అత్యంతరకరకరంగా మారింది. ఇంటి సభ్యులమధ్య ద్వందార్థ సంభాషణలు చోటు చేసుకున్నాయి. నట్టింట్లో ఈ షో చూడలేమని విమర్శలు వచ్చాయి. సిపిఐ నారాయణ దీనిని ఓ బూతు కార్యక్రమంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో నట్టింట్లో ఈ షోను చూడలేమంటూ ఎపి హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. గురువారం ఈ షోపై విచారణ నిర్వహించింది. షోకు అతిధ్యమిస్తున్న టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నాగార్జునతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కుడా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఈ పిటిషన్‌పై హైకోర్టు రెండు దఫాలు విచారణ జరిపింది. బిగ్‌బాస్ షోను కనీసం రెండు లేదా మూడు ఎపిసోడ్‌లను చూస్తామని ఎపి హైకోర్టు ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ డీవీఎస్ సోమయాజుతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

# క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

**విజయవాడ క్రైం,అక్టోబరు 27,ప్రభాతవార్త:** పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రసాదంపాడు, వీక్షిత్ రెసిడెన్సీలో క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్న తణుకుకు చెందిన అడబాల బాపన్న, చేబ్రోలుకు చెందిన పసినిపల్లి దుర్గారావు, ఉంగుటూరుకు చెందిన రావిపాటి శ్రీనివాసరావు, ప్రసాదంపాడుకు చెందిన వెలగా తులసీరాం, కైకవరంకు చెందిన వెలగ సాయికృష్ణ, కైకవరంకు చెందిన ఉండే రాఖడకుమార్, నిడదవోలుకు చెందిన రామకుర్తి ప్రతాప్‌దుర్గ నాగ సురేష్‌లను అరెస్ట్‌చేసి వారి నుండి 13 సెలఫోన్‌లు కల్గిఉన్న కమ్యూనికేషన్ లైన్‌బాక్స్‌లు-2,2 లాప్‌టాప్‌లు,10 సెల్‌ఫోన్‌లు, రూ.2,40వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏడిసిపి కె.శ్రీనివాసరావు, ఎసిపి వివిఎస్ఎన్ వర్మ, సిఐ చంద్రశేఖర్‌లు వారి సిబ్బందితో కలిసి పట్టుకున్నారని సెంట్రల్ ఏసిపి పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో నిర్వహిం ≫2

### తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసు
# రిమాండ్‌కు తిరస్కృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు27:** నలుగురు టిఆర్ఎస్ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులను గురువారం రాత్రి సరూర్‌నగర్‌లోని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. పోలీసులు భారీ బందోబస్తు నడుమ 8 పోలీస్ వాహనాల్లో నిందితులనునివాసానికి తీసుకొచ్చారు. కాగా, ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పోలీసుల విజ్ఞప్తి మేరకు నిందితులను రిమాండ్‌కు ఇచ్చేందుకు న్యాయమూర్తి తిరస్కరించారు. సరైన ఆధారాలులేవని న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ పీసీ యాక్ట్ కింద ఈ కేసు వర్తించదని, 41 సిఆర్‌పీసీ నోటీసు ఇచ్చి విచారించాలని ఆదేశించారు. కాగా, బుధవారం రాత్రి హైదరాబాద్ శివారు మొయినాబాద్ అజీజ్ నగర్‌లోని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో సోదాలు చేసిన పోలీసులు ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి, హైదరాబాద్‌కు చెందిన నంద కుమార్, ఏపీలోని అన్నమయ్య జిల్లా చిన్న మండెం మండలంలో శ్రీమంత్రరాజ పీఠం నిర్వహిస్తున్న సింహయాజీలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రాత్రి నుంచి శంషాబాద్ గ్రామీణ పోలీస్ స్టేషన్‌లోనే ముగ్గురు నిందితులను విచారించారు. అనంతరం ≫2


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి విశాల్‌గున్ని

# లోన్‌యాప్ కేసులో ఏడుగురు నిందితుల అరెస్టు

### మరి కొందరి కోసం గాలింపు

**విజయవాడ క్రైం,అక్టోబరు 27,ప్రభాతవార్త:** బెజవాడలో సంచలనం సృష్టించిన లోన్‌యాప్‌కు బలైన ఆటోడ్రైవర్ మణికంఠ కేసులో వేగంగా స్పందించిన విజయవాడ పోలీసులు లోన్‌యాప్‌కు సంబంధిం 7గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి విశాల్‌గున్ని మాట్లాడుతూ కేసు దర్యాప్తులో భాగంగా గజియాబాద్, బెంగుళూరు, ముంబై, పూణె, జైపూర్ ప్రాంతాలకు బృందాలుగా వెళ్లి అక్కడ ఎంతో చాకచక్యంగా 2 యాప్ కంపెనీలకు చెందిన డైరెక్టర్లయిన లతీఫ్, అనురాగ్ సింగ్, శంకరప్ప మంజునాథ్, సోహైల్, అరుణ్, మాతుర్, నవీన్‌రెడ్డి, రిత్విక్ అహిర్‌వాల్ అనే ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసామని తెలిపారు. వీరిలో సొహైల్, లతీఫ్‌లు వన్సిహో టెక్నాలజీకి సంబంధించిన వారు కాగా, శంకరప్ప మంజునాథ్, నవీన్‌రెడ్డిలు గిబ్సోనార్ టెక్నాలజీకి సంబంధించిన వారన్నారు. టెక్నికల్‌గా ఈ కేసు చాలా క్లిష్టమైన కేసని నిందితుల మోడరన్ ఆప్టిట్యూట్ ఏంటంటే రుణాల చెల్లింపుగా జమ చేసిన మొత్తాన్ని చిన్న చిన్న కమీషన్లు చెల్లించిన థర్డ్ పార్టీ వ్యక్తుల ఖాతాలలో, యుపిఐల ద్వారా జమ చేస్తారన్నారు. ఆపై మధ్యవర్తుల సదరు డబ్బును వేరే ఖాతాల లోకి మళ్లిస్తారని పేర్కొన్నారు. ≫2



గురువారం నెల్లూరుజిల్లా ముత్తుకూరు మండలం నేలటూరులో మత్స్యకారేతర ప్యాకేజీ జమ చేస్తున్న సీఎం

# విద్యుత్‌లో మరో ముందడుగు

>> నెలల్లో ప్రాజెక్ట్ పూర్తిచేసి జాతికి అంకితం చేశామన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలలో దాదాపు 45 శాతం విద్యుత్ ప్రభుత్వ రంగ విద్యుత్‌సంస్థలే ఉత్పత్తి చేస్తున్నాయన్న ముఖ్యమంత్రి నేడు జాతికి అంకితం చేయబడ్డ మూడవ ప్లాంట్‌నుండి రోజుకు 19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఎపిగ్రిడ్‌కు సరఫరా అవుతుందన్నారు. సాధారణ థర్మల్ విద్యుత్‌ప్లాంట్‌తో పోలిస్తే సూపర్ క్రిటికల్ ప్లాంట్ తక్కువ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తుందన్న ఆయన దీనివల్ల వెలువడే కాలుష్యం కూడా తక్కువగానే వుంటుందన్నారు.

**భూములిచ్చిన రైతులకు అభివాదం**

కాగా ఓ వైపు కృష్ణపట్నం పోర్టు..మరోవైపు థర్మల్‌పవర్‌ప్లాంట్...ఈ రెండూ ఈ ప్రాంతంలో రావాలి..వీటి ద్వారా జిల్లా అభివృద్ధి చెందాలని ఈ ప్రాజెక్టుల కోసం భూములిచ్చిన రైతులందరికీ నిండుమనస్సుతో శిరస్సు వంచి అభివాదం చేస్తున్నానన్న ముఖ్యమంత్రి వారందరికీ మంచి కార్యక్రమాలు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే 326 కుటుంబాలకు ఉద్యోగాలివ్వడమే కాకుండా రెండవదశలో మరో 150 కుటుంబాలకు ఉద్యోగాలిచ్చే ప్రక్రియ మొదలుపెట్టామన్నారు.

**మరో ఎన్నికల హామీ నెరవేరుస్తున్నాం**

ఇక తాను ఇక్కడికి వచ్చేందుకు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం ఒక కారణమయితే మరో కారణం ఎన్నికల సమయంలో తానిచ్చిన హామీని నెరవేర్చేందుకేనన్న ముఖ్యమంత్రి ఆనాడు చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ 16,337 మత్స్యకారేతర కుటుంబాలకు రూ. 36 కోట్లు జమ చేస్తున్నామన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడుకు ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తొస్తారన్న సిఎం ఆయన పరిపాలనలో మంచేమీ జరక్క పోయినా..ఎన్నికలప్పుడు హడావుడి మాత్రం వుంటుందన్నారు. అందులో భాగంగానే అప్పట్లో 3500 మందికికూడా రూ. 14 వేలు ఇవ్వలేకపోయారన్న జగన్మోహన్‌రెడ్డి నేడు వారికి మిగిలిన సొమ్ము ఇవ్వడమే కాకుండా మిగిలిపోయిన 12,787 కుటుంబాలకు మంచిచేస్తూ మొత్తం అందరికీ కూడా మత్స్యకారేతర ప్యాకేజీ ఇస్తున్నామన్నారు.

**రూ.93 కోట్లతో కాజ్‌వే..రూ. 25 కోట్లతో జెట్టి**

ఇక ఈ ప్రాంత మత్స్యకారుల కోసం రూ. 25 కోట్లతో ప్రత్యేకజెట్టీ నిర్మించనున్నామన్న ముఖ్యమంత్రి దానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అలాగే కోవూరు ఎమ్మెల్యే అడిగినమీదట ముదివర్తి-ముదివర్తిపాలెంల మధ్య పెన్నానదిపై రూ. 93 కోట్ల రూపాయలతో కాజ్‌వే నిర్మించనున్నామన్న ఆయన అందుకు సంబంధించిన శంకుస్థాపన నేడు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల సముద్రం నుండి వచ్చే బ్యాక్‌వాటర్‌ను అపగలుగుతామని..నాలుగు మండలాలకు నీటిసమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఇక మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అడిగిన ఉప్పుకాలువ, వెంకటాచలం-తిరుమలమ్మ హైలెవల్ బ్రిడ్జల నిర్మాణాల కోసం రూ. 12 కోట్లు, కృష్ణపట్నం రోడ్డు-పొట్టెంపాడు వయా బ్రహ్మదేవం రోడ్డు నిర్మాణానికి మరో రూ. 10 కోట్లు మంజూరు చేస్తున్నామన్న సిఎం ఈమధ్యకాలంలో ప్రారంభించిన నెల్లూరు బ్యారేజ్‌కు స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి పేరు పెడుతున్నట్టు ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రతి ఒక్కరికీ మంచి చేస్తూ అడుగులు వేగంగావేస్తున్న మనందరి ప్రభుత్వానికి... ప్రతిఇంటికీ మంచి చేయాలన్న తపన, తాపత్రయంతో అడుగులువేస్తున్న ప్రభుత్వానికి...ప్రతి గ్రామంలోకూడా రూపురేఖలు మార్చాలన్న తాపత్రయంతో అడుగులు వేస్తున్న మన ప్రభుత్వానికి అందరి ఆశీస్సులు వుండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

**విద్యుత్‌రంగంలో ఎన్నో మార్పులు : మంత్రి పెద్దిరెడ్డి**

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర విద్యుత్-అటవీశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలోని విద్యుత్‌రంగంలో ఎన్నో మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో ఏవైతే నష్టాల ఊబిలో కూరుకుపోయాయో వాటన్నింటినీ నేడు ముందుకు తీసుకుకెలుతున్నామన్న ఆయన 24 గంటలు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తుండడంతోపాటు రైతులకు చెప్పినట్లు వ్యవసాయానికి పగటిపూట నిరంతరంగా 9 గంటలు విద్యుత్ ఇస్తున్నామన్నారు.ఇక చవక విద్యుత్‌ను తీసుకొచ్చి ఆదా చేయాలన్న ఉద్దేశంతో ఈ మూడేళ్ళలో దాదాపు రూ. 4,925 కోట్లు ఆదా చేశామన్న విద్యుత్‌శాఖామంత్రి డిస్కమ్‌లను ఆదుకొనేందుకు ఈ మూడేళ్లలో ముఖ్యమంత్రి రూ. 40 వేల కోట్ల ఆర్ధికసాయం చేశారన్నారు. విద్యుత్‌శాఖ మరో 20 సంవత్సరాల తర్వాత కూడా ఇలావుండాలన్న ఆలోచనతో సిఎం వున్నారని..ఈ నేపథ్యంలో ప్రతినెలా విద్యుత్‌శాఖపై సమీక్షలు జరుపుతూ అండదండగా వున్నారన్నారు.

**ఏది కావాలన్నా లేదు అనని ముఖ్యమంత్రి : మంత్రి కాకాణి**

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏది అడిగినా కాదనకుండా..ఏది కావాలన్నా లేదనని సిఎం మన రాష్ట్రానికి వుండడం మనందరికీ గర్వకారణమన్నారు. ఫిషింగ్‌జెట్టీగానీ, మత్స్యకారేతప్యాకేజీ గానీ జగన్మోహన్‌రెడ్డి తప్ప మరెవ్వరూ ఇవ్వలేరన్న ఆయన చంద్రబాబునాయుడు మాటలరూ పరిమితమన్నారు.


నరసాపురం మండలం పెదమైనవానిలంక గ్రామంలో సముద్రకోతను పరిశీలిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# తిరస్కృతి

>> గురువారం సాయంత్రం శంషాబాద్ గ్రామీణ పోలీస్ స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత నిందితులను సరూర్‌నగర్‌లోని న్యాయమూర్తి ముందు పోలీసులు హాజరుపరిచారు. జడ్జి ఇంటి ముందు పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. కాగా, శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే వైద్య పరీక్షలు పూర్తి చేసినట్లు వైద్యులు చెప్పారు. నర్కుడ పీహెచ్‌సీ వైద్యుడు పీఎస్‌కు వచ్చి నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గురి సెల్ ఫోన్లను స్వాధీనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ డేటా ఆధారంగా వీరు ఎవరితో టచ్‌లో ఉన్నారన్న కోణంలో ఎంక్వయిరీ చేస్తున్నారు. కాగా, నందు అనే వ్యక్తి పొలిటికల్ లీడర్లతో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఈ ముగ్గురూ, టిఆర్ఎస్‌కు చెందిన అచ్చంపేట, పినపాక,కొల్లపూర్,తాండూరు ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, రేగా కాంతరావు, హర్షవర్ధన్‌రెడ్డి, రోహిత్‌ంరెడ్డిలు పార్టీ మారితే డబ్బు,కాంట్రాక్టులు, పదవులు ఇస్తామంటూ ప్రలోభ పెట్టారని పోలీసుల అభియోగం. ఈ కుట్రను సైబరాబాద్ పోలీసులు భగ్నం చేయడం. తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**ముగ్గురిపై ఎఫ్ఐఆర్... అందులో కీలక అంశాలు**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాంహౌస్ వేదికగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొనుగోలుకు యత్నించిన ఘటనలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించిన ముగ్గురు నిందితుల్ని పోలీసులు విచారించారు. ఎమ్మెల్యేల బేరసారాల వెను ఎవరున్నారనే విషయంపై ప్రశ్నిస్తున్నారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్-8, సెక్షన్-120 బి కింద మెయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఏ1గా ఢిల్లీకి చెందిన రామచంద్ర భారతి, ఏ2గా హైదరాబాద్‌కు చెందిన నందకిశోర్,ఏ3గా తిరుపతికి చెందిన సింహయాజులును చేర్చారు. నిందితుల నుంచి వివరాలను సేకరించిన తర్వాత ఏసీబీ న్యాయమూర్తి ముందు హాజరుపరిచ్చారు. కాగా, ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బిజెపిలో చేరితే వంద కోట్లు ఇప్పిస్తామని సతీశ్ శర్మ అలియాస్ రామచంద్ర భారతీ ఆఫర్ చేశారని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. నందు మధ్యవర్తిత్వంతో ఫామ్‌హౌజ్‌కు సతీశ్‌శర్మ,సింహయాజులు వచ్చారని ఫిర్యాదులో తెలిపారు. టిఆర్ఎస్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరితే వంద కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రోహిత్‌రెడ్డి ఆరోపించారు. బిజెపిలో చేరకపోతే ఈడీ,సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలతో కేసులు నమోదు చేస్తామని బెదిరించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# నిందితుల అరెస్టు

>> లోన్ యాప్‌కు సంబంధించి సుమారు 138 అకౌంట్లను ఫ్రీజ్ చేసామ,ఈ కేసులో మరి కొంత మంది నిందితులకోసం 4 టీంలు దర్యాప్తు నిమిత్తం తిరుగుతున్నాయన్నారు. ప్రజలెవరూ కూడ అనధికార లోన్ యాప్‌లనుండి లోన్ తీసుకో వద్దని వారు గనక ఏవైనా వేధింపులకు పాల్పడితే పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, విజయవాడ పోలీసులు ప్రజల భద్రతకు చాలా ప్రాముఖ్యత నిస్తున్నామన్నారు.నేషనల్ బ్యాంక్‌లు,లోన్ రిజిష్టర్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూట్ నుండి మాత్రమే లోనులు తీసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

# తొలిమెట్టు

>>ఈగ్రామాన్ని దత్తత తీసుకున్నారు. గ్రామంలో అప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. సమస్యలతో మూలుగుతున్న మారుమూల గ్రామంలో సీతారామన్ చేయూతతో మత్స్యకారుల జీవితాలకు కొత్త వెలుగులువచ్చాయి. ఈ సందర్భంగా పూర్తయిన పలుపనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ గ్రామస్థులంతా ఒకటిగా ముందుకు సాగాలని ఏ సమస్య వచ్చినా గ్రామ సమస్యగా భావించిఐక్యంగా దానిని సాధించాలన్నారు. దేశంలో ఒకటి రెండుచోట్ల మాత్రమే సముద్రపు కోతకు ఇంతవరకు అడ్డుకట్ట వేయగలిగారని అదే టెక్నాలజీతో పెదమైనవానిలంక గ్రామంలో కూడా ఐఐటి నిపుణుల సహకారంతో రూ.15 కోట్ల ఖర్చుతో పెదమైనవానిలంక బీచ్ అందాలు చెక్కు చెదరకుండా కోతను నివారించడానికి అత్యంత అధునాతన సాంకేతికతను జోడించిఅడ్డుగోడ నిర్మిస్తారన్నారు. ఇందుకు ఆసంస్థలోని అత్యంత ఉన్నత స్థాయి నిపుణులు గ్రామానికి వచ్చి కేంద్రమంత్రి సమక్షంలో విషయాలను వెల్లడించారు. గ్రామంలో రూ.35 లక్షలతో వాటర్‌హెడ్ ట్యాంక్, రూ.40 లక్షలతోనిర్మించిన గ్రామసచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాలను మంత్రి ప్రారంభించారు. జిల్లా పర్యటనలో భాగంగా తొలుత మత్స్యపురి గ్రామంలో ఎంపి లాడ్స్ నుండి రూ.125 లక్షలతో నిర్మించిన రాపిడ్ సాండ్ ఫిల్టర్ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. నీరు శుద్దిచేస్తున్న తీరును పరిశీలించారు. మంచినీటి చెరువు గట్టున కొబ్బరి మొక్కలు నాటారు. అనంతరం మంత్రి నరసాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్‌కు చేరారు. అక్కడ అధికారులతో సమీక్ష జరిపారు. బిజెపి రాష్ట్ర నాయకులు సోము వీర్రాజుతో కలిసి పార్టీ విషయాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పలు అంశాలను ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తెచ్చారు. అక్కడ నుండి బయలుదేరి మంత్రి పిఎం లంక వచ్చారు. గ్రామంలో నైపుణ్యతా కేంద్రాన్ని జిల్లాస్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని గ్రామ యువత ఉన్నతస్థాయికి వెళ్లేలా తీర్చిదిద్దగలమన్నారు. సభలో రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్, నరసాపురం ఎంపిపి మైలాబత్తుల సోని, జెడ్పీటిసి బొక్కా రాధాకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు భూపతిరాజు వర్మ తదితరులు మాట్లాడారు. తొలుత మంత్రికి ప్రసాదరాజు, చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ పుష్పగుచ్చాలిచ్చి స్వాగతించారు. స్థానిక నాయకులు వివిధ పార్టీల వారు వైసిపి నాయకులు మంత్రిని కలిసి పుష్పగుచ్చాలతో అభినందించారు.

## వారం - వర్జ్యం

**28-10-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి

తదియ ఉ.11-56; అనూరాధ మ.12-55

వర్జ్యం సా.06-12 ల 07-42

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:27/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 284892
2nd Prize Rs.7000/- 00842
3rd Prize Rs.3500/-
07836 23027 24920 39297 45359
46091 53563 54016 55527 68372
4th Prize Rs.200/-
1130 2074 2282 2354 3032 3555 4261
5829 7183 8782
5th Prize Rs.100/-
0268 0519 1911 2601 2751 2865 3774
5729 6626 8427
6th Prize Rs.50/-
0164 1559 3984 5618 7070 8186 9163
0285 1764 4117 5728 7081 8404 9217
0463 1930 4246 5732 7088 8461 9331
0520 1983 4258 5734 7145 8498 9386
0613 2026 4322 5758 7155 8501 9457
0801 2048 4391 5832 7242 8627 9469
0979 2196 4462 5862 7277 8630 9543
1009 2718 4468 5864 7307 8666 9756
1010 2732 4592 6285 7409 8681 9858
1094 3194 4905 6702 7426 8685 9875
1134 3423 4966 6715 7445 8702
1257 3528 4967 6776 7531 8953
1350 3652 5354 6901 7548 9043
1395 3743 5520 6915 7702 9058
1500 3887 5566 7063 8127 9094

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 979276
2nd Prize Rs.7000/- 58055
3rd Prize Rs.3500/-
05531 09037 18484 27160 61595
63629 66059 67953 73736 78268
4th Prize Rs.200/-
0310 0400 1637 2397 3084 5178 7108
7449 7667 9384
5th Prize Rs.100/-
1487 3030 3156 3700 3720 4700 6305
6930 8295 8995
6th Prize Rs.50/-
0106 1774 3433 4491 6011 7612 9178
0446 1785 3491 4498 6055 7689 9321
0517 1875 3508 4513 6236 7699 9545
0654 2187 3573 4763 6395 7813 9578
0666 2238 3618 4800 6396 7815 9599
0728 2245 3689 4891 6488 7832 9629
0763 2271 3760 4987 6866 8019 9690
0812 2421 3797 5012 6901 8150 9803
0885 2531 3830 5069 7024 8299 9851
0897 2739 3908 5259 7126 8383 9984
0974 2755 3960 5621 7280 8518
1114 2795 4109 5630 7344 8519
1380 2815 4161 5799 7509 8597
1471 2878 4168 5837 7554 9026
1744 2949 4410 5982 7604 9052

**ROSA DEER PLATINUM THURSDAY**
DrawDate on:27/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 518935
2nd Prize Rs.7000/- 68067
3rd Prize Rs.3500/-
15852 24542 27154 45991 52045
67623 72839 82703 86503 96396
4th Prize Rs.200/-
0464 1963 2339 2443 2842 5001 6345
6608 7683 8247
5th Prize Rs.100/-
2853 3276 3624 3731 3970 4463 5215
5959 8156 8558
6th Prize Rs.50/-
0175 1785 3241 4802 6206 7527 8514
0202 1842 3312 4842 6246 7569 8633
0207 1878 3436 4939 6486 7638 8715
0224 2026 3461 5078 6506 7649 8768
0336 2036 3565 5129 6527 7727 9100
0357 2166 3579 5179 6646 7928 9167
0367 2168 3652 5204 6854 8014 9643
0571 2304 3738 5217 7090 8077 9678
0763 2426 3784 5265 7091 8093 9724
1011 2531 3841 5376 7106 8153 9989
1294 2576 4181 5572 7320 8195
1372 2731 4259 5785 7343 8289
1454 2788 4302 5797 7345 8378
1563 2834 4376 5878 7394 8413
1776 2932 4676 5978 7430 8455

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 583567
2nd Prize Rs.7000/- 99447
3rd Prize Rs.3500/-
23485 24564 42244 43025 53986
70876 80728 84967 91220 94156
4th Prize Rs.200/-
0229 0274 0281 1257 2321 4730 5806
5934 6934 9783
5th Prize Rs.100/-
0235 1189 1426 1780 2011 5344 6379
6492 6637 8017
6th Prize Rs.50/-
0013 1706 2694 4436 5696 6789 8224
0057 1712 2841 4517 5760 6884 8739
0150 1859 2882 4578 5803 6912 8795
0365 1879 3059 4586 6008 6991 8993
0509 1884 3190 4757 6069 7007 9110
1083 1915 3233 4974 6155 7163 9114
1296 1975 3239 5061 6174 7311 9164
1299 1977 3269 5104 6205 7326 9307
1378 2188 3623 5143 6242 7752 9531
1414 2382 3630 5212 6267 7776 9655
1437 2385 3787 5230 6500 7830
1555 2626 3868 5551 6523 7942
1556 2646 4201 5603 6537 8037
1576 2647 4266 5633 6672 8181
1582 2693 4309 5644 6770 8202

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:27/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 375481
2nd Prize Rs.7000/- 72174
3rd Prize Rs.3500/-
08038 12078 17371 53994 58338
60562 66716 79609 91115 99793
4th Prize Rs.200/-
0839 1282 2316 3001 3150 4750 7372
7373 7698 8286
5th Prize Rs.100/-
1891 2520 4321 5567 6494 6512 8117
9479 9554 9976
6th Prize Rs.50/-
0093 1304 2332 4313 5593 7108 8959
0180 1321 2334 4385 5681 7128 9166
0264 1339 2515 4402 5782 7218 9179
0414 1413 2516 4504 5811 7554 9204
0476 1494 2748 4683 5822 7580 9348
0546 1524 2866 4823 6040 7846 9409
0561 1569 3268 4850 6228 7960 9611
0628 1630 3392 4884 6378 7983 9852
0676 1683 3550 4887 6418 8000 9936
0829 1684 3898 4916 6424 8186 9990
0983 1919 3972 5097 6513 8220
1027 2005 4020 5125 6532 8239
1050 2048 4054 5454 6624 8398
1098 2127 4201 5458 6628 8437
1188 2275 4267 5461 6879 8843

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 177863
2nd Prize Rs.7000/- 67982
3rd Prize Rs.3500/-
03289 06320 07626 27405 29613
33382 41634 61598 68244 79422
4th Prize Rs.200/-
0398 0970 1542 3889 6135 8395 8403
8851 9016 9565
5th Prize Rs.100/-
0720 1609 2272 2412 4053 5803 6217
7318 7421 9839
6th Prize Rs.50/-
0054 1522 3505 4984 6635 7505 8834
0221 1641 3584 5003 6649 7540 8942
0371 1822 3733 5033 6659 7705 9191
0559 1943 3741 5097 6676 7802 9404
0634 1950 4034 5103 6721 7925 9650
0686 2043 4133 5484 6794 7952 9675
0728 2057 4365 5699 6886 8116 9681
0749 2095 4455 5993 7015 8191 9695
0816 2166 4492 5994 7242 8204 9815
0842 2528 4635 6242 7253 8276 9993
0843 2913 4698 6274 7257 8388
1265 3040 4724 6420 7383 8467
1396 3080 4799 6487 7397 8542
1418 3098 4820 6502 7439 8550
1452 3283 4955 6518 7469 8817

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:27/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 448619
2nd Prize Rs.7000/- 62549
3rd Prize Rs.3500/-
20930 23382 24496 32141 51872
55296 80004 82329 94516 97459
4th Prize Rs.200/-
2273 2700 3248 3869 3950 5303 7963
8109 9280 9861
5th Prize Rs.100/-
1666 2535 5119 7529 7789 8100 8401
9347 9884 9978
6th Prize Rs.50/-
0133 2052 2907 4584 5561 7885 9118
0308 2102 3482 4680 5605 7892 9124
0312 2184 3485 4704 5704 7898 9332
0392 2260 3535 4722 5849 7962 9517
0464 2396 3590 4747 5855 8073 9627
0571 2447 3613 4789 6071 8146 9729
0848 2452 3690 5136 6280 8243 9742
0969 2543 3714 5187 6286 8448 9947
1084 2633 3732 5192 6718 8632 9957
1565 2682 3819 5220 6879 8637 9997
1577 2748 3823 5322 7023 8673
1692 2781 4039 5428 7300 8857
1723 2853 4252 5469 7469 8865
1991 2875 4267 5477 7823 8884
2048 2882 4487 5516 7836 9084

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 217204
2nd Prize Rs.7000/- 01977
3rd Prize Rs.3500/-
06772 09107 10281 64979 72008
78946 85164 86602 87191 96505
4th Prize Rs.200/-
0077 0261 0408 1602 1677 1806 3195
3636 3639 8392
5th Prize Rs.100/-
0123 1405 2753 6053 6059 6112 8038
8670 9031 9397
6th Prize Rs.50/-
0432 1446 3409 4658 6355 7649 9123
0471 1861 3640 4659 6430 7737 9208
0520 1894 3660 4710 6476 7875 9430
0531 1969 3685 4805 6493 8030 9440
0552 2010 3708 4860 6765 8119 9452
0620 2025 3895 4945 6918 8202 9613
0662 2055 3937 5105 6937 8385 9672
0685 2099 4058 5546 7082 8632 9746
0792 2362 4148 5640 7097 8639 9869
0871 2702 4172 5757 7117 8655 9915
0926 2819 4178 5834 7130 8664
0934 2849 4341 5964 7134 8775
1033 2868 4571 6050 7186 8943
1176 2930 4595 6250 7296 8968
1401 3077 4632 6335 7505 9070

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:27/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 734126
2nd Prize Rs.7000/- 53027
3rd Prize Rs.3500/-
29086 42486 58823 65141 71449
78846 81651 83671 94210 98803
4th Prize Rs.200/-
0421 1320 1481 1496 2490 3820 4700
5279 6272 8571
5th Prize Rs.100/-
0302 0851 2562 4158 5821 5904 8349
8775 9187 9198
6th Prize Rs.50/-
0073 1799 3338 5581 7232 8340 9717
0212 2033 3632 5586 7329 8384 9731
0220 2098 3929 5925 7386 8429 9751
0232 2154 4186 5973 7392 8501 9816
0415 2314 4681 6141 7440 8514 9822
0781 2340 4789 6224 7452 8560 9875
0882 2461 4928 6431 7465 8965 9877
0890 2564 5031 6562 7586 8968 9913
0917 2586 5060 6568 7748 8984 9933
1154 2626 5285 6590 7750 9049 9994
1216 2682 5345 6601 7877 9053
1426 2715 5414 6680 7890 9152
1461 2820 5495 7011 8034 9464
1774 2833 5505 7030 8052 9469
1793 2968 5532 7148 8246 9565

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 937962
2nd Prize Rs.7000/- 73850
3rd Prize Rs.3500/-
13121 47326 48123 48162 49595
55042 58284 59333 59783 85425
4th Prize Rs.200/-
2531 3864 4100 4779 5291 5982 6528
6533 8890 9834
5th Prize Rs.100/-
0346 3315 3773 4189 5182 6566 8351
8388 9570 9895
6th Prize Rs.50/-
0003 1696 3491 4559 6016 7708 9184
0181 1773 3554 4598 6274 7742 9218
0242 1844 3620 4732 6306 8041 9234
0272 2040 3672 5048 6413 8166 9360
0297 2089 3690 5272 6458 8390 9385
0603 2133 3722 5335 6892 8484 9421
0659 2214 3756 5340 7035 8556 9615
0811 2534 3760 5376 7194 8626 9620
0826 2589 3781 5517 7223 8725 9784
1043 2607 3816 5574 7237 8752 9886
1291 3077 4057 5618 7279 8796
1426 3277 4143 5702 7388 8814
1483 3286 4352 5718 7412 8832
1549 3330 4356 5744 7472 8857
1570 3428 4369 5873 7640 9111

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:27/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 735946
2nd Prize Rs.7000/- 81701
3rd Prize Rs.3500/-
13917 24640 35237 35728 46828
57538 68602 79334 81405 92716
4th Prize Rs.200/-
1489 2930 3468 4858 6669 6825 7737
8085 8850 9063
5th Prize Rs.100/-
1352 1398 3989 4392 4960 6079 6132
6394 8091 8470
6th Prize Rs.50/-
0061 0932 1799 3602 5208 7160 8466
0102 0964 1885 3634 5257 7167 8570
0238 1015 1922 3720 5383 7210 8573
0367 1172 1932 3780 5849 7411 9097
0386 1279 2043 3897 5920 7491 9140
0477 1302 2051 3988 6549 7684 9666
0660 1304 2322 4123 6565 7857 9803
0691 1528 2567 4494 6646 7929 9870
0721 1529 2590 4620 6824 8107 9897
0773 1592 2729 4653 6872 8115 9932
0832 1597 2822 4830 6923 8222
0833 1633 2844 4959 6980 8284
0844 1680 2935 5014 7052 8294
0859 1688 3378 5082 7053 8437
0880 1715 3481 5142 7149 8449

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 389555
2nd Prize Rs.7000/- 12940
3rd Prize Rs.3500/-
12314 23708 34745 45646 56530
67184 67920 78710 89440 91611
4th Prize Rs.200/-
1309 1607 2073 2624 3584 3891 5423
7707 8555 9625
5th Prize Rs.100/-
0504 1781 2026 2100 3473 3732 3888
4050 6263 6486
6th Prize Rs.50/-
0016 1444 2919 4053 5543 8045 9215
0110 1475 2954 4085 5680 8131 9288
0119 1605 3141 4122 5786 8165 9437
0139 1719 3181 4224 5814 8237 9533
0281 1872 3192 4244 5919 8274 9596
0286 1942 3244 4432 5992 8300 9626
0366 1981 3252 4512 6116 8319 9780
0474 1999 3287 4519 6117 8407 9892
0638 2013 3331 4524 6264 8653 9939
0854 2058 3447 4629 6509 8657 9941
0891 2141 3600 4739 7057 8706
1155 2158 3608 4755 7305 8777
1165 2843 3618 4844 7446 8845
1293 2847 3742 4878 7924 9098
1401 2877 3824 5328 7948 9105

# పిల్లలపై విచారణ ఏమిటి?

>>చింది. సిఐడి తీరుపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసింది.సీఐడీ చింతకాయల విజయ్‌పై సిఐడి కేసు నమోదు చేసింది.ఆయనకు నోటీసులు ఇచ్చేందుకు హైదారాబాద్‌లోని విజయ్ ఇంటికి వెళ్ళింది.ఆ సమయంలో ఆయన లేకపోవడంతో విజయ్ పిల్లలను విచారించింది.దీనిప ఆయన అధికారుల వైఖరిని తప్పుపడుతూ హైకోర్టులో పిటిషన్ వేసారు.ఈ పిటిషన్ గురువారం విచారించే సందర్భంలో హైకోర్టు సిఐడీ అధికారులపై మండిపడింది.విజయ్‌కు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొన్న అంశాలకు, కోర్టుకు చెబుతున్న అంశాలకు అసలు పొంతన లేదని కుడా హైకోర్టు వ్యాఖ్యానించింది.పదే,పదే విజయ్ కుటుంబాన్ని ఎందుకు వేధిస్తున్నారని కుడా హైకోర్టు సీఐడీ అధికారులను నిలదీసింది.

# క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

>> చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైజాగ్‌కు చెందిన జిలాని,షేక్ దర్గాలు వైజాగ్‌లో ఉంటూ ఆన్‌లైన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్‌కు ప్రధాన బుకీగా వ్యవహరిస్తూ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లను నిర్వహిస్తున్నారన్నారు. అతని వద్ద పని చేస్తున్న తణుకుకు చెందిన వెలగా సతీష్,అడబాల బాపన్న నుండి లైన్ తీసుకొని క్రికెట్ బెట్టింగ్‌లకు బుకీగా ఉంటూ,క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో కొంత మంది నిందితుల నుండి సబ్‌లైన్ తీసుకొని మిగిలిన నిందితులు క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుం జరుగుతున్న టీ ట్వంటీ వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ ఇండియా వర్సెస్ నెదర్లాండ్ మ్యాచ్‌ను ఆధారంగా చేసుకొని ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగులు ఫోన్ల ద్వారా లైన్ క్రికెట్ బెట్టింగులను ఫోన్‌ల ద్వారా లైన్ నెంబర్లకు కనెక్ట్ చేసి క్రికెట్ మజా,క్రికెట్ ఎక్స్చేంజ్ యాప్‌లను ఉపయోగించుకుంటూ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నారు. మిగిలిన కొందరిని పంటర్లుగా చేర్చి ఆన్‌లైన్ జూదం ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇందులో కొందరు నిందితులను ఇంకా అదుపులోకి తీసుకోవాల్సి ఉందన్నారు

# హాస్యనటుడు ఆలీ

>>రంలో పాల్గొన్నారు. ఆయనకు గత మూడున్నర ఏళ్లుగా పలు పదవులకు ఎంపిక చేసినట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి.ఒక దశలో ఆయనను సిఎం జగన్ రాజ్యసభకు పంపిస్తున్నట్లు ప్రచారం జరిగింది.అయితే ఏవీ కార్యచరణకు నోచుకోలేదు.పార్టీ పట్ల విరక్తితో ఆలీ రాజీనామా చేసి బయటకు వెళ్తున్నారనే ప్రచారం కుడా జరిగింది.తాను వైఎస్సార్సీని వదిలిపెట్టేది లేదని ఈ సందర్భంగా తనపై వచ్చిన వార్తలను ఖండించారు.తాను సిఎం జగన్‌ను అంటిపెట్టుకుని ఉంటానని తెలిపారు.ఈ క్రమంలో ఆయనను ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుని పదవి లభించింది.చలన చిత్రాల్లో హాస్యనటుడిగా,కథానాయకుని ఆలీ ప్రసిద్దులు.పలు ఛానల్స్‌లో ఆయన యాంకర్‌గాను వ్యవహారించారు.ఓ ప్రముఖ చానల్‌లో ఆయన ఇప్పటికి ఆలీతో సరదాగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.1995 తరువాత నుంచి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరునిగా, పార్టీ సభ్యునిగాను వ్యవహారించారు.జనసేన అధినేత పవన్‌కు సన్నిహితుడైన ఆలీ ఆయనతో పాటు ఆ పార్టీలో చేరతారని భావించారు.అందుకు భిన్నంగా ఆయన గత సార్వత్రిక ఎన్నికల నాటికి జగన్‌కు మద్దతు ప్రకటించారు.గత ఎన్నికల్లో రాజమండ్రి నుంచి వైఎస్సార్సీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రతిపాదన వచ్చినా ఆలీ అందుకు సుముఖత వ్యక్తం చేయలేదు,

# బ్రేక్ దర్శనాల్లో మార్పులు!

>> సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా ఉండటంతో రద్దీ తగ్గుముఖం పట్టిన సమయంలో రానున్న నవంబర్ నెలలో సాధారణ రోజులైన మంగళ, బుధ,గురువారాలు 8,9,10తేదీల్లో ప్రయోగాత్మకంగా అమలుచేయాలని సిద్దమవుతున్నారు.అందుకు తగ్గట్లు ఆ మూడురోజులు ఆలయంలో కూడా క్యూలైన్లలో మార్పులు చేసే విషయంగా ఆలయ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రస్తుతం తిరుమలలో దేవదేవుడు వెంకన్న విఐపి బ్రేక్ దర్శనాలలో ప్రోటోకాల్ విఐపి దర్శనాలు ఉదయం 5గంటలకు మొదలైతే, శుక్రవారం రోజు 6గంటలకు మొదలవుతున్నాయి. విఐపిల సిఫార్సులేఖల ద్వారా టిక్కెట్లు కలిగిన భక్తులను ఆది,సోమ,మంగళ,బుధ వారాలు ఉదయం 6.30గంటలకు, గురువారం 7.30గంటల ప్రాంతంలో, శుక్రవారం 8.30గంటలసమయంలో ఇలా అనుమతినిస్తున్నారు. దీనివల్ల వేర్వేరు సమయాలు అమలవుతుండటంతో సామాన్యభక్తుల సర్వదర్శనాల సమయం మరింత ఆలస్యమవుతోంది. గంటలుగంటలు కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో వేచివుండే సామాన్యభక్తులు శ్రీవారి దర్శనం ముగించేలోపు మరీ అసహనం చెందుతున్నారు. వీటన్నిటికీ కొంతవరకు నివారించడానికి రానున్న రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాల వేళలను ప్రయోగాత్మకంగా ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అమలుచేస్తే దానిపై అభిప్రాయాలు బట్టి పూర్తిస్థాయిలో కొనసాగించేందుకు చూడనున్నారు.విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పుచేస్తే విఐపిలు ఉదయం 8,9గంటల ప్రాంతంలో కొండకు చేరుకుని నేరుగా స్వామివారిని దర్శించుకుని తిరిగి వెళ్ళిపోతారనేది టిటిడి వర్గాల సూచాయప్రాయ అభిప్రాయం. ప్రోటోకాల్ విఐపి భక్తులు ,సిఫార్సులేఖల విఐపి దర్శనాల భక్తులతోబాటు శ్రీవాణిట్రస్ట్ విఐపి బ్రేక్ దర్శనాల్లో మొత్తం 3వేలమంది వరకు భక్తులు కులశేఖరపడి వరకు ఆలయంలోనికి వెళ్ళి వడ్డీకాసులవాని దర్శనం చేసుకుంటున్నారు. ఈ సమయం మార్పుచేస్తే టిక్కెట్ల సంఖ్య,విఐపి భక్తుల సంఖ్య తగ్గుముఖం పట్టే సూచనలు కూడా లేకపోలేదు.మిగిలిన ఆర్జితసేవలు, సామాన్యభక్తులు మహాలఘులో జయవిజయులకే దర్శనం పరిమితం.

## వార్తాఫలం

**మేషం:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు.వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**వృషభం:** గృహ రుణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** శత్రువులు మిత్రులవుతారు. వృధా ఖర్చులుంటాయి. వాహన యోగం.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**సింహం:** వివాదాలకు దూరంగా ఉండండి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** సాహితీ మిత్రులను కలుస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం/పదోన్నతి. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

**వృశ్చికం:** విలువైన వస్తువులు కొనుగోలు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభదాయకం. ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ఆకస్మిక ధన యోగం.

**కుంభం:** భూ వివాదాలు మరింత తీవ్రం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శత్రువులు మిత్రులవుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.43కోట్లు

మరణాలు-65.88 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1108

మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 81

మృతులు -0

# తిరుమల కల్యాణకట్టలో క్షురకుల నిరసన



## ఐదుగంటలు స్తంభించిన సేవలు

## విజిలెన్స్‌తీరుపై విమర్శలు

**తిరుమల,అక్టోబరు 27ప్రభాతవార్త ప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరునికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించే కల్యాణకట్టల్లో విధులు నిర్వహిస్తున్న క్షురకులపై విజిలెన్స్ వింగ్ విభాగం వ్యవహార తీరుతో క్షురకులు నిరసనకు దిగారు. ఒక్కసారిగా గురువారం ఉదయం 8గంటలకు విధులు నిర్వహించాల్సిన సిబ్బందిని విజిలెన్స్ సిబ్బంది మానసికంగా వేధింపులకు గురిచేయడం, నానాదుర్భాషలాడారని ఆవేదనతో క్షురకులు నిరసన తెలిపారు. అంతేగాక తామంతా కార్పొరేషన్‌లో విలీనం కాలేదని కక్షతో ఇబ్బందిపెడుతున్నారని ప్రధాన ఆరోపణలు. దీంతో ఉదయం నుంచి దాదాపు ఐదు గంటలు పాటు ఎక్కడి సేవలు అక్కడ స్తంభించిపోయాయి. ప్రధాన కల్యాణకట్టతో బాటు మినీ కల్యాణకట్టల్లో కూడా క్షురకులు నిరసనకు దిగడంతో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు ఇబ్బందులు పడ్డారు. ఓవైపు దర్శన సమయం సమీపించడం, మరోవైపు మొక్కుబడులు చెల్లించక పోవడంతో భక్తులు తీవ్ర అసహనానికి గురయ్యారు.

కల్యాణకట్టల్లో సేవాభావంతో విధులు నిర్వహిస్తున్నా తమపై విజిలెన్స్ సిబ్బంది అనవసరంగా వేధింపులకు గురిచేస్తున్నారని భారీసంఖ్యలో క్షురకులు మండిపడ్డారు. శ్రీవారి సేవలో తరిస్తున్న తమపై పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా లాకర్లు తనిఖీ చేయడం, తమ సంచులు, సెల్‌ఫోన్‌లు లాక్కుని పలురకాలుగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తాము తలనీలాలు తీసే ప్రక్రియలో కొందరు భక్తులు వారి ఇష్టపూర్వకంగానే 20రూపాయల నుంచి 50రూపాయల వరకు మనస్ఫూర్తిగా ఇస్తుంటారని క్షురకులు బాహాటంగానే చెబుతున్నారు. ఇదే విషయాన్ని స్వయంగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులకు కూడా విన్నవించామని వాపోయారు. భక్తులను ఎవరినీఎక్కడా బలవంతం చేయడంలేదని, ఒక్కో క్షురకుడు 13ఏళ్ల నుంచి 18ఏళ్లపాటు సేవాభావంతో విధులు నిర్వహిస్తున్నామని చెబుతున్నారు. ఈ సమయంలోమాపై ఇలా అనవసరంగా వేధింపులు చేయడం తగదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను కులాల పేరుతో విజిలెన్స్ సిబ్బంది దూషించి, తమ జీవితాలు గురించి అసభ్యవ్యాఖ్యలు చేయడం సహించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విజిలెన్స్ సిబ్బంది వేధింపులకు నిరసనగా గురువారం ఉదయం ప్రధాన కల్యాణకట్టతోబాటు మినీకల్యాణ కట్టలు నందకం, కౌస్తుభం, జిఎన్‌సి, సప్తగిరి విశ్రాంతి గృహం,పిఎసిలోని కల్యాణకట్టలక్షురకులు కూడా పెన్‌డౌన్‌కు దిగారు. దీంతో ఎక్కడ సేవలు అక్కడ స్తంభించిపోయాయి.

**పిచ్చుకపై బ్రహ్మాస్త్రాలు**

ఏడుకొండల వెంకన్న దర్శనార్థం రోజుకు లక్షమంది వరకు భక్తులు దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్నారు. భక్తుల్లో యాభైశాతంమంది తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పిస్తుంటారు. టిటిడిలో తిరుమలలోని ప్రధాన కల్యాణ కట్టతోబాటు 10వరకు మినీకల్యాణకట్టలు ఉన్నాయి. కల్యాణకట్టల్లో సేవలందించేందుకు 1189మంది సిబ్బందిలో శాశ్వత ఉద్యోగులు 337మంది ఉన్నారు. వీరిలో ఒక మహిళ క్షురకురాలు ఉంది. పీస్‌రేట్‌క్షురకులు కెకెటి క్రింద 852మంది సేవలందిస్తుండగా 639మంది పురుషులు, 213మంది మహిళా క్షురకురాళ్లు ఉన్నారు.

వీరిపై డిప్యూటీ ఇఓ, ముగ్గురు సూపరింటెండెంట్‌లు, అసిస్టెంట్‌లు, 20మంది రెగ్యులర్ మేస్త్రీలు, 46మంది సహాయక సిబ్బంది మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తుంటారు. ఇక్కడ ప్రతి రోజూ భక్తులు తమ తలనీలాలు సమర్పించిన సమయంలో స్వచ్ఛందంగా శ్రీవారికానుకగా వారికి తోచినంత క్షురకులకు ఇచ్చుకుంటారు. దీనిపై ఇప్పటివరకు భక్తుల నుంచి టిటిడికి ఫిర్యాదు లేనప్పటికీ విజిలెన్స్ సిబ్బంది కక్షకట్టి దాడులు చేస్తున్నారనేది క్షురకుల ఆవేదన. ఇంకా భారీగా అవినీతి అక్రమాలు ఉన్న విభాగాలను వదలి పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా క్షురకులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. గురువారం ఉదయం క్షురకులు విధులు బహిష్కరించడంతో మధ్యాహ్నం కల్యాణకట్ట డిప్యూటీ ఇఓ శెల్వం, విజిలెన్స్ ఏవిఎస్‌ఓ,విఐలు, కల్యాణకట్ట సూపరింటెండెంట్‌లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. క్షురకులకు వేధింపులు లేకుండా చూస్తామని భరోసా నివ్వడంతో సాయంత్రం 3 గంటలకు సేవలు మొదలయ్యాయి.

# సామాజిక న్యాయం సిఎం జగన్‌తోనే సాధ్యం

## బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**సచివాలయం. అక్టోబర్ 27. ప్రభాతవార్త:** బిసిల్లో వెనుకబాటుతనాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత మూడున్నరేళ్ల పరిపాలనలో చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ మ ంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. తాడేపల్లి వైయస్సార్సీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ బిసి సదస్సు విజయవంతం కావడంతో ప్రతిపక్ష టిడిపిలో వణుకు మొదలైందన్నారు. బిసిలు పూర్తిగా టిడిపికి దూరమయ్యారన్నారు. దీంతో ప్రభుత్వంపై టిడిపి అసత్య ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను పరిపాలనలో భాగస్వాములను చేస్తూ సీఎం జగన్ మంచి పరిపాలన చేస్తున్నారన్నారు. సామాజిక న్యాయం సిఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. 2015-19 కాలంలో బీసీలకు టిడిపి సర్కారు ఖర్చు చేసింది సుమారు రూ.19 వేల కోట్లు మాత్రమేనన్నారు. అదే జగన్ ప్రభుత్వ మూడున్నరేళ్ల కాలంలో బీసీల అభివృద్ధి కోసం రూ.82,373 కోట్లు ఖర్చు చేశారన్నారు. జగన్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం నాడు-నేడు కార్యక్రమంలో ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి చేయడం, గోరుముద్ద, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యా కానుక లాంటి అనేక పథకాలతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారి బంగారు భవిష్యత్ కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. వైయస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా 1.3 లక్షల శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తే, అందులో 84 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పించామన్నారు. మంత్రి వర్గంలో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించడంతో పాటు కార్పొరేషన్ పదవుల్లో 129 మంది బీసీ ఛైర్ పర్సన్లు ఉన్నారన్నారు. 484 మంది డైరెక్టర్లు ఉంటే వారిలో సగం మంది బీసీలే అన్నారు. బీసీలకు ప్రత్యేకంగా 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు 672 మంది డైరెక్టర్లు ఉన్నారన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా లబ్దిదారులకు నేరుగా డీబీటీ ద్వారా నగదును జమ చేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారని బీసీ సంక్షేమ శాఖ మ ంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు.



# ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళం

**తిరుమల, అక్టోబరు 27ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి తిరుమలలో భక్తులకు నిరంతరాయంగా అక్షయపాత్రలా రుచిగా,శుచిగా అన్నప్రసాదం అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు నంద్యాలకు చెందిన దాత 5.5లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడకు చెందిన భక్తులు తులసమ్మ, ఈశ్వర్‌రెడ్డి దంపతులు 5.5లక్షల రూపాయలు డిడి విరాళాలను గురువారం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు

# ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,అక్టోబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లలో ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు భువనేశ్వర్‌కు చెందిన దాత 10లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. భువనేశ్వర్ శివం కాండెవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర గురువారం ప్రాణదానట్రస్ట్‌కు 10లక్షల విరాళాల చెక్కును టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ సంస్థ తరపున ఇప్పటివరకు 3కోట్ల రూపాయలు విరాళాలు అందాయి.

# విజయవాడ జంక్షన్ మీదుగా 100 ప్రత్యేక రైళ్లు

**విజయవాడ,అక్టోబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని నవంబర్ రెండు నుండి జనవరి 1వ తేదీ వరకు విజయవాడ మీదుగా 100 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు అధికారులుప్రకటించారు. తిరుపతి- ఔరంగాబాద్ (07637),నవంబరు 6 నుండి 27 వరకు ప్రతి ఆదివారం,ఔరంగాబాద్-తిరుపతి(07638) నవంబర్ 7 నుండి 28 వరకు ప్రతి సోమవారం, తిరుపతి-అకోలా(07605) నవంబర్ 4నుండి డిసెంబర్ 30 వరకు ప్రతి శుక్రవారం, అకోలా-తిరుపతి(07606 నవంబర్ 6 నుండి 2023 జనవరి ఒకటి వరకు ప్రతి ఆదివారం, హైదరాబాద్- తిరుపతి(07643) నవంబర్ 7 నుండి 28 వరకు ప్రతి సోమవారం, తిరుపతి- హైదరాబాద్ (07644) నవంబర్ 8 నుండి 29 వరకు ప్రతి మంగళవారం,విజయవాడ-నాగర్‌సోల్(07698)నవంబర్ 4నుండి 25వరకు ప్రతి శుక్రవారం, నాగర్‌సోల్-విజయవాడ(07699) నవంబర్ 5నుండి 26 వరకు ప్రతి శనివారం నడపనున్నట్లు తెలిపారు. కాకినాడ టౌన్-లింగంపల్లి(07141) నవంబర్ 2 నుండి 30వరకు ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో, లింగంపల్లి-కాకినాడ టౌన్(07142) నవంబర్ 3 నుండి డిసెంబర్ 1 వరకు ప్రతి మంగళ,గురు, శని వారాల్లో ప్రత్యేక రైళ్లు నడపను న్నట్లు వివరించారు. కాజీపేట- తిరుపతి (07091), తిరుపతి-కాజీపేట(07092) రైళ్లు నవంబర్ 8నుండి డిసెంబర్ 27వరకు ప్రతిమంగళవారం, మచిలీ పట్నం-సికింద్రాబాద్(07185),సికింద్రాబాద్-మచిలీపట్నం(07186) రైళ్ళు నవంబర్ 6నుండి డిసెంబర్ 25 వరకు ప్రతి ఆదివారం నడుస్తాయని తెలిపారు.

# నగరిలో వైఎస్సార్సీ నేతలమధ్య వర్గపోరు

## సిఎం జగన్‌కు మంత్రి రోజా ఫిర్యాదు

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక శాఖా మంత్రి ఆర్కే రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి నియోజకవర్గంలో అంతర్గత వర్గపోరుపై సిఎం జగన్‌కు ఆమె స్వయంగా కలసి ఫిర్యాదు చేసారు.రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరిలో అధికార పార్టీలో రెండు వర్గాలు ఉన్నాయి. వీరిలో ఒక వర్గం రోజాకు తెలియకుండానే అధికారిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని రోజా వాదిస్తున్నారు. తనను నియోజకవర్గంలో అగౌరవపర్చేందుకు,బలహీన పర్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలకు తెగించి తాను పార్టీ కోసం పనిచేస్తున్నానని, అనరాని మాటలు ప్రత్యర్థులంటున్నా నిబ్బరంగా భరిస్తున్నానని ఆమె సిఎం జగన్ ఎదుట వాపోయినట్లు సమాచారం.నగరి నియోజకవర్గంలో ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అనుకూలరీతిలో వ్యవహరిస్తున్న శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ రెడ్డి,ఈడిగ కార్పోరేషన్ చైర్‌పర్సన్ కేజేశాంతి తదితరులు రోజాకు గత మూడున్నర ఏళ్లుగా దూరంగా ఉంటున్నారు. నియోజకవర్గంలో వారంతా ఒక వర్గంగాను, మంత్రి రోజా అనుచరులంతా ఒక వర్గంగా కార్యక్రమాలు విడి, విడిగా నిర్వహిస్తున్నారు. ఒక దశలో సిఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రోజా వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించివేసారు.అది పార్టీలోని తన ప్రత్యర్థుల పనినేనని ఆమె ఆరోపించారు. తనకు తెలియకుండానే పార్టీలో కొందరికి మంత్రి పెద్దిరెడ్డి ప్రమేయంతో పదవులు రావడం పట్ల ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఈ పరిణామాల నడుమ రోజా ప్రత్యర్థివర్గం ఆమెతో సంబంధం లేకుండా కొప్పేడులో రైతుభరోసా కేంద్రానికి, విలేజీ క్లినిక్‌కు శంకుస్థాపన చేసారు.దీంతో తీవ్ర ఆవేదన చెందిన రోజా పార్టీని నాయకులను ఉద్దేశిస్తూ మంత్రి ప్రాతినిధ్యం వహించే తన నియోజకవర్గంలో పార్టీని బలహీన పర్చడమేమిటని ప్రశ్నించారు. ఇలా చేయడం ద్వారా తెలుగుదేశం, జనసేన నాయకులు నవ్వుకునే విధంగా, ఆయా పార్టీల వారికి మద్దతూ ఉండటం ఎంత వరకు సబబు అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేసారు. ఇటువంటి వారు పార్టీలో ఉంటే తాను రాజకీయాలు చేయడంకష్టమని ఆమె ఆడియోలో వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమాల్లో ఈ ఆడియో చక్కర్లు కొడుతుంది.ఈ నేపథ్యంలో రోజా నేరుగా సిఎం జగన్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. ఆయన ఎదుట తీవ్ర అసహనాన్ని, కోపాన్ని ఆమె ప్రదర్శించినట్లు సమాచారం. చూస్తుంటే



ఉద్దేశపూర్వకంగానే తన ప్రత్యర్థులను ప్రోత్సహిస్తున్నట్లు కన్పిస్తుందని ఆమె సిఎం జగన్ ఎదుట తన మనస్సులో మాటను వెళ్లగక్కినట్లు చెబుతున్నారు.

రోజా పట్ల పార్టీలోని ప్రత్యర్థి వర్గ వ్యవహార సరళిపై సిఎం జగన్‌కుడా అసహనం వ్యక్తం చేసినట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి.ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గ బాధ్యురాలికి తెలియకుండా కార్యక్రమాలు చేపట్టడం సరి కాదనే అభిప్రాయాన్ని రోజా దగ్గర వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ విషయాన్ని ఇంతటితో వదిలి పెట్టాలని, సమస్యను పరిష్కరిస్తానని సీఎం జగన్ రోజాకు చెప్పినట్లు సమాచారం.

# అహంకారానికి, పెత్తందారీ విధానానికి నిదర్శనం



## లోకేష్ ట్వీట్‌పై మండిపడ్డ మంత్రి నాగార్జున

## గాంధీపై విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని స్పష్టీకరణ

**తుళ్లూరు, అక్టోబర్27, ప్రభాతవార్త:** బీసీల సదస్సుపై నారా లోకేష్ పెట్టిన ట్వీట్ ఆయన అహంకార భావజాలానికి, తెలుగుదేశం పార్టీ పెత్తందారీ విధానానికి నిదర్శనమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మండిపడ్డారు. మహాత్మాగాంధీపై ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ చేసిన వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికీ, పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగార్జున మాట్లాడారు. విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి ఎప్పుడు బీసీలు అయ్యారంటూ బీసీల సదస్సు గురించి లోకేష్ పెట్టిన ట్వీట్ మతి ఉంటే పెట్టాడా? ఆయనకు అసలు బుర్ర పని చేస్తోందా లేదా అన్నది అర్థం కావడం లేదని విమర్శించారు.

బీసీలు అందరూ ఒక తాటి మీదరి వచ్చి ఒక సమావేశం పెట్టుకుని గతంలో తమకు ఎలా అన్యాయం జరిగిందో, ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తమకు ఎలాంటి సహాయం అందుతుందనే విషయాలను గురించి చర్చించుకుంటుంటే వైఎస్సార్సీప్రధాన కార్యదర్శి హోదాలో విజయసాయిరెడ్డి ఆసమావేశానికి హాజరయ్యారనిచెప్పారు. అంతమాత్రానికే ఇదంతా జగన్ మాయ అంటూ మాట్లాడటానికి నీకు నోరెలా వచ్చిందని ప్రశ్నించారు. కనీసం కార్పోరేటర్‌గా కూడా గెలవని లోకేష్‌కు విజయ సాయి, సజ్జల, పెద్దిరెడ్డి గురించి మాట్లాడే అర్హత కూడా ఆయనకు లేదని నాగార్జున ధ్వజమెత్తారు.

**విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యలతో సంబంధం లేదు**

కాగా గాంధీ మహాత్మునిపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ చేసిన అనుచిత వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి, పార్టీకి ఎటువంటి సంబంధంలేదని ఒక ప్రశ్నకు బదులుగా మేరుగ స్పష్టం చేశారు. అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్, పూలే, మహాత్మా గాంధీలను మహనీయులుగా గౌరవించడం తమ విధానమని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో, గాంధీ జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో సీఎం జగన్ ఇచ్చిన సందేశాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తాయని తెలిపారు. విక్టర్ ప్రసాద్‌కు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పదవి తమ ప్రభుత్వమే ఇచ్చినా ఆయన ఎప్పుడూ తమ పార్టీలో పెద్ద స్థాయిలో పని చేసిన వ్యక్తి కాదని వెల్లడించారు.

# రాజకీయ నేపథ్యంలో రెండు భాగాలుగా ఆర్జీవీ కొత్త సినిమా



## మొదటి భాగం 'వ్యూహం', రెండో భాగం 'శపథం'

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ నేపథ్యంలో తన తదుపరి చిత్రం రెండు భాగాలుగా నిర్మాణమవుతుందని వివాదస్పద చలనచిత్ర దర్శకుడు రామగోపాల్‌వర్మ తెలిపారు. గురువారం ట్విటరు వేదికగా ఆయన ఈ విషయం వెల్లడిస్తూ రెండు భాగాలు తాను నిర్మించే తొలి భాగం "వ్యూహం " పేరుతోను, రెండో భాగాన్ని "శపథం" పేరుతో విడుదల చేస్తున్నట్లు తెలిపారు.వంగవీటి చిత్రాన్ని నిర్మించిన నిర్మాతే ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారని వివరించారు.సీఎం జగన్‌ను నిన్న ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసుకున్న రామగోపాల్‌వర్మ ఆయనతో చాలా సేపు బేటీ అయ్యారు.అనేకాంశాలు చర్చించారు. సీఎం జగన్‌తో బేటీ అంశాలను నిన్న వెల్లడించని వర్మ తాను రాజకీయ నేపథ్యంలో రెండు భాగాలుగా తదుపరి సినిమాను తీస్తున్నట్లు తెలిపారు." అహంకారాని,ఆశయానికి మధ్య జరిగిన పోరాట నుంచి ఉద్భవించిన కథ వ్యూహం అన్నారు. చిత్రమంతా రాజకీయ కుట్రలతో విషంతో నిండి ఉంటుందన్నారు. చిత్రం రెండుభాగాల్లోను రాజకీయ అరాచకాలు ఉంటాయన్నారు. ప్రేక్షకులు తొలి చిత్రం షాక్ నుంచి తేరుకునేలోపే వారికి ఇంకె ఎలక్ట్రిక్ షాక్ నిస్తూ" శపథం' పేరుతో రెండో పార్ట్ ఉంటుందన్నారు.ఈ చిత్రం బయోపిక్ కాదన్నారు. అంతకన్నా లోతైన రియల్‌పిక్ అన్నారు. బయోపిక్‌లోనైనా అబద్దాలు,కల్పితాలు ఉండొచ్చునన్నారు. రియల్ పిక్‌లో అన్ని నిజాలు ఉంటాయన్నారు. రామగోపాల్ వర్మ ట్విటరు వేదికగా చేసిన ప్రకటనలను అనుసరించి ఆయన సీఎం జగన్ కలవడంలో అంతరార్థంపై స్పష్టత వచ్చినట్లు వ్యాఖ్యానాలు విస్తృతంగా విన్పిస్తున్నాయి. రాజకీయం,నేతల నేపథ్యంగా నిర్మించే సందర్భాల్లో సంబంధిత కథాంశంతో అంతర్లీన సంబంధం ఉన్న నేతలను కలుసుకోవడం వర్మకు అలవాటు!

# పట్టాలు తప్పిన ఆయిల్ ట్యాంకర్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఓ ఆయిల్ ట్యాంకర్ పట్టాలు తప్పింది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంతకల్లు రైల్వే డివిజన్, నక్కనదొడ్డి రైల్వే స్టేషన్‌లోని ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ నుంచి కేరళలోని ఇరింబానమ్‌కు ఖాళీ ట్యాంకర్ల ఫార్మేషన్‌తోవెళ్తున్న ఐపిఎస్ బిటిపిఎస్ ఖాళీ ట్యాంకర్ల గూడ్స్ రైలు డివిజన్‌లోని ఆధోని-గుత్తి సెక్షన్‌లోని నక్కనదొడ్డి రైల్వే స్టేషణ్ రోడ్ నెంబర్ 4 నుండి వెల్తున్న సమయంలో స్టాటర్ సిగ్నల్ వద్ద గూడ్స్ రైలుకు చెందిన 33వ టా ్యంకర్ (నెంబర్ ఎన్‌సిఆర్ బిటిపిఎస్ 40131081288) పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ట్యాంకర్‌కు చెందిన అండర్ ట్రక్ తొలిభాగం 4 చక్రాలు పట్టాలు తప్పాయి. దీంతో ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గానికి అంతరాయం ఏర్పడింది. ఆపరేటింగ్ అధికారులు సమయస్ఫూర్తితో ప్రయాణికుల రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు సమయస్ఫూర్తితో తగు చర్యలు తీసుకుంటూ రైళ్లను సాగనంపారు. ప్రమాద వార్త తెలియగానే అదనపు డిఆర్ఎం కె.సూర్యనారా



యణ, క్యారేజ్, వాగన్ విభాగానికి చెందిన సీనియర్ డిఎంఇ పుష్పరాజ్, డిఎంఇ, ఏఎంఇ, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది ప్రమాద స్థలంలోనే ఉండి రైలు మార్గం పునరుద్దరణ చర్యలు నిర్వహించారు. డిఆర్ఎం కె.వెంకట రమణారెడ్డి, ఎడిఆర్ఎం బి.మురళీకృష్ణ, డిఓఎం వై.బాలాజీ కిరణ్, డిఇఇ/టిఆర్ఎస్ఓ ప్రశాంత్ క్రిష్ణసాయి, డిఎస్ఓ మల్లికార్జున, ఎఓఎం బి.లక్ష్మినాయక్, సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది కంట్రోల్ కార్యాలయంలోనే ఉండి రైలు మార్గం పునరుద్దరణ పనులను పర్యవేక్షించారు.

# సాగర్ కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందించటం ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలో జగ్గయ్యపేట నియోజకవర్గమే కాకుండా కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందించటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను స్పష్టం చేశారు.

గురువారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పులిచింతల అతిథిగృహ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన నీటి పారుదలశాఖ అధికారుల, రైతుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సాగర్ కాల్వలోని తూటికాడ మట్టిని తొలగించి ఆయకట్టు కింది భూముల్లోని ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతులు, అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయ పరుస్తూ రైతులకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా చూసుకోవటం జరుగుతుందన్నారు. అధికారులు రేపటి నుండే కాల్వలో తూటికాడ తొలగింపు ప్రక్రియను మొదలు పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, యార్డు చైర్మన్‌గా నియామక ఉత్తర్వులు పొందిన ముత్తినేని విజయశేఖర్, నాయకులు ఆవాల భవానిప్రసాదు, వాసు, నరసాని రాంబాబు, పలు గ్రామాల రైతు నాయకులు, సర్పంచ్‌లు, ఎన్ఎస్‌పి ఇఇ శ్రీనివాస్, పులిచింతల ఈఈ శ్యామ్‌ప్రసాదు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలంటే స్మార్ట్ మీటర్లెందుకు?: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు.వ్యవసాయ మోటార్లుకు మీటర్లు పెట్టి రైతులకు అత్యంత దారుణంగా వంచిస్తోందన్నారు. అంతేకాకుండా మోటార్లు మీటర్లు పెట్టేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారనే తప్పుడు ప్రచారం సాగిస్తోందన్నారు.ఆయన సీపీఐ రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనల్లో ప్రభుత్వం వ్యవసాయ మోటార్లుకు మీటర్లు పెట్టేందుకు చేసే ప్రయత్నాలను మానుకోవాలన్నారు.వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్ల బిగింపుపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టారు. పెద్దిరెడ్డి చెప్పినట్లుగా స్మార్ట్ మీటర్ల కోసం ఖర్చయ్యే 1150 కోట్లు ఎవరి సొమ్మని నిలదీశారు.

నిజంగా రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనుకుంటే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం చెబుతున్నట్లు రైతులకు విద్యుత్తు ఖర్చును చెల్లించడం ఒక బూటక మన్నారు. వారి ఖాతాల్లో విద్యుత్తు చార్జీలు వేయదన్నారు. తొమ్మిది గంటల పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును అందిస్తానన్న మాటకు భిన్నంగా వ్యవహరిస్తున్నారన్నారు.

# క్షమాపణలు చెప్పకుంటే టిడిపి రాష్ట్రకార్యాలయం ముట్టడి

## మాజీ మంత్రి జవహార్‌కు మేదర సురేష్ హెచ్చరిక

**విజయవాడ, అక్టోబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్ర ఎస్‌సి కమీషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను దేశద్రోహి అని పరుషవ్యాఖ్యలు చేసిన టిడిపికి చెందిన మాజీ మంత్రి కెఎస్ జవహర్ వెంటనే క్షమాపణలు చెప్పకుంటే టిడిపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏపి రాష్ట్ర దళిత సంఘాల నేత మేదర సురేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం విజయవాడలో జరిపిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా దళిత వర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుతున్న విక్టర్ ప్రసాద్‌ను, నిత్యం మత్తుతో జోగే జవహార్ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గాంధీ దళితులకు రావలసిన కమ్యూనల్ అవార్డును అడ్డుకుని దళితుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తించాడని, అలాగే అన్ని కులాల ప్రజలకు ఓటు హక్కు ఇచ్చే విషయంలో రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో



వ్యతిరేకించారని ఒక కార్యక్రమంలో విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యానిస్తే వాటిని చిలవలు పలువలు చేసి చంద్రబాబు వంటి దళిత ద్రోహం చేసిన టిడిపిలో వున్న జవహర్ విమర్శించడం విడ్డూరమన్నారు. జవహర్ వెంటనే క్షమాపణ చెప్పకుంటే దేహశుద్ధి చేస్తామని హెచ్చరించారు.

వార్త

ఈ ప్రపంచాన్ని ప్రజాస్వామ్యానికి సురక్షితమైన ప్రదేశంగా మార్చాలి.

-ఉడ్రోవిల్సన్

# వెక్కిరిస్తున్న ధరలు!

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. తెలంగాణలో ఉపఎన్నిక,ఆంధ్రప్రదేశ్‌తో పాటు రాబోయే అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలకు దేశవ్యాప్తంగా పూర్తా, ప్రతిపక్షాలతో రాజకీయ పార్టీలు మునిగితేలుతుంటే మరోపక్క పెరిగిన ధరలతోసామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. పార్లమెంటు సమావేశాలు జరిగినా,అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నా ఏ రాష్ట్రంలో కూడా పెరిగిన, పెరిగిపోతున్న ధరల గురించి ఏమాత్రం చర్చకు అవకాశాలు రాకపోవడం దురదృష్టకరం. అసెంబ్లీలోనో, పార్లమెంట్‌లోనో ఈ సమస్యను చర్చిస్తే అన్నీ పరిష్కారం అవుతాయని ప్రజలు ఎవరూ భావించడం లేదు. కానీ తమ సమస్యలు ప్రస్తావనకు వచ్చాయనే సంతృప్తి కూడా ఏమాత్రం మిగలడం లేదు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్పున్న మాటలకు, ఆచరణకు పొంతన లేదేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాలను అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడమే, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణంలో లోపించడం వల్లనే పరిస్థితి ఇంతగా దిగజారుతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎన్నో చట్టాన్ని కూడా ప్రయోగించడానికి వెనుకాడం అని పాలకులు చేస్తున్న ప్రగల్బాలు చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు.అటు కేంద్రంలో కానీ, ఇటు రాష్ట్రాల్లో కానీ అధికారంలో ఏపార్టీ ఉన్నా అక్రమ నిల్వలు చేసే వారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ రంగంలోఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడంలేదు. ఏదో నామమాత్రంగా కేసుపెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కానీ శిక్షలు అనుభవించి, జైళ్ల నుంచి తిరిగి వచ్చి, మళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. నల్లబజారు వ్యాపారులకు రానురాను ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లుతున్నాయి.గతంలో ఈ పరిస్థితి లేదు. ప్రభుత్వ అధికారులన్నా, ప్రభుత్వమన్నా గజగజలాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఇప్పుడు నల్లబజారు వ్యాపారులను ఇబ్బందిపెట్టే అధికారులను శంకరగిరిమాన్యాలు పట్టిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే పాలకుల ఆదేశాలు తప్ప చర్యలు నామమాత్రంగానే మిగిలిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ అక్రమ వ్యాపారులతో మమేకం కావడం.కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. పెట్రోల్ బంకులను తీసుకోండి ఏ నాయకులకు చెందినవో ఆయా ప్రాంత ప్రజలను అడిగినా బహిరంగంగానే చెప్తారు. లాభసాటిగా ఉండే అన్నివ్యాపారాలలో ఇదే పరిస్థితి. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. బడా వ్యాపారులతో కొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. ఎన్నికల్లో వందలాది రూపాయలు అందించడం ఆ తర్వాత అవి రాబట్టుకోవడం కోసం ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటి అయింది. ఈ భారమంతా ప్రజలపైనే పడుతుందనేది కాదనలేనివాస్తవం.దీంతో ఎన్నికలు పెట్టినా,మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేరనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది.ద్రవ్యోల్బణం, మార్కెట్ మాయాజాలం, ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్టీ విధానం అన్నీ కలిపి ధరలు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి.వాస్తవంగా ఈసారి తెలుగురాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా వరిధాన్యం విపరీతంగాపండింది. ఒక దశలో ధాన్యంకొనలేమని, నిల్వలు చేసుకునేందుకు గోడౌన్ల కొరత ఉన్నదని కేంద్రప్రభుత్వమే చేతులెత్తేసింది. మళ్లీ ఈ వర్షాకాలం రాబోయే రబీలో కూడా ఆశించిన దానికంటే సాగు ఎక్కువయ్యే అవకాశాలున్నాయి. అన్ని ప్రాజెక్టులు చిన్నాచితక నీటి వనరులు అన్నీ నిండి కళకళలాడుతున్నాయి. రైతులు కూడా రబీపై ఎంతో ఆశ పెట్టుకున్నారు. మొన్నటివరకు ధాన్యం అమ్ముకోవడంలో రైతులు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇప్పుడేమో బియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒక్కబియ్యమే కాదు పప్పుదినుసులు, నూనె, తదితర నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ధరలను నియంత్రించలేకపోతున్నారు. చట్టాల్లో కొన్ని లొసుగులు ఉన్నమాట వాస్తవమే.వాటికంటే మించి రాజకీయజోక్యం, అవినీతి, అధికారుల అసమర్థత, వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి.ప్రజాపంపిణీ వ్యవస్థ కొందరికి కల్పతరువుగా మారిపోయింది. మధ్యవర్తులు లేకుండా రైతులే తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకునే రైతుబజార్లు కూడా దళారుల వశమయ్యాయి. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులే రైతుల అవతారం ఎత్తారు. కూరగాయల ధరలను వారే నిర్ణయిస్తున్నారు. ఇందుకు అధికారులు తెలియందికాదు. ఎవరు రైతో, ఎవరు కాదో పెద్దగా పరిశోధన చేయాల్సిన అవసరం లేదు. తమ చిన్నిపొట్టకు చలువే శ్రీరామరక్ష అనుకునే అధికారుల వల్లే ఇదంతా జరుగుతున్నదనేది కాదనలేని నిజం. పాలకులే పెట్రోలు, డీజిల్ ధరలను ఇష్టానుసారంగా పెంచుతుంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి?ఇదంతా చివరకు సామాన్యులపై భారం పడుతున్నది.వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే కొందరు దళారులు ఉన్నారనేది కూడా వాస్తవం. అలా వ్యవహరిస్తే అందుకు వారిని పెద్దగా తప్పుపట్టలేం.కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి,ప్రజల ఓట్లతో పదవులెక్కి, ప్రజలు కట్టేపన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఆత్మపరిశీలన చేసుకుంటే ఏ మేరకు న్యాయం చేస్తున్నారో వారికే అర్థం అవుతుంది.

యథా రాజా తథాప్రజా అనడం కాదు. ఈ ప్రజాస్వామ్య యుగంలో యథా ప్రజా, తథా రాజా అనడం యోగ్యం.



గురూజీ గోల్వాల్కర్

ఈ ప్రపంచం స్వభావం వింతగా ఉంటుంది. మంచి చేసిన వాళ్లనే అది ముంచుతుంది.



గాలిబ్

# పట్టభద్రుల నిర్లిప్తత దేనికి సంకేతం?

ప్రజాభిప్రాయానికి విలువ లేకపోవడం, అదే సమయంలో డబ్బుకు ప్రాధాన్యత పెరగడం కూడా సగటు ఓటరు ఓటు వేయకపోవడానికి కారణంగా తెలుస్తోంది. తాను ఓటు వేసిన వ్యక్తి విజయం సాధించాక వ్యాపారం కోసమే, ఇతర రాజకీయ ప్రయోజనాల కోసమో తాను వ్యతిరేకించే పార్టీలోచేరితే ఇక తన ఓటుకు విలువెక్కడదని ఓటరు ప్రశ్నించుకుంటున్నాడు. చదువుకున్న వ్యక్తులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే దేశం మనుగడ ఎలా సాధిస్తుంది. ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తు న్నారు. అధికార,విపక్షాలపై విశ్వాసం సన్నగిల్లటం కూడా ఓటింగ్ శాతం తగ్గడానికి కారణంగా చెప్పుకోవచ్చు. ఓటుహక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిరాయి.

డాక్టర్ యం.సురేష్ బాబు

గత నెల రోజుల నుంచి శాసనమండలి ఓటరునమోదు కార్యక్రమం జరుగుతుంది. కేవలం పదిహేను శాతం ప్రజలు ఓటు నమోదు చేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో సామాన్యుడి ఆయుధం ఓటు. బ్యాలెట్ పోరు వచ్చిన ప్రతిసారీ వినిపించే మాట ఇది. నిజంగా సామాన్యుడు ఈ ఆయుధాన్ని ఎంత వరకు వినియోగించుకుంటున్నాడు? విద్యావంతులు మాత్రమే ఓటర్లుగా ఉండే పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు ఓటరు నమోదు మందకొడిగా సాగుతుండడంతో అభ్యర్థులలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఏనభై శాతంపైగా ప్రజలు ఇంకా ఓటర్లుగా నమోదు చేసుకోలేదంటే ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. అలాగే ఓటర్లుగా నమోదు చేసుకున్నవారు ఎన్నికల సమయంలోనూ ఆశించిన స్థాయిలో పోలింగ్ నమోదు కాకపోవడం ఒకవంతైతే, ముఖ్యంగా విద్యావంతులు పోలింగ్‌రోజు గడపదాటి బయటకు రాకపోవడమనేది ప్రతిసారి జరుగుతున్నదే. ఈ క్రమంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలోనూ ఇదే తంతు కొనసాగుతుండడంతో అందరినీ ఆందోళనకు గురి చేస్తుంది. ఇందుకు గతంలో జరిగిన పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ నిదర్శనం. గత ఎన్నికల సమయంలో 42 శాతం, 45 శాతం, 49 శాతం పట్టభద్రులు తమ ఓటును నమోదు చేయించుకున్నారు. గతంలో హైదరాబాద్ జిల్లాలో అతి తక్కువగా 29 శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మిగిలిన వారు పోలింగ్ కేంద్రాలవైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఓటింగ్ రోజు సెలవు కావడంతో సుదూర ప్రాంతాలకు విహార యాత్రలకు పనికట్టుకొని వెళ్లడం జరుగుతున్న తంతు. అసలు ప్రధాన పార్టీల దిగజారుడు రాజకీయాల వల్లే ఓటర్లు రాజకీయాలంటే అసహ్యించుకునేలా తయారయ్యాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏళ్లతరబడి ఒకే ప్రాంతంలో ఉంటున్నా ఓట్లు గల్లంతు కావడం, ప్రతి ఎన్నికలకూ ఓటరుగా నమోదు చేసుకోవడం ప్రహసనంగా మారుతోంది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, టీచర్లు, ప్రభుత్వఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు ఓటు వేయడానికి బద్ధకిస్తున్నట్లు తెలుస్తోంది. పోలింగ్ సందర్భంగా ఇచ్చిన హాలిడేని ఎంజాయ్ చేయడానికి బంధువుల ఊళ్లు వెళుతున్నారు. కొన్ని సందర్భాల్లో వరుస సెలవులు రావడం కూడా ఓటింగ్ శాతం పడిపోవడానికి బలమైన కారణంగా కనిపిస్తోంది. ఓటరు నమోదు కార్యక్రమానికి ప్రజలందరూ సంసిద్ధులు కావాలి. ప్రజాభిప్రాయానికి విలువ లేకపోవడం, అదే సమయంలో డబ్బుకు ప్రాధాన్యత పెరగడం కూడా సగటు ఓటరు ఓటు వేయకపోవడానికి కారణంగా తెలుస్తోంది.తాను ఓటు వేసిన వ్యక్తి విజయం సాధించాక వ్యాపారం కోసమే, ఇతర రాజకీయ ప్రయోజనాల కోసమో తాను వ్యతిరేకించే పార్టీలోచేరితే ఇక తన ఓటుకు విలువెక్కడదని ఓటరు ప్రశ్నించుకుంటున్నాడు. చదువు



కున్న వ్యక్తులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే దేశం మనుగడ ఎలా సాధిస్తుంది. ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అధికార,విపక్షాలపై విశ్వాసం సన్నగిల్లటం కూడా ఓటింగ్ శాతం తగ్గడానికి కారణంగా చెప్పుకోవచ్చు. ఓటుహక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిరాయి. ప్రజలు నిర్మించుకున్న వ్యవస్థ మార్పుకై సమర్థవంతమైన వ్యక్తిని నాయకునిగా నిలబెట్టడానికి తమ అభిప్రాయాన్ని ఓటు హక్కు అనే ఆయుధం ఉపయోగిస్తూ ఎన్నికల్లో గెలిపించి చట్టసభల్లోకి పంపడం జరుగుతుంది. అనగా ఒక వ్యవస్థ నిర్మించడానికైనా, కూల్చడానికైనా సామాన్య ప్రజానీకంలో ఉన్న ఏకైక ఆయుధం ఓటుహక్కు. దేశ చరిత్రలో ఇది ఒక కీలక మైలురాయి. ఆంగ్లేయుల కాలంలో పరిమిత ప్రాతిపదికన భారతీయులకు కల్పించిన ఓటుహక్కును ధనిక, పేద, కులం, మతం, లింగబేధాలు అనే తేడా లేకుండా రాజ్యాంగం ద్వారా సార్వత్రిక వయోజన ఓటు హక్కును రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతీయ పౌరులందరికీ కల్పించడం జరిగింది. దేశ స్వతంత్ర వ్యవస్థలో ఆగస్టు 15,1947లో ఆంగ్లేయుల కబంధ హస్తాల నుండి ఈ దేశ మట్టికి స్వతంత్రం వస్తే జనవరి26, 1950లో కులం, మతం, లింగబేధాలు అనే చారిత్రక అడ్డుగోడలకు చరమగీతం పాడి మనుషులకు స్వతంత్రం సిద్ధించడం జరిగింది. తద్వారా రాజ్యాధినేతను ఎన్నుకొనే గణతంత్ర వ్యవస్థకు పునాది వేసిన గొప్ప పవిత్ర భారత రాజ్యాంగం. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951, ఆర్టికల్ 19(1)ఎ ప్రకారం ఓటు అనేది రాజ్యాంగబద్ధ ప్రాథమిక హక్కుగా భారత రాజ్యాంగంలో పేర్కొని ఒక ఓటు ఒక విలువతో సమానత్వం ప్రస్తావించడం జరిగింది. భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం నిర్మించుకుని పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పిస్తామని రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న రాజ్యాంగ అంతర్లీన సూత్రాన్ని పీఠిక ద్వారా ప్రజలముందు ఉంచడం జరిగింది. భారతదేశంలో కులం, మతం, లింగబేధాలు అనే చారిత్రక అడ్డుగోడలను కూకటివేళ్లతో కూల్చేసిన పవిత్ర గ్రంథం భారతరాజ్యాంగం. రాజ్యాంగం ద్వారా 'ఒక ఓటు ఒక విలువ' రాజకీయ వ్యవస్థలో సాకారం అయినప్పటికీ సామాజిక, ఆర్థికవ్యవస్థ నేటికీ సాకారం కావడంలేదు. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ఓటు హక్కు ప్రవేశపెట్టి మన తలరాతను మార్చిన దేవుడు. ప్రజల సామాజిక,ఆర్థిక,అసమానతలు లక్ష్యంగా చేసుకొని నేడు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఓటర్లకు ఎరవేస్తూ సామాన్య ప్రజానీకం ఓటుఅనే ఆయుధాన్ని చిధిమేస్తున్నారు. ధన ప్రవాహం ద్వారా గెలిచినఅభ్యర్థులు అవినీతివైపు వెళుతూ సామాన్య ప్రజానీకం గొంతుకు తాళంవేసి అంధకారంలోకి నెడుతున్నారు. ప్రపంచంలో ప్రజాస్వామ్య రాజ్యాంగ దేశాలు వేగవంతమైన అభివృద్ధివైపు ప్రయాణిస్తుంటే, గడిచిన 75 వసం తాలు స్వతంత్ర భారతదేశం నేటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోక, కులం, మతం, వర్గం అనే తారతమ్యాలతో కొట్టుమిట్టాడడం జరుగుతుంది. అదేవిధంగా ధనబలం, అధికార బలంతో పరిపాలనను హస్తగతం చేసుకొని చట్టసభల్లో వెళ్లి ప్రగతిశీల చట్టాలకు పాతరేసి భారత రాజ్యాంగాన్ని సంక్షోభంలోకి నెట్టడం జరుగుతుంది. ●

# ప్రాణాలు తీస్తున్న నకిలీ మందులు

పూసాల సత్యనారాయణ

అసలే జీవితం చిన్నది. నేటి ప్రజల జీవనశైలి మరింత చిన్నదిగా చేస్తుంది. అందులో సగటు మనిషిజీవితం దుర్భరం. రుగ్మతల వలయంలో చిక్కుకొని హాస్పిటల్ చుట్టూ అప్పుచేసి తిరుగుతూ ఉంటే 'రామాయణంలో పిడకల వేట' లాగా మందుల మాయాజాలం ఒక్కటి. నాసిరకం మందులతో అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటుంది. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌లో హద్దుపద్దూ లేకుండాపోయింది. ముడుపులు చెల్లిస్తే చాలు అన్నీ మాఫ్. పనులు సవ్యంగా సాగిపోతాయి. అవినీతి అధికారులు ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. మెడికల్ షాప్‌లు, బ్లడ్ బ్యాంకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా చర్యలు తీసుకునే నాథుడు లేడు. ప్రతివారం పర్యవేక్షణ, శాంపిల్స్ సేకరణ,రెన్యువల్ ఫార్మాసిస్టుల నియామకాలు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు చూసుకోవలసిన బాధ్యత. 'నగరంలో 15వేలకుపైగా మందుల దుకాణాలు ఉండగా, 20 మంది అధికారులు మాత్రమే ఉన్నారు. ప్రతి వంద మందుల దుకాణాలకు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉండాలి. అంటే నగరంలో సుమారు 150 మంది అవసరం ఉంటుంది. దీంతో ఎక్కువ మందుల దుకాణాలు ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది.కొందరు అధికారులపై ఆరోపణలు దండిగా వచ్చిన విచారణ లేదు. చర్యలు అంతకన్నాలేవు. పైకం చెల్లిస్తే చాలు మెడికల్ దుకాణాలు బ్లడ్ బ్యాంకుల నిర్వహణపై క్లీన్ సర్టిఫికెట్లు ముమ్మరంగా ఇస్తున్నారు. మెడికల్ దుకాణాలు బ్లడ్ బ్యాంకులు మందుల తయారీ సంస్థల్లో ఎన్ని అవకతవకలు చేసుకుంటున్నా కొందరు అధికారులు తమకేమీ పట్టనట్లుగా మంది సొమ్ము మంగళహారతిలా వ్యవహరిస్తున్నారు. మెడికల్ దుకాణాల లైసెన్స్ పరిశీలించడం ఏ మేరకు మందుల నిల్వ ఉంటుంది? అన్నది పరిశీలించాలి. మందుల గడువు అమ్మకపు బిల్లు తదితర అంశాలు అధికారులు పరీక్షించాలి. కానీ గ్రేటర్ పరిధిలో నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వీటిని నడిపిస్తున్నారు. ఉత్పత్తి సంస్థల్లో నాణ్యత ప్రమాణాలపై అధికారులు తనిఖీ చేయాలి. ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన లేబరేటరీల్లో వాటిని పరీక్షించాలి. ఫార్మాసిస్టులకు మందులను నిలువ చేయడంపై శిక్షణ కూడా ఇవ్వాలి. అలాగే మందులు విక్రయించాలి. కానీ నగరంలో 50 శాతం మందుల దుకాణాల్లో ఫార్మసిస్టులు



లేరని అధికార వర్గాలే బహిరంగంగా ప్రకటిస్తున్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్ హెచ్ హెచ్‌వన్ మందులను అమ్మడానికి వీలులేదు. ఆ మేరకు రికార్డులు కూడా నిర్వహించాలి. మందులను షాపుల్లో ఉంచరాదు. డ్రగ్ కంపెనీల ప్రతినిధులు ఇచ్చే శాంపిల్ మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరఫరా చేసే మందులను అమ్మకూడదు. ప్రజారోగ్యాన్ని భద్రతను గాలికి వదిలేస్తున్నారు. మామూలు అందితే చాలు శాంపిల్స్ సేకరణ ధర నియంత్రణ మనకెందుకులే అన్న ధోరణిలో కొందరు అధికారులున్నారు. గ్రేటర్ పరిధిలో సుమారు 15వేల మెడికల్ దుకాణాలు ఉన్నాయి. ఉన్నవాటిలో కొన్ని రెన్యువల్ చేయకుండా మరికొన్ని లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నారు. నిజానికి ప్రతి ఐదేళ్లకొకసారి నిబంధనల ప్రకారం మందుల షాపులు లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలి. రెన్యువల్ కొరకు డిసిఎకు దరఖాస్తు సుకోవాలి. కొంత మంది రెన్యువల్ కొరకు దరఖాస్తు చేస్తున్నప్పటికీ వాటికి అనుమతులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నట్లు తెలుస్తుంది. వాస్తవానికి డ్రగ్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం లైసెన్స్ రెన్యువల్ జరిగేంతవరకు షాపులను తెరువకూడదు. కానీ దరఖాస్తు చేసుకున్నప్పుడు డిసిఏ వారు ఇచ్చే అక్నాలెడ్మెంట్ రిసిప్ట్‌పైనే దాదాపు మెడికల్ దుకాణాలు చెలామణి అవుతున్నాయి. నిజానికి ఫార్మాసిస్టులే మెడికల్ షాపులలో మందులను అమ్మాలి. కొన్ని మందుల షాపుల్లో కేవలం 10వ తరగతి ఇంటర్ చదివిన వారితోనే మందులను విక్రయింప చేస్తున్నారని ఆరోపణలు చాలానే ఉన్నాయి.పర్యవేక్షణకు వచ్చిన అధికారులు ఈ విషయం ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి.నాసిరకం మందుల వలన అమాయకమైన ప్రజల ప్రాణాలు పోతున్నాయని దినపత్రికల్లో చదువుతూనే ఉన్నాం.మరోకచోట అనుమతులు లేకుండానే రోగనిర్ధారణ కేంద్రాలు నిర్వహిస్తున్నారు.కనీస జాగ్రత్తలు పాటించకుండానే నమూనాలను సేకరిస్తున్నారు. అధిక శాతం లేబరేటరీల్లో పరీక్షించేది సాంకేతిక సహాయకులు మాత్రమే.రాష్ట్రంలో అడ్డగోలుగా వ్యవహరిస్తున్న సంబంధిత ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుఉంటున్నారు.పేషంట్స్ నుండి ఎక్కువ మొత్తంలో డబ్బు లాగాలనే ఉద్దేశ్యంతో వైద్యులు టెక్నీషియన్స్ కలిసి ఎక్కువ ప్రమాదాన్ని సూచించురిపోర్ట్స్ ఇవ్వడం చాలా దారుణమైన విషయమని సోషల్ మీడియాకోడైకూస్తుంది.రోగుల బాధ వర్ణనాతీతంగా తయారైంది.డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌లు వారివిద్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలి. ప్రభుత్వం 'కీలెరిగి వాత పెట్టాలి' అప్పుడే నకిలీ మందుల నుండి ప్రజానీకాన్ని రక్షించవచ్చు. ●

# ఉత్తర తెలంగాణ జననేత జగపతిరావు



ప్రొ॥ దేవీ ప్రసాద్ జువ్వాడి

ఉత్తర తెలంగాణ రాజకీయ తార రాలిపోయింది.కరీంనగర్ ముద్దుబిడ్డ కనుమరుగయ్యారు. గత శతాబ్దం చివరిమూడు దశాబ్దాల్లో ఉత్తర తెలంగాణప్రాంతంలో నిత్యం పోలీసులు, నక్సలైట్లతో యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో జిల్లాల్లో 'డైనమిక్ లీడర్'గా పేరు పొందాడు వెలిచాల జగపతిరావు. మూడు దశాబ్దాలకు పైగా కరీంనగర్ రాజకీయాల్లో ఆణిముత్యంలా మెరిసిన అతనిది ఒక స్టయిల్ ఒక విలక్షణమైన శైలి. వారికి ఆ స్థాయి గౌరవం,వారి పనితీరును బట్టి వచ్చింది. కరీంనగర్ జిల్లా గుండి గ్రామంలో జన్మించిన వెలిచాల జగపతిరావు ఇంటి పేరు కన్నా ఊరు పేరుతోనే జిల్లాలో సుపరిచితుడు. తండ్రి కేశవరావు కవి పండితుడు. తండ్రి నుంచి వచ్చిన వారసత్వంగా కవిగానే కాకుండా జగపతిరావు రచయితగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, రాజకీయ దురందుడిగా తెలంగాణలో తనదైన ముద్ర వేశారు. అగ్రజుడు కొండలరావు సాహితీవేత్త, ప్రజ్ఞాశాలి. తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా పనిచేశారు. కరీంనగర్‌లో స్కూల్ విద్య పూర్తి కాగానే హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఇంగ్లీషులో ఎం.ఏ పూర్తి చేశారు. మొదట్లో కలెక్టర్ కావాలనే కోరికతో యుపియస్సి పరీక్షలకు ప్రయత్నంచేసి తర్వాత కాంట్రాక్టు రంగంలో స్థిరపడ్డారు. చిన్న వయసులోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడంతో ఆ ఉద్వేగం, ఆవేశం ఆయన పనితీరులో, వ్యవహారాల్లో, వ్యాపారాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. అదే వారి రాజకీయ జీవితానికి ప్రత్యేక భూమికను ఏర్పరచింది. ఓటమి, గెలుపునకు పునాది అంటారు. 1967లో రాజకీయాల్లో ప్రవేశించి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా, కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థిగా ఓడిపోయినప్పటికీ 1972లో జగిత్యాల నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందారు. 1975లో కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా, 1989లో కరీంనగర్ నుండి స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందారు. కరీంనగర్ గడ్డ తన అడ్డాగా భావించి అక్కడి ప్రజల్లో తన మీద ఉన్న అభిమానం తన ఓటు బ్యాంకు అని గర్వపడేవారు. ముక్కుసూటిగా వ్యవహరిస్తూ తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు ప్రత్యేక శ్రద్ధతో జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో మంచి నీరు ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపి కరీంనగర్ అభివృద్ధికి బాటలు వేశారు. కరీంనగర్‌జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్‌గా కూడా కొంతకాలం పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా రెండుసార్లు ఆయన అందించిన సేవలు వారి ప్రతిభకు తార్కాణంగా చెప్పవచ్చు. మార్క్‌ఫెడ్‌లో ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో వేలాది మందికి జీవనోపాధి కల్పించారు. ఆనాడు వారు దూరదృష్టితో రైతుల మార్కెటింగ్ సదుపాయం కోసంరాష్ట్ర వ్యాప్తంగా చేకూర్చిన స్థిరాస్తులు తెలుగు రాష్ట్రాలలో పలుజిల్లాల్లో ఈరోజు వేలకోట్లకు అభివృద్ధి చెందాయి. పలు యూనివర్సిటీల్లో సెనెట్ మెంబర్‌గా పనిచేసి, అగ్రికల్చర్ యూనివర్సిటీలో బోర్డు సభ్యుడిగా కూడా వ్యవసాయాభివృద్ధిలో తన పాత్ర పోషించారు. చట్టసభల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి తెలుపుతూప్రత్యేక



వెలిచాల జగపతిరావు

రాష్ట్ర పోరాటంలో ముందుండి చట్టసభల్లో తెలంగాణఅఖిల పార్టీల ఫోరంను ఏర్పరచి కన్వీనర్‌గా ప్రభుత్వ పక్షపాతాన్ని వివక్ష తను ఎత్తిచూపారు.అంతేకాకుండా వారు దశాబ్దాలుగా విద్య, వైద్యం, విద్యుత్, నీరు,నిధులు, ఉద్యోగాలపై తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని, వివక్షతను చూపుతూ వివిధపత్రికలలో రాసిన వ్యాసాలు, సమర్పించిన పత్రాలు, చేసిన ఉప న్యాసాలు తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి,రాష్ట్ర విభజనకు తోడ్పడ్డాయి. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో పాలుపంచు కున్న జగపతిరావు ప్రాంత అభివృద్ధికాంక్షపరులో ముందుండేవారు. మలిదశ ఉద్యమసమయంలో వారి ఇంట్లో ప్రతిరోజూ గంటలపాటు పత్రికా విలేఖరులతో, మేధావులతో చర్చలుజరుగుతుండేవి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత కూడా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే అనేక అంశాలపై సూచ నలిస్తూ వ్యాసాలు రాయడమే కాకుండా పాలనలో తప్పులను కూడా నిర్మోహమాటంగా వ్యక్తపరిచేవారు. వారు కొంతకాలంపాటు కాంగ్రెస్ లెజెస్లేటివ్ ఫోరం కన్వీనర్‌గా, ఎపిసిసి ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. పదవి ఏదైనా బాధ్యతగా నిర్వర్తించి నలుగురికి సహాయపడటం అతని నైజం. ఆయనకు పదవులపై వ్యామోహం అంతగా లేదు.రాజకీయాలలో సంచలనాలు సృష్టించినా రాజకీయవాదిగా వారి ప్రయాణం ఎందరికో ఆదర్శం.ఎన్టీఆర్ 1983లో తెలుగుదేశం పార్టీలో చేరమని ఆహ్వానించి మొత్తంజిల్లాల్లో తనకు ఇష్టమున్న వారినే ఎమ్మెల్యేగా నిలబెట్టుకోమని పూర్తి స్వేచ్ఛఇచ్చినా,నమ్మిన సిద్ధాంతాల కొరకువచ్చిన అవకాశాలను తిరస్కరించారు. మొదట్లో జువ్వాడి చొక్కారావు అనుచరుడిగా గుర్తింపు తెచ్చుకున్నా తదనంతరం ఎన్నోవిషయాల్లో వారిని తీవ్రంగా ఎదురించిన సందర్భాలున్నాయి. తలుచుకున్నది చేసి తీరే మొండితనం,ఫలితం ఎలాంటిదైనా బాధ్యతవహించడం ఆయనలోని అరుదైన లక్షణాలు.ప్రత్యర్థి ఎంత బలవంతుడైనా లెక్కచేయక ఎదురించడం జగపతిరావుకే సాధ్యం.సుదీర్ఘ ప్రస్తానంలో తను నమ్మిన విలువలతో, తనదైన నిబద్ధతతో రాజకీయ రంగంలో విశిష్టంగా ఇమడలేక రాష్ట్రమంత్రివర్గంలో అవకాశం రానప్పటికీ అతనిది ముఖ్యమంత్రి స్థాయి అని జలగం వెంగళరావు అనేవారట. మాజీప్రధాని పివిగారికి కూడా జగపతిరావు సామర్థ్యం మీద గొప్ప నమ్మకం ఉండేది. జగపతిరావు విద్యా వంతుడు, మేధావి.వారు రచించిన పుస్తకాలు,వెలువరించిన కవితా సంకలనాలు వారి ప్రతిభాపాటవాలకు నిదర్శనాలు. ఎన్నో పుస్తకాలు చదివి వివిధఅంశాలపై పట్టుసాధించి అవసరం వచ్చినప్పుడు సందర్భానుసారంగా ఆ పుస్తకాల్లోని అంశాలను ప్రస్తావించి ఆకట్టుకోవడం ఆయన ప్రత్యేకత. అందుకే రాజకీయ సహచరులు ఆయనను వాకింగ్ ఎన్‌సైక్లోపీడియా అనేవారు.అతిథ్యంలో వారిది అందెవేసిన పేరు. ఇంటికివచ్చి అతిథులకు వివిధరకాల వంటలను కొసరికొసరి వడ్డిస్తూ తృప్తిపడేవారు.ఇంకా ఎన్నికలలో గెలిచేసత్తా ఉన్నా ప్రజాబలంఉన్నా స్వచ్ఛందంగా ఎన్నికల రాజకీయాల నుండి విరమించుకుని తనదైన రీతిలో విశ్రాంత జీవితాన్ని గడిపారు.కరీంనగర్‌లో తన ఇంటిలో రకరకాల మొక్క లను పెంచి బొటానిక్‌గార్డెన్‌గా తీర్చిదిద్ది ఆహ్లాదంగా గడుపుతుండే వారు. తన భార్య సరళాదేవి మరణానంతరం ఎక్కువసమయం కరీంనగర్‌లో గడిపారు. జగపతిరావు గారికి అపరిచితులు, సుపరిచితులు అందరూ ఆత్మీయులే. అదే వారిని ఎందరో అభిమానిం చేలాచేసింది. అన్నివర్గాల మన్నలను పొందిన జగపతిరావు మరణం ప్రజలకు,బంధువులకు,స్నేహితులకు తీరనిలోటు. వారు మరణించినా అందరి హృదయాల్లో చిరంజీవిలై ఉంటారు.వారి జీవితం,వారితో అనుభవాలు సమాజం మీద ఉత్తరాన వీచిన ఒక పరిమళమైన గాలిలా అనిపిస్తుంది. ●

# ప్రజావాక్కు

## జీవన విధానం మార్చుకోవాలి

అందివచ్చిన విలాసాలను విచ్చలవిడిగా వాడుతున్నాం. ముఖ్యంగా పట్టణాల్లో ఇటువంటి ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఎసిలు, కాస్మోటిక్స్, స్ప్రేల నుంచి ప్లాస్టిక్ వరకు ప్రతి వస్తువును పరిమితికి మించి వినియోగిస్తున్నాం. ఇదే ఓజోన్ పొరకు ప్రమాదం వాటిల్లే పరిస్థితి తీసుకువస్తోంది. సిఎఫ్‌సి తగ్గాలంటే తొలుత ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి. అవసరం మేరకు స్ప్రేలు వాడాలి. ఎసిల వాడకం తగ్గించాలి. పాలిథిన్ వినియోగం తగ్గించాలి.బజారుకు వెళ్లేవారంతా గుడ్డ సంచులు తీసుకుని వెళ్లాలి.మానవ జీవనవిధానంమార్చుకోవాలి. ఓజోన్ పొరకుహాని కలిగించే వస్తువుల వాడకంపై ప్రజల్లో చైతన్యం రావాలి. భారతదేశంలో ఓజోన్ ప్రభావం పడిందనే నివేదికలు లేవుగానీ భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తపడాలి.

-పిన్నింటి బాలాజీరావు, హన్మకొండ

## రెండేళ్లయినా మారని ధరణి

కేవలం పదినిమిషాల్లో క్రయవిక్రయాలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ధరణి పోర్టల్ రెండేళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ ఆచరణలో మాత్రం అనుకున్న రీతిలో విజయవంతం కాలేకపోయింది. రోజురోజుకీ తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగే రైతులతోపాటు, అధికారుల్లో కూడా అవినీతి తారాస్థాయికి చేరుకుంది. ధరణి ఎప్పుడు పనిచేస్తుంది. ఏమాడ్యూల్ పనిచేయడం లేదో అన్న కనీస సమాచారం కలెక్టర్లవద్ద కూడా ఉండటంలేదు. భూముల్ని ప్రభుత్వం ఎన్నిసార్లు సర్వేలు, రీసర్వేలు చేసినా కూడా లోపాలు మాత్రం సరికావడం లేదు. డిజిటల్ సర్వే పేరిట ప్రభుత్వం ప్రకటనలకుమాత్రమే పరిమితమయింది. రెండేళ్ల పూర్తయినా కూడారైతులకు కనీస సేవలు అందించలేని ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మునుపటి రీతిలోనే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించడమే ఉత్తమం అనిపిస్తోంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## కార్యాలయం తరలింపు పట్టదా?

రాష్ట్ర సచివాలయాన్ని చట్ట విరుద్ధంగా విశాఖకు తరలించాలని తహతహలాడుతున్న రాష్ట్ర పాలకులకు హైదరాబాద్‌లో కొనసాగుతున్న విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ కార్యాలయాన్ని రాష్ట్రానికి తరలించాలన్న స్పృహ లేకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతున్నది. ఏవో కొన్ని కార్యాలయాలను తరలించి అదే అభివృద్ధి వికేంద్రీకరణ అని చెప్పుకుంటున్న పాలకుల నిర్లక్ష్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రైతుల ఉసురు తగులుతుంది!

అమరావతి రైతులపై మంత్రులు, మాజీ మంత్రులు, ఇతర వైకాపా నేతలు నోరు పారేసుకోవడం పరమ దుర్మార్గం. ఆస్తుల కోసమే అమరావతి రైతుల ఆరాటం అని మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యానించడం సరికాదు. వారు ఇచ్చిన భూములు తాతలు, ముత్తాతలు ఎండకు ఎండి, వానకు తడిచి కష్టించి పండించి కుటుంబాలను పోషించుకున్న భూములు. అవి ఇడుపులపాయ కబ్జా భూములుకాదు. వారితో ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నప్పుడు వైకాపా అభ్యంతరం చెప్పలేదు. ఇప్పుడు వారితో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం షరతులను అమలు చేయాలని న్యాయస్థానం చెప్పినాకోర్టు ఉల్లంఘనకు పాల్పడింది ప్రభుత్వం.ఇక్కడ దుర్మార్గులుఎవరు?రైతులా? ప్రభుత్వమా? రాష్ట్ర రైతాంగంమొత్తం ప్రభుత్వంవైఖరిని నిరసిస్తున్నది. రాష్ట్ర రైతుల ఉసురు పాలకులకు తప్పక తగులుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## అటెండెన్స్ యాప్ నవీకరణ చేయాలి

ఎపిలో పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయులకు ముఖ ఆధారిత హాజరును తప్పనిసరి చేసింది. ఇందుకొరకు స్కూల్ అటెండెన్స్ యాప్ తీసుకువచ్చింది.ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం9గంటల లోపు,సాయంత్రం పాఠశాలసమయం ముగిసిన తర్వాత ఈ ఫేషియల్ హాజరు యాప్ ద్వారా వేయాల్సి ఉంది. ఉపాధ్యాయులు ఏదేని కారణం చేత పాఠశాలకు సెలవు పెట్టాలన్నా యాప్‌లో సెలవు నమోదు చేసి అనుమతి తీసుకోవాలి.ఇందుకొరకు వివిధరకాల సెలవులను యాప్‌లో పొందుపరిచారు.అయితే సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు 17రోజులు,కరోనాలాక్‌డౌన్ సమయంలో నాడు-నేడు పనులు నిర్వహించిన ఉపాధ్యాయులకు 15 రోజులు ప్రత్యేక సెలవులు మంజూరు చేసి ఉన్నారు. అటెండెన్స్ యాప్‌లో ఈ సెలవులను కూడా చేర్చి నవీకరణ చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## నాయకులు భాషను మార్చుకోవాలి

ప్రస్తుతం కొంత మంది అధికార పార్టీ నాయకులు వాడుతున్న భాష చాలాదారుణంగా ఉంటుంది. ప్రతిపక్ష నాయకుల వ్యక్తిగతవిషయాలు, కుటుంబవ్యవహారాలను కూడా రాజకీయాలతో ముడిపెట్టి మాట్లాడడం అత్యంత అసహ్యకరం. ఏదైనా విధి విధానాలు మీద మాట్లాడుకోవాలి గానీ, ఈ విధమైన బూతులు మాట్లాడుకోవడం వల్ల నాయకులు ప్రజల్లో మరింత పలుచన అయ్యే అవకాశం ఉంది. కొంత మంది నాయకులు నోటికి అయితే అడ్డు,అదుపు ఉండడం లేదు.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వర్సిటీ ఛాన్సలర్ నుంచి గవర్నర్‌కు విముక్తి?

## కేరళ సర్కార్ కొత్త యోచన



**తిరువనంతపురం, అక్టోబరు 27:** రాష్ట్రంలోని యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా గవర్నర్‌నియామకాన్ని రద్దుచేసేందుకు అవసరమైన న్యాయపరమైన అంశాలన్నింటినీ ఇపుడు కేరళలోని పినరయి విజయన్ సర్కారు కసరత్తులుచేస్తోంది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం గత జూన్‌లోనే ముఖ్యమంత్రిని రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు ఛాన్సలర్‌గా నియమించే బిల్లుపై ఇపుడు అధ్యయనంచేస్తోంది. కేరళలో గవర్నర్ మహ్మద్ ఆరిఫ్‌ఖాన్, పినరయి విజయన్ సర్కారుమధ్య రేగిన చిచ్చు రానురాను పతాక స్థాయికి చేరుతోంది. ఆరిఫ్‌మహ్మద్‌ఖాన్ రాష్ట్రంలోని 11 వర్సిటీలవైస్‌ఛాన్సలర్‌లకు లేఖలురాస్తూ వారి నియామకాలను ఎందుకు పున:పరిశీలన చేయరాదో వివరించాలనికోరారు. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పరిగణనలోనికి తీసుకుని డా.ఎంఎస్ రాజశ్రీని ఎపిజె అబ్దుల్‌కలామ్ టెక్నలాజికల్ వర్సిటీకి విసిగా చేసిన నియామకాన్ని ఉదహరించారు. గవర్నర్ చర్యలకు ఆగ్రహం వహిస్తున్న పినరయిసర్కారు రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు ముఖ్యమంత్రిని ఛాన్సలర్‌గా నియమించేవిధంగా ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చేందుకు కృషిచేస్తోంది. అంతేకాకుండా న్యాయశాఖ ఇతర వివిధ రంగాల నిపుణులతో ఇందుకు సంబంధించి చర్చలు జరుపుతున్నది. దీనిపై బెంగాల్‌లోని ముఖ్య మంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వం తెచ్చిన బిల్లును కూడా పరిశీలిస్తోంది. తమిళనాడు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే బాటలో వెళుతున్నాయి. ఆమ్ ఆద్మీ ప్రభుత్వం పంజాబ్‌లో కూడా ఇలాంటి బిల్లునే తెచ్చి గవర్నర్‌ను ఛాన్సలర్‌గా ఉంచాలన్న బిల్లును మారుస్తోంది. ఇందుకు సంబంధించి కేరళలోని న్యాయశాఖ ఎంఎంపుంఛీ కమిషన్ రూపొందించిన కేంద్ర రాష్ట్ర సంబంధాల సిఫారసులను కూడా పరిశీలిస్తోంది. రాష్ట్రాల్లో గవర్నర్లు ఎంతమాత్రం ప్రభుత్వాలకు భారం కాకూడదని, అధికారాలు, హోదాతో ప్రభుత్వానికి సమస్యలు తీసుకురాకూడదని సూచించింది. కేరళ రాష్ట్ర వర్సిటీ లా రిఫామ్స్ కమిషన్ తన నివేదికను గత జూన్‌లోనే అందచేసింది. గవర్నర్‌ను ఎక్స్ ఆఫీషియో ఛాన్సలర్‌గా కొనసాగించవచ్చని నివే దికలో సూచించింది. అయితే ఇదేమీ తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం లేదని కూడా సూచించింది. దీనిపైనే ఇపుడు పినరయి సర్కారు కసరత్తులుచేసి గవర్నర్‌ను ఛాన్సలర్‌గా మార్చి ముఖ్యమంత్రికి ఆబాధ్యతలు అప్పగించేందుకు యోచిస్తోంది.

## యుపి మంత్రి గులాబ్‌దేవి రాజీనామాకు డిమాండ్

**సంభాల్, అక్టోబరు 27:** సమాజ్‌వాదిపార్టీ ఎంపి షఫీక్ ఉర్ రెహమాన్ బార్క్ యుపి మాద్యమిక విద్యాశాఖమంత్రి గులాబ్‌దేవి వెంటనే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. మంత్రి తన వ్యాఖ్యల్లో ప్రధానిమోడీని ఆదేవుడిప్రతి రూపంగా పోల్చడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. తనకు రాజకీయంగా పదోన్నతికోసమే ఆమె ఈ వ్యాఖ్యలుచేసారని బార్క్ ఆరోపించారు. చందౌసి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అయిన గులాబ్‌దేవి బుధవారం మాట్లాడుతూ ప్రధానిమోడీ ఆ దేవుడి ప్రతిరూపమని, ఆయన కోరుకున్నంతకాలం ఆ పదవిలో కొనసాగుతారని వ్యాఖ్యానించారు. మోడీజి ఒక అవతారపురుషుడని, ఆయనకు అత్యంత విశేషమైన ప్రతిభ ఉందని ఎవ్వరూ ఆయనకు పోటీ రారని, ఆయన కోరుకుంటే జీవితాంతం ఆయన ప్రధానిగా కొనసాగుతారని వ్యాఖ్యలుచేసారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన సంభల్ ఎంపి బార్క్ వెంటనే మంత్రి రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. రాజీనామాచేసి ప్రధానమంత్రిని ఆరాధించు కోవచ్చని చెప్పారు. ఆమె హోదాను పెంచుకునేందుకు మాత్రమే ఇలాంటి వ్యాఖ్యలు ఉపకరిస్తాయన్నారు. బార్క్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోనికే చందౌసి అసెంబ్లీ నియోజకవర్గం వస్తుంది. అలాగే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కరెన్సీ నోట్లపై లక్ష్మీదేవి, గణేశ చిత్రాలను ముద్రించాలన్న సూచనను కూడా తప్పుబట్టారు. దేవుళ్ల ఫోటోలను కరెన్సీ నోట్లపై ప్రచురించడం కేవలం రాజకీయాలేనని అన్నారు. ఒక అవతారపురుషుండు రాజకీయాల్లోకి వచ్చి ఏంచేస్తారని ఆయన ప్రశ్నించారు. కేజ్రీవాల్‌ముందురోజు తన ప్రసంగాల్లో కరెన్సీ నోట్లపై లక్ష్మీదేవి, గణేశునిచిత్రాలు ముద్రిస్తే ఆర్థిక పరంగా దేశం ఎంతో ప్రగతిపథంలోకి వెళుతుందని ప్రధానికి సూచించిన సంగతి తెలిసిందే.



## కేదార్‌నాథ్ మందిరానికి 230 కిలోల బంగారు తాపడం

**కేదార్‌నాథ్, అక్టోబరు 27:** కేదార్‌నాథ్ ఆలయం మొత్తం బంగారు తాపడాలతో నిండిపోతోంది. 11వ జ్యోతిర్లింగ ఆలయం గోడలు మొత్తం ఇపుడు బంగారం పూతపూసిన ప్లేట్లతో నిర్మితమవుతున్నాయి. ఇందుక్కోసం పురావస్తుశాఖ అధికారులు ఇద్దరు ఐఐటి రూర్కీ ఇంజనీర్ల బృందంతో కలిసి ఈ గోడలకు బంగారుతాపడం పనులను పర్యవేక్షిస్తున్నారు. వీటికోసం నిర్మించిన పసిడి షీట్లను ఢిల్లీనుంచి ప్రత్యేక వాహనంలో ఇప్పటికే రప్పించారు. గోడలతోపాటు ఆలయ జలేరి అంటే శివలింగానికి వెళ్లే చిన్న కారిడార్,సీలింగ్ మొత్తం పూత పూసేందుకు 550 లేయర్ల బంగారు షీట్లను తీసుకువచ్చారు. 230 కిలోల విలువైన బంగారుషీల్డులు అమర్చేందుకు ప్రారంభించిన తొలిదశ పనులు బుధవారంతో పూర్తి అయ్యాయి. ఈపనులన్నింటినీ బదరికేదార్ టెంపుల్‌కమిటీ అధికారుల సమక్షంలోనే జరిగాయి. కేంద్ర ప్రభుత్వం తరపున ఆరుగురుసభ్యులున్న బృందం ఎఎస్‌ఐ అదనపు డైరెక్టర్ జనరల్ జాన్విజ్‌శర్మ దేవాలయ ఆవరణను సమగ్రపరిశీలనచేసారని కమిటీ ఛైర్మన్ అజయేంద్ర అజయ్ వెల్లడించారు. ఒక లేయర్ బంగారు షీట్‌ను అమర్చే పనులు నిపుణుల నివేదిక తర్వాత పూర్తిచేస్తారన్నారు. కేంద్ర భవన పరిశోధక సంస్థ, పురావస్తుశాఖ నిపుణులు ఈ పవిత్ర మందిరాన్ని సమగ్రపరిశీలనచేసారని ఆలయ కమిటీఛైర్మన్ తెలిపారు. 19 మంది కార్మికులతో నిపుణుల సమక్షంలో మూడురోజులపాటు పనులుచేసారు. శీతాకాలంలో ఈ మందిరం మూసివేతకు ముందే ఈపనులు పూర్తిచేసినట్లు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ఒక దాత ఈ బంగారుషీట్లను దానం చేసారు. బంగారు తాపడానికి ముందు వెండి షీట్లు అమర్చారు. ఇపుడు వాటన్నింటినీ నిర్మూలించి దేవాలయ గోదాములో భద్రపరిచారు. ముందుగా రాగి షీట్లను ఏర్పాటుచేసి బంగారుషీట్ల అంచనాలను తీసుకున్నారు. మొత్తం 550 బంగారు షీట్లను దేవాలయ గోడలకు అమర్చారు. చివరిగా రాగి షీట్లను కూడా తొలగించి వాటిని కూడా మహారాష్ట్రకు తరలించారు. వారం క్రితమే బంగారుషీట్లను ఢిల్లీనుంచి తీసుకువచ్చారు. కేదార్‌నాథ్ మందిరాలను గురువారం ఉదయం 8.30 గంటలనుంచే మూసివేసారు. కకేదార్‌నాథ్ దేవుని పంచముః డోలీని ఉఃమర్‌లోని శ్రీ ఓంకారేశ్వర్ దేవాలయానికి తరలిస్తారు. ఎనిమిదవ శతాబ్దంలో ఆదిశంకరాచార్య ఈ దేవాలయాన్ని నిర్మించారని ప్రముఖులు చెపుతుంటారు. పాండవులు ప్రతిష్టించిన శివ మందిరం స్థానంలోనే శంకరాచార్య ఈ దేవాలయం నిర్మించారనిచెపుతారు. దేవాలయం సమీపంలోనే ఉన్న ఆదిశంకరాచార్య సమాధి ప్రాంతం కూడా కొండచరియలు విరిగిపడి దెబ్బతిన్నది. తర్వాత ఆ సమాధిని కూడా పునరుద్ధరించారు.

# ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్‌కు 30శాతం ముప్పు



## అధ్యయనంలో తేలిన కీలక అంశాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ఆస్ట్రాజెనెకా కొవిడ్ వ్యాక్సిన్ వినియోగంవల్ల 30శాతం తీవ్రస్థాయి రక్తం గడ్డకట్టే లక్షణాలు ఎదురవుతాయని ఫైజర్ వ్యాక్సిన్‌కంటే ఆస్ట్రాజెనెకాకే ఎక్కువ అవకాశాలున్నాయని అధ్యయనంలో తేలింది. అనేక దేశాలు ఇప్పటికే వారి వ్యాక్సిన్ సలహాలను మార్చుకున్నాయి. కొన్ని కేసుల్లో థ్రాంబోసిస్, థ్రోమ్ బోసైటోపేనియా సింద్రోమ్(టిటిఎస్) కూడా వచ్చే అవకాశాలున్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆస్ట్రాజెనెకా, జాన్సన్ అండ్ జన్సన్ వ్యాక్సిన్‌లలో ఈప్రభావం ఎక్కువ ఉంటుందని కూడా తేలింది. ఈ టిటిఎస్ వల్ల ప్రాణాలకు ముప్పు కలిగించే రక్తం గడ్డకట్టే గుణాలను కలిగి ఉంటుందని, తక్కువస్థాయి రక్తం ప్లేట్లెట్లు,రక్తంలో చిన్న లేదా సూక్ష్మస్థాయి ప్రమాదకర రేణువులు వల్ల కొంతప్రమాదం ఉంటుందని తేల్చింది. బిఎంజె జర్నల్‌లో కొత్త అధ్యయన నివేదికను పొందుపరిచారు. ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, స్పెయిన్; యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికాల్లో సుమారు పది మిలియన్ల వయోజనుల ఆరోగ్య గణాంకాలపై విశ్లేషణ లోతుగా నిర్వహించారు. 2020 నుంచి 2021 మధ్యస్తంలో కనీసం ఒక్క వ్యాక్సిన్‌డోసును అయినా వీరంతా తీసు కున్న వారే. జర్మన, యుకెల్లో 1.3 మిలియన్ జనాభాతో ఈ సమస్యలు మ్యాచ్ అయ్యాయి. మరో 2.1 మిలియన్ జనాభా ఫైజర్‌డోసును తీసుకున్నట్లు తేలింది. మొత్తం 862 థ్రోంబో సైటోపేనియా లక్షణాలు కనిపించాయి. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ తీసుకున్న 28 రోజులకు వెలుగులోకి వచ్చాయి. అదే ఫైజర్ వ్యాక్సిన్‌కు 520 మందిలో ఈ లక్షణాలు వెలుగులోకి వచ్చాయి. దీన్నిబట్టిచూస్తే ఫైజర్ వ్యాక్సిన్‌కంటే ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్‌కు రక్తం గడ్డకట్టే ముప్పు 30శాతం ఎక్కువ ఉందని పరిశోధనల్లో తేల్చారు. అయితే ఈ లక్షణాలు అత్యంత అరుదుగా కనిపించాయి. జర్మనీ, యుకెల్లో వేసిన వ్యాక్సినేషన్ డోసుల్లో కేవలం 0.04శాతం మాత్రమే ఈ లక్షణాలున్నట్లు గుర్తించి నట్లు నిపుణులు చెపుతున్నారు. ఎక్కువ కంపెనీలు వయోవృద్ధులకు ఈ అడనోవైరస్ కొవిడ్ వ్యాక్సిన్‌లను ఇవ్వడంలేదు. యూరోపియన్ దేశాల్లో ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సిన్‌లు మాత్రమే ఇస్తున్నారు. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్‌ను ఎప్పుడూ యుఎస్‌లో ధృవీకరించలేదు. అలాగే జాన్‌స్సెన్ వ్యాక్సిన్ కూడా పరిమితంగానే వినియోగించాలని ఆదేశించింది. ఇపుడు ఆస్ట్రాజెనెకా, జాన్సన్ అండ్ జాన్సన్ వ్యాక్సిన్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యంలోని కోవాక్స్ గ్లోబల్ వ్యాక్సిన్ పంపిణీ పథకంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అల్పాదాయ దేశాలకు ఈ కంపెనీలు కోవాక్స్‌ద్వారా వ్యాక్సిన్‌ను అందిస్తున్నాయి.

## ఎన్నికల గుజరాత్‌లో 900 మంది అధికారుల బదలీ
### కేంద్ర ఎన్నికల సంఘం ఫైర్

**అహ్మదాబాద్, అక్టోబరు 27:** ఈ ఏడాదిచివరిలో గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న తరుణంలో సర్కారు పోలీస్ శాఖలో ఏకంగా 900 మంది అధికారులను బదలీలుచేసారు. మరో 51 మందిని కూడా బదలీచేయాలని నిర్ణయించారు. ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని గతవారమే కొందరి బదలీలపై నిలదీసింది. స్పందించి వెంటనే వివరణ ఇవ్వాలనికోరింది. గడువులోపు వివరణ ఇవ్వాలనికోరినా ఇప్పటికీ రాష్ట్రం ఇవ్వలేదు. మరోసారి ఈ బదలీలపై రిమైండర్ జారీచేసింది. బదలీచేసిన అధికారుల్లో ఆరుగురు సీనియర్ ఐపిఎస్ అధికారులు కూడా ఉన్నారు. ఎన్నికలసంఘం నియమనిబంధనలకు విరుద్ధంగా ఈ బదలీలుజరిగాయని ప్రభుత్వ వర్గాల్లోనే వినిపిస్తోంది. ఈ బదలీలకు సంబంధించి సమగ్రకారణాలతో నివేదికలు ఎందుకివ్వలేదని ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సంజాయిషీకోరింది. ఇతర అధికారులందరినీ వారి హెడ్‌క్వార్టర్లలోనే కొనసాగించాలని ఈ బదలీలపై తక్షణ నివేదిక గురువారం సాయంత్రం నాలుగుగంటల్లోపు అందచేయాలని ఆదేశించింది. ఆరుగురు ఐపిఎస్ అధికారులతోపాటు మరో 51 మంది అధికారులను కూడా బదలీచేసేందుకు నిర్ణయించారు. వీరిలో అదనపు కమిషనర్ ప్రేమ్‌వీర్‌సింగ్, ఎజి చౌహాన్ ట్రాఫిక్, డిసిపిలు హర్షద్‌పటేల్, ముఖేష్ పటేల్, అహ్మదాబాద్ ట్రాఫిక్ డిసిపి భక్తి ఠక్కర్;సూరత్ క్రైమ్ డిసిపి రూపాల్ సోలంకిలు ఉన్నారు.

## భారత్‌లో రెండురోజులపాటు భద్రతామండలి సిటిసి సమావేశాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కౌంటర్ టెర్రిజమ్‌కమిటీ సమావేశానికి భారత్ ఆతిథ్యమిస్తోంది. ఈనెల 28,29 తేదీల్లో ముంబయి, ఢిల్లీల్లో ఈ సమావేశంజరుగుతుంది. భద్రతా మండలి సిటిసి సమావేశం భారత్‌లోజరగడం 2001 తర్వాత ఇదే ప్రథమం. ఈ కౌంటర్ టెర్రిజమ్ కమిటీకి 2022లో సమితిలో భారత శాశ్వత రాయభారి అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. క్రిప్టోకరెన్సీ మార్గాల్లో ఉగ్రసంస్థలు నిధుల సమీకరణ చేయడం, కొత్త తరం ఉగ్రవాదానికి డ్రోన్ల వినియోగం వంటి వాటిపై ఈ సదస్సులో చర్చలుజరుపుతారు. పశ్చిమదేశాల విదేశాంగ కార్యదర్శి సంజయ్‌వర్మ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సిటిసి సమావేశం భారత్‌లో రెండురోజులపాటు జరుగుతుందని, ఉగ్రవాద సంస్థలు,ఉగ్రవాదులు అనుసరిస్తున్న కొత్త టెక్నాలజీ విధానాలను కట్టడిచేయడంపై ఈ సమావేశంలో చర్చలు జరుగుతాయన్నారు. విదేశాంగమంత్రి జైశంకర్‌తో పాటు భద్రతా మండలి సభ్యదేశాలు ప్రస్తుతం 15 మందితోపాటు మరో ఐదుగురు కూడా ఈ సమావేశంలోపాల్గొంటారు. ముందు ముంబయిలోని తాజ్‌మహల్ హోటల్‌లో జరిగే సమావేశంలో ఉగ్రదాడుల్లో మృతిచెందిన వారికి సంతాప సూచకంగా నివాళి అర్పిస్తారు. ఆ తర్వాత 29వ తేదీ సమగ్ర సమావేశం ఢిల్లీలో జరుగుతుంది. బ్రిటన్ విదేశాంగమంత్రి జేమ్స్ క్లవర్లీ, గాబన్, ఘనా విదేశాంగమంత్రులు కూడా వస్తారు.



యుఎఇ, అల్బేనియా జూనియర్ విదేశాంగ మంత్రులు సిటిసి విభాగానికి సమితిలో అండర్ సెక్రటరీజనరల్ వ్లాదిమిర్ వోరోన్‌కోవ్ అధ్యక్షతన ప్రతినిధిబృందం ఈ సమావేశాలకు హాజరవుతున్నారు. భద్రతా మండలికి గాబన్ విదేశాంగ మంత్రి ఈసారి అధ్యక్షుడుగా ఉన్నారు. ఉగ్రవాదులు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విధానాలను ఎలా వినియోగిస్తున్నదీ, వాటిని ఎలా కట్టడ చేయాలి, ఆన్‌లైన్ ఫైనాన్స్ విధానాలతో ఉగ్ర నిధుల సమీకరణ అంశాలను కట్టడిచేయడం, మానవరహిత డ్రోన్ల సాయంతో ఉగ్రదాడుల కట్టడి వంటి అంశాలపై చర్చలుజరుగుతాయని విదేశాంగ శాఖ ప్రకటించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1108, మృతులు ఇద్దరు
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,46,880

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1108 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,46,880కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,97,072 మంది కోలుకోగా 22,549మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,987కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,29,894కి చేరగా,79,79,019మంది వరకు కోలుకున్నారు.1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,20,596కి చేరింది.అందులో 67,45,609మంది కోలుకున్నారు.71,361మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,68,193కి చేరింది.అందులో 40,25,944మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,91,226కి చేరింది.అందులో 35,50,645మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.



## ఆజంఖాన్‌కు మూడేళ్ల జైలు వెంటనే బెయిలు
### విద్వేష ప్రసంగం కేసు

**లక్నో, అక్టోబరు27:** విద్వేషపూరిత ప్రసంగం కేసులో సమాజ్‌వాదీ పార్టీ నేత ఆజంఖాన్‌కు భారీ షాక్ తగిలింది. ఖాన్‌ను దోషిగా తేలుస్తూ రాంపూర్‌లోని ప్రత్యేక కోర్టు మూడేళ్ల జైలుశిక్ష విధించింది. 2019లో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అప్పటి కలెక్టర్ ఆంజనేయకుమార్‌సింగ్‌పై ఖాన్ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారు. దానికి సంబంధించి ఖాన్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దానిపై విచారించిన కోర్టు ఆజంఖాన్‌ను దోషిగా తేల్చి, శిక్ష ఖరారు చేసింది. మూడేళ్ల జైలుశిక్ష పడటంతో ఖాన్ శాసన సభ్యత్వాన్ని కోల్పోక తప్పదు.

## పిఒకెలో పాకిస్థాన్ హింసపై రాజ్‌నాథ్ ఆగ్రహం
### శౌర్యదివస్‌లో పాల్గొన్న రక్షణ మంత్రి



**న్యూఢిల్లీ, అక్టోబరు27:** పాక్ ఆక్రమిత కాశ్మీర్(పిఒకె) విషయంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు దాయాది దేశానికి పరోక్ష హెచ్చరికలు పంపినట్టయింది. గురువారం శ్రీనగర్‌లో నిర్వ హించిన శౌర్య దివస్ష ఉత్సవాల్లో రాజ్‌నాథ్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడ్తూ.. జమ్మూకాశ్మీర్, లడఖ్‌లలో అభివృద్ధి ప్రస్థానం మొదలైందని, ఆ ప్రక్రియ గిల్గిట్, బాల్టిస్థాన్‌ను చేరు కున్నపుడే మన లక్ష్యం నెరవేరుతుందన్నారు. పిఒకెలోని ప్రజలపై పాకిస్థాన్ సాగిస్తున్న దాడుల గురించి రాజ్‌నాథ్ ప్రస్తావించారు. అందుకు తగిన పర్యవసానాలను ఆ దేశం అనుభవించక తప్పదని రాజ్‌నాథ్ హెచ్చరించారు. ఉగ్రవాదులకు మతం లేదని, వారు భారత్‌ను ఏకైక లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతున్నారని రాజ్‌నాథ్ అన్నారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే అధికరణం 370ని రద్దు చేసిన 2019 ఆగస్టు 5న ఆ ప్రాంత ప్రజల పట్ల అప్పటివరకూ కొనసాగిన వివక్ష తొలగిపోయిందని రాజ్‌నాథ్ అన్నారు. అది ప్రధాని మోడీ నాయకత్వంలోనే సాధ్యమైందని రాజ్‌నాథ్ కొనియాడారు. 1947 అక్టోబర్ 27న భారత వాయుసేన శ్రీనగర్‌లో దిగి, పాకిస్థాన్ ముష్కరులపై దాడులు ప్రారంభించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతిఏటా శౌర్య దివస్‌ను జరుపుకోవడం ఆనవాయితీ.

# భారత్‌పై పాకిస్థాన్ భారీ కుట్ర
## నివేదికలో షాకింగ్ విషయాలు

ఇస్లామాబాద్, అక్టోబరు 27: పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. భారత్‌పై కుట్ర పన్నేందుకు ఎప్పుడూ ఏదో ఒక పంథాతో తెరపైకి వస్తూనే ఉంది. ఈ క్రమంలో భారత్ ధీటుగా సమాధానం ఇస్తున్నా, దాయాది దేశం ప్రవర్తనలో మాత్రం మార్పు రావడం లేదు. నిత్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. అయితే ఈ చర్యలు ఆ దేశానికి చేటు కలిగిస్తున్నాయి. తాజాగా పాకిస్థాన్ టర్కీ దేశంలో చేతులు కలిపి భారత్, అమెరికా దేశాలపై చేసని కుట్ర వెలుగులోకి వచ్చింది.




దీనికి టర్కీ సహాయం చేసినట్లు నివేదికలో వెల్లడైంది. దీనికోసం పాకిస్థాన్, టర్కీ మధ్య ద్వైపాక్షిక ఒప్పందం కూడా కుదిరినట్లు వెల్లడించింది. ఇండియా, అమెరికా దేశాలపై దాడుల కోసం సైబర్ ఆర్మీని ఏర్పాటు చేసిందని తెలిపింది. పాకిస్థాన్ చేసిన కుట్రకు టర్కీ రహస్యంగా సాయం చేసిందని పేర్కొంది. ఆ దేశాలపై సైబర్ దాడులకు పాల్పడేందుకు ఉద్దేశించిన ఒప్పందం 2018లోనే కుదిరిందని నోర్డిక్ మానిటర్ నివేదికలో తెలిపింది. అలాగే ఆగ్నేయాసియా దేశాల్లోని ముస్లిములను ప్రభావితం చేసేందుకు ఈ ఆర్మీని వినియోగించుకోవాలని భారీ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపింది. ఈ ప్రణాళికను పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆమోదించారని పేర్కొంది. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంలో ఉన్న క్రమంలో టర్కీ అంతర్గత వ్యవహారాల మంత్రి సులేమాన్ సోయ్లు 2018తో భేటీ అయ్యారని తెలిపింది. ఇమ్రాన్ ఖాన్‌తో భేటీ సందర్భంగా భారత్, అమెరికాను ఎదుర్కోవడానికి సైబర్ ఆర్మీ ఏర్పాటుకు ఒప్పందం కుదిరిందని తెలిపింది. పాకిస్థాన్‌ను 2018 డిసెంబర్ 17న సందర్శించిన టర్కీ అంతర్గత మంత్రి సులేమాన్ సోయ్లు అప్పటి అంతర్గత వ్యవహారాల మంత్రి షెహ్ర్యార్ ఖాన్ ఆఫ్రిది మధ్య జరిగిన చర్చల్లో సైబర్ ఆర్మీని ఏర్పాటు చేయాలే ప్రతిపాదన మొదటిసారిగా చర్చకు వచ్చినట్లు తెలిపింది. దీనికి ఇమ్రాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని పేర్కొంది. అయితే ఈ రెండు దేశాల మధ్య జరిగిన సమావేశాలను రహస్యంగా ఉంచారని, చివరకు ఇస్లామాబాద్‌లోని ఉన్నతస్థాయి అధికారుల్లో చాలామందికి తెలియదని నోర్డిక్ మానిటర్ తెలిపింది. తమ దేశాధ్యక్షుడు రెసెప్ తెయ్యిప్ ఎర్డోగాన్ తరపున టర్కీ మంత్రి సులేమాన్ సైబర్ స్పేస్‌లో బాట్ ఆర్మీని నిర్వహించాడని, ముఖ్యంగా ఇండియా, అమెరికా దేశాలను టార్గెట్ చేశాడని పేర్కొంది. సులేమాన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టక ముందు ఎర్డోగాన్ నేతృత్వంలోని పాలక పార్టీని విమర్శించే పలువురు ప్రముఖ సామాజిక, రాజకీయ నేతలను అవమానపరచేందుకు ఏకంగా ఆరు వేల మందితో ఓ ట్విట్టర్ టీమ్‌నే ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. 6వేల ట్రోల్ ఆర్మీ చేతిలో ప్రత్యర్థుల ఇ-మెయిల్స్, సోషల్ మీడియా ఖాతాలు, సెల్‌ఫోన్ డేటా ఉండేదని, వారిని బ్లాక్ మెయిల్ చేసేందుకు వీటిని వినియోగించుకునేవాడని పేర్కొంది.

## ప్రపంచదేశాల్లో 63.43కోట్లకు పెరిగిన కరోనా కేసులు
### 65.88 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 27:** ప్రపంచదేశాల్లో కరోనా చాపకిందనీరులా వ్యాపిస్తోంది. గురువారం నాటిక ఇప్రపంచ వ్యాప్తంగా మొత్తం 63.43 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.88 లక్షలమంది చనిపోయారు. మరో 36,266 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.39 కోట్లమందికి కరోనాసోకి 19.39 లక్షలమందిచనిపోయారు. మరో 7777 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 22.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.14 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.50 లక్షలమంది చనిపోయారు. మరో 7850 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.30కోట్లవరకూ ఉన్నాయి. మరో 30.33 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.32 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.86 లక్షలమంది చనిపోయారు. మరో 9497 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.69 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.32 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,16,043 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులుపెరిగాయి. వాటిలో 2,57,795 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,08,411 మంది ఇప్పటికీమృత్యువుతో పోరాడుతున్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.25 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,492 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 1.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,18,291 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లో కొనసాగుతున్నట్లు తేలింది.

## నంబర్10 డౌనింగ్‌స్ట్రీట్ నివాసానికి
### రిషిసునాక్ కుటుంబం



**లండన్, అక్టోబరు 27:** బ్రిటన్‌లోని బిలియనీర్ కొత్తప్రధానమంత్రి రిషి సునక్ తన కుటుంబంతోసహా ఒక చిన్నపాటి ఆదునీకరించిన డౌనింగ్ స్ట్రీట్ ఫ్లాట్‌లోకి మారుతున్నారు. ప్రస్తుతం బ్రిటన్‌లో ప్రధానమంత్రులు నివసించే 10డౌనింగ్‌స్ట్రీట్ ఫ్లాట్ అత్యంత కీలకమైన ప్రాంతం. అయితే ప్రస్తుతంప్రధాని ఎంచుకున్న ఫ్లాట్ గత ప్రధానుల నివాసంతోపోలిస్తే చిన్నది కావడం విశేషం. లండన్‌తోపాటు వివిధ ప్రాంతాల్లో లగ్జరీ నివాసాలు ఆస్తులు ఉన్నప్పటికీ ప్రధాని బాద్యతలు చేపట్టిన రిషిసునక్ ఆధునీకరించిన చిన్నఫ్లాట్‌కే వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కాలిఫోర్నియాలో పెంట్‌హౌస్, లండన్‌లోని కెన్సింగ్టన్ జిల్లాలో ఒక అపార్టుమెంటు, యార్క్‌షైర్ నియోజకవర్గంలో ఒక భవంతి కూడా ఉంది. అయితే ప్రధాని కార్యదర్శి మాత్రం ఆయన డౌనింగ్ స్ట్రీట్‌లోకి వెళుతున్నారని చెప్పారు. రిషిసునక్ కుటుంబం నంబర్10 ఫ్లాట్‌లోకి వెళుతున్నట్లు అదికార మహిళా ప్రతినిధి తెలిపారు. అయితే మళ్లీ ఆధునీకరించేందుకు వారికేమయినా ఆలోచన ఉందా లేదా అనేది తనకు తెలియదన్నారు. పదోనంబర్‌ఫ్లాట్ డౌనింగ్ స్ట్రీట్‌లో అత్యంత కీలకమైన ప్రాంతం అయితే ప్రధాని నివాసం పరంగా కొంత చిన్నది. సాంప్రదాయంగా చూస్తే బ్రిటన్ నాయకులందరూ కూడా 10 డౌనింగ్‌స్ట్రీట్ ఎగువ ఫ్లాట్‌లలోనివసించారు. ప్రధాన భవనం ప్రధాని నివాసం కార్యాలయంగా వినియోగించేవారు. ఫ్లాట్‌నెంబర్ 11లో ఆర్థికమంత్రులు నివసించేవారు. టోనీ బ్లెయిర్, గార్డన్‌బ్రౌన్‌లు ప్రధాని, ఛాన్సలర్లుగా ఉన్న కాలంలో బ్లెయిర్ కుటుంబం పెరుగుతున్నందున వారికి కేటాయించారు. వాస్తవానికి నంబర్10 ఫ్లాట్‌లో రిషిసునక్ కొద్దికాలమే ఉన్నారు. జాన్సన్ హయాంలో ఆయన ఆర్థిక మంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే.

## భారత్‌కు వీరాభిమానిని
### చైనా విదేశాంగ శాఖ ఉన్నతాధికారి లి జిమింగ్

ఢాకా, అక్టోబరు 27: భారత్‌తో ఉద్రికత్తలు కొనసాగుతున్న తరుణంలో చైనా ఉన్నతాధికారి ఒకరు విచిత్రమైన వ్యాఖ్యలు చేశారు.అంటూ చైనా విదేశాంగ శాఖ ఉన్నతాధికారి లి జిమింగ్ బంగ్లాదేశ్‌లో చైనా దౌత్యవేత్తగా ఉన్న లి జిమింగ్ వెల్లడించారు. అలాగే తమకు భారత్‌తో ఎటువంటి వ్యూహాత్మక శత్రుత్వం లేదని ఆయన తెలిపారు. భారత్‌ను చైనాకు వ్యూహాత్మక శత్రువుగా లేక పోటీదారుగా మేము ఎన్నడూ చూడలేదు. వ్యక్తిగతంగా నేను భారత్‌కు పెద్ద అభిమానిని. ఇరు దేశాల మధ్య నెలకొన్న విభేదాల పరిష్కారానికి మేం మరింత సన్నిహితంగా పనిచేస్తాం. అలాగే బంగాళాఖాతం వద్ద భారీగా ఆయుధ మోహరింపులను చైనా కోరుకోవడం లేదు' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి పరోక్షంగా స్పందించారు. దక్షిణాసియా దేశాలు ఐరోపాలోని దేశాల వలే వ్యవహరించకూడదని చైనా కోరుకుంటోందన్నారు. ప్రాంతీయంగా నెలకొన్న సమస్యలను ఆసియా విధానంలో పరిష్కరించుకోవాలని విశ్వసిస్తున్నాం. ఐరోపా, దక్షిణ అమెరికా విధానాల్లో కాదు అని చైనా వైఖరిని వెల్లడించారు. భారత్ విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్, ఢిల్లీలోని చైనా దౌత్యవేత్త సన్ విడాంగ్ మధ్య జరిగిన సంభాషణ నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వచ్చాయి. భారత్, చైనా మధ్య సాధారన సంబంధాలు ఏర్పడాలంటే సరిహద్దు వద్ద ప్రశాంత వాతావరణం అవసరమని జై శంకర్ స్పష్టం చేసిన విషయం విదితమే. 2020 జూన్‌లో తూర్పు లడఖ్ సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో భారత్, చైనా జవాన్ల మధ్య తీవ్ర ఉద్రికత్తలు చోటు చేసుకున్న విషయం విదితమే.

# ఓటుకు నోటుతో పేదల బతుకులకు చేటు

## రౌడీయిజానికి చరమ గీతం - గోపాలన్న బాటలో నడుస్తా

## ఆడబిడ్డలకు రక్షణ కల్పిస్తా: బొజ్జల సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఓటుకు దాసోహం అని ఓటు చేస్తే ఐదేళ్ళ పాటు పేదల బతుకులకు చేటు వస్తుందని అభివృద్ధి కుంటుపడుతుందని శ్రీకాళహస్తి తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు.గురువారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన 'మీట్‌ద ప్రెస్' కార్యక్రమానికి సుధీర్‌రెడ్డి అతిథిగా విచ్చేసి తమ ప్రణాళికలను, ఆశయాలను వివరించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని సుమారు 35 సంవత్సరాల పాటు పరిపాలించి పలుమార్లు మంత్రిగా వ్యవహారించిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 2019 ఎన్నికల్లో తన తనయుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిని పోటీ చేయించారు. ఆయన ఈ ఎన్నికల్లో పరాజయం పొందారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో ఉంటున్న ఆయన మీట్‌ద ప్రెస్‌లో పలు అంశాలకు సంబంధించి చర్చించారు.మీరు నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదన్న కార్యకర్తల అసంతృప్తిపై ప్రశ్నించగా గడచిన మూడేళ్ళలో ఎన్నో సంఘటనలు తన కుటుంబంలో చోటు చేసుకున్నాయన్నారు.అంతేకాక ఎన్నికలంటే ఆషామాషి కాదని కరెన్సితోముడిపడి ఉంటుందన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని 35 సంవత్సరాలు పరిపాలించిన బొజ్జలగోపాలకృష్ణారెడ్డి హయాంలో క్షేత్రం పవిత్రను పరిగణలోకి తీసుకొని రౌడీయిజాన్ని దరిదాపుల్లో



చేరనీయలేదన్నారు.అంతేకాక ఎటువంటి పరిస్థితిలో కూడా పోలీసులకు పెత్తనం కల్పించలేదన్నారు. నేడు పుణ్యక్షేత్రంలో మూడున్నర ఏళ్ళ పాలనలో 8హత్యలు చోటుచేసుకున్నాయి. పోలీసులు రాజకీయ నాయకుల తాబేదార్లుగా మారారు. ఆడబిడ్డలకు రక్షణ కరువైందన్నారు.తాము అధికారంలో ఉన్నపుడు ఇలాంటి వాతావరణం లేదన్నారు.తన తండ్రి నడచినబాటలోనే నడిచి 'ప్రజలకు సుపరిపాలన అందిస్తామని' సుధీర్‌రెడ్డి వివరించారు.అభివృద్ధియే అజెండాగా, నియోజకవర్గంలో నీతి నిజాయితేయే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉన్న బొజ్జల కుటుంబం నుంచి వచ్చిన తాను ఆయన అడుగుజాడల్లోనే నడిచి మంచి పేరు తెస్తానని తెలిపారు.ప్రస్తుత పరిపాలనలో 'సచివాలయ వ్యవస్థ గూఢచారి' వ్యవస్థగా మారిందన్నారు. ఇక రెవెన్యూ వ్యవస్థపరిశీలిస్తే రాజకీయ నాయకులకు దళారులుగా మారారని భూకబ్జాలకు, దందాలకు అండగా నిలిచి సామాన్యులు అక్కడ అడుగుపెట్టలేని దుస్థితి కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు.తాము అధికారంలోకి వస్తే మూత పడ్డ స్కిట్ఇ ఒజనీరింగ్ కళాశాలను పునఃప్రారంభించుటకు ప్రయత్నిస్తామన్నారు.గతంలోనే జెయన్‌టియుకుల పృగించుటకు ఫైల్ నడిచిందన్నారు.ఇక నిజాయితికి సంబంధించి మాట్లాడుతున్న నియోజకవర్గ నాయకుడు 30 సంవత్సరాల్లో సాధించని ప్రగతి మూడేళ్ళలో సాధించామని చెబుతున్నారని అయితే మున్సిపల్ పరిధిలో ఒక్క రోడ్డు మరమ్మత్తులు చేసారా? ఇక ఏ వీధిలో అయినా వెలగని లైట్లను వెలిగిస్తున్నారా? ఎన్నికల నామినేషన్ అఫిడివిట్లోతన ఆస్తి కార్లు, బంగళాలు, నగదు కలుపుకొని కోటిన్నర చూపిన నాయకుడు కోట్లుఎలా విరాళాలు అందిస్తున్నారని ఇవన్నీ ఎక్కడ నఉంచి వచ్చిందని ప్రశ్నించారు.

# శ్రీకాళహస్తి ఆలయంలోకి సెల్‌ఫోన్లు నిషేధం

## కార్తీకమాసంలో సంస్కరణలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా లోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం పలు సంస్కరణలు చేపట్టినట్లు గురువారం ఆలయ



ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు వారి సహచరులు పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా ఈ మాసం అంతా భద్రతా దృష్ట్యా సంస్కరణలు, నిబంధనలను తప్పక ఆచరించాలని తాము అధికారులతో కూడా సమావేశం జరిపి సూచించినట్లు వివరించారు. ఎవ్వరినైనా సరే, చివరకు ఆలయ సిబ్బంది కూడా నిబంధనలను పాటించి ఆలయ పవిత్రతను కాపాడాలని కోరారు. అయితే ఈ మాసంలో ఆలయానికి మహిళా భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుందని శివాలయంలో దీపం వెలిగిస్తే మంచిదనే భావం ఉందన్నారు.దీనికి అనుగుణంగా మహిళలు దీపాలు వెలిగించుకోనుటకు బిక్షాల గోపురం-రంగుల గోపురం మధ్య ప్రత్యేకంగా స్థలం కేటాయించినట్లు తెలిపారు. ఆలయంలో వాతావరణ కాలుష్యాన్ని కాపాడటానికి ముందుజాగ్రత్తగా దీపాలు నిషేధించామన్నారు. అయితే భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ఆలయానికి సమీపంలోనే ప్రాంగణం పక్కనే దీపాలు వెలుగించుకొను వెసులుబాటు కల్పించామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప దాటి సెల్‌ఫోన్లు నిషేధించినట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.అయితే భక్తుల సెల్‌ఫోన్లు భద్రపరచుకొనుటకు ప్రత్యేకంగా సెల్‌ఫోన్ల కౌంటర్ ఏర్పాటుచేసి ఉన్నామని వివరించారు.అందుకే ఆలయంలోని నిషేధించినట్లు తెలిపారు.ఇక ఆలయంలో పవిత్రను, పవిత్రభావాన్ని కాపాడటానికి అందరితో చర్చించిన మీదట కీలక ,నిర్ణయం తీసుకున్నామన్నారు.ఆలయ ఉద్యోగులు దేవాదాయశాఖ సూచించిన మేరకు యూనిఫారం ధరించి విధులకు హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఇక ఇక్కడకు వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని కాబట్టి భక్తులు దేవస్థానం నిర్ణయంతో సహాకరించాలని కోరారు.ఈ నిబంధనలను త్వరలో ఖచ్చితంగా అమలు చేయనున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో సాధారణ రోజుల్లో కొందరు విఐపిలకు, ప్రోటోకాల్ నాయకులకు అంతరాలయ దర్శనం ఏర్పాటుచేస్తున్నామని అయితే కార్తీక మాసం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది అంతేకాక ఎన్నో ప్రధాన ఉత్సవాలు,ఉన్నాయి కాబట్టి అంతరాలయ దర్శనాలను పూర్తిగా రద్దు చేసామన్నారు.ఇక అభిషేకాల సమయంలో అంతరాలయంలో కూర్చొబెట్టి వీక్షించే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో సంప్రదాయ దుస్తులు ధరిస్తేనే అనుమతిస్తామన్నారు. అంతేకాక ప్రోటోకాల్, విఐపిలు కూడా ఆలయానికి సంప్రదాయ దుస్తులతో హాజరు కావాలని కోరారు.ఆలయానికి సంబంధించిన పవిత్రను ప్రతి ఒక్కరు కాపాడటానికి సహాకరించాలని కోరారు.ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు సాదన మునస్వామి,కొండూరు సునీత, రమాప్రభ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్ర



## మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** ఉత్తరాంధ్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని, దీనికి ఉత్తరాంధ్ర నేతలు వత్తాసు పలుకుతున్నారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అమరావతి రైతుల యాత్ర ఆగిపోవడంతో తట్టుకోలేక తెలుగుదేశం నేతలు కొత్త సినిమాకు తెర తీశారన్నారు. శుక్రవారం నుంచి అయిదు రోజుల పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. దీనికి ఉత్తరాంధ్రకు చెందిన టీడీపీ నాయకులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్రాకు ఏం కావాలో చెప్పాల్సింది పోయి అమరావతి కోసం పాకులాడుతున్నారని దుయ్యబట్టారు. 1983 తరువాత 22 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న టీడీపీ నేతలు ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రపై విషం చిమ్ముతూ అమరావతి వైపు పెట్టుబడులు వెళ్ళేలా చేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్రలో గంజాయి తప్ప పంటలు పండవని టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాము అమరావతికి అడ్డుపడటం లేదన్నారు. అమరావతితో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయాలని కోరుతున్నామన్నారు. అది తప్పుకాదన్నారు. విశాఖ అభివృద్ధి చెందితే అమరావతికి పెట్టుబడులు రావన్న భయం చంద్రబాబుకు ఉందన్నారు. విశాఖకు అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. త్యాగం అంటే రాజధానికోసం భూముల్చింది కాదని, పరిశ్రమల కోసం భూములివ్వడం అన్నారు. మీ కోసం మీరు భూములు ఇవ్వడం స్వార్థం అని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో విచ్చలవిడిగా గంజాయి స్మగ్లింగ్, భూములు రికార్డుల ట్యాంపరింగ్ జరిగిందని ఇది అందరికీ తెలుసన్నారు. వెన్ను పోటు నేత నేడు ఉత్తరాంధ్రకు వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమవుతున్నారని ఆందోళనవ్యక్తం చేశారు.

# విజయవాడ - హైదరాబాద్ రహదారిపై

## హఠాత్తుగా కాలిపోయిన కారు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోగల విజయవాడ-హైదరాబాద్ రహదారి (ఎన్‌హెచ్-65)పై ప్రయాణిస్తున్న కారులో గురువారం సాయంత్రం హఠాత్తుగా మంటలు చెలరేగి కారు కాలిపోయింది. కారులో ప్రయాణిస్తున్న ఇరువురు యువకులు రెప్పపాటులో ప్రాణాలతో బయటపడ్డారు. చిల్లకల్లు ఎస్ఐ సిహెచ్ చినబాబు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణాలోని ఖమ్మం నుండి ఆంధ్రాలోని చీరాల పట్టణానికి ఇరువురు యువకులు ప్రయాణిస్తుండగా ఈప్రమాదం జరిగింది.

ఆరు నెలల క్రితమే కొన్న కొత్తకారులో ఉన్నట్టుండి ఒక్కసారిగా పొగలు వ్యాపించి నిప్పంటుకుంది. వెంటనే కారును నిలిపివేసి ఇరువురు యువకులు బయటపడ్డారు. రోడ్డుపైనే కారు కాలిపోతుండా ఎవ్వరూ ఏమి చెయ్యలేని పరిస్థితి నెలకుంది. సమాచారం అందుకున్న అనంతరం జగ్గయ్యపేట నుండి వచ్చిన అగ్నిమాపక వాహనం నిప్పును ఆర్పివేసింది. అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది. జరిగిన సంఘటనపై చిల్లకల్లు పోలీసు అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు.



# గాజుల అలంకరణలో జగన్మాత వైభవం



## ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 27, ప్రభాతువార్త:** సకల లోకాలనేలే జగన్మాత బెజవాడ దుర్గమ్మ ఆలయంలో గురువారం జరిగిన గాజుల అలంకరణతో దుర్గమ్మ దేదీప్యమాన ప్రకాశంతో భక్తులను అనుగ్రహించింది. దుర్గమ్మ ను దర్శించడానికి భక్తులు విశేషసంఖ్యలో రావడంతో ఎటువంటి రద్దీ ఏర్పడకుండా త్వరగా దర్శనమయ్యేలా ఇఒ డి భ్రమరాంబ చర్యలు తీసుకున్నారు. అలాగే పవిత్ర కార్తీకమాసం సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రదోషకాల పూజలను నిర్వహించారు. కార్తీకమాసం సందర భంగా సాయం సంధ్యా కాలం నిర్వహించిన సహస్ర దీపాలంకరణ సేవలో శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు భక్తులను అనుగ్రహించారు. సంధ్యాకాంతి దీపాల వెలుగుల్లో



స్వామి అమ్మవార్లు భక్తుల సేవలం దుకున్నారు. కార్తీకమాసం ప్రత్యేక పూజలో భాగంగా సహస్ర లింగార్చన, సాయంకాలం సహస్ర దీపాలంకరణ, తదితర పూజలను నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలను కార్తీక మాసాంతం వరకు నిర్వహిస్తారు.

**- దుర్గమ్మ సేవలో ప్రముఖులు :** దుర్గమ్మను రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా గురువారం దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించి, వేదాశీర్వచనం పలికారు.



## నవంబర్ 8 నుండి 10 వరకు ఘనంగా ఉర్స్ నఖీబుల్ ఔలియా

**వేమూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:** బఫైజె గూహాని - సర్కార్ కాబా ముహమ్మద్ తాజుద్దీన్ తాజుల్ ఔలియా నాగ్‌పూరి అలైహిర్రహ్మా, బజిలే నూరాని - షహెన్ షాహె హజ్రత్ బాబా ఖాదర్‌షా ఖాదర్ ఔలియా అలై హిర్రహ్మా, పహెలాతీన్ రోజా ఉర్స్ నఖీబుల్ ఔలియా అలైహిర్రహ్మా ఖలీఫయె సర్కార్ తాజ్ వఖాదర్ ఔలియా హజ్రత్ సూఫీ క్వాజా బాబా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాహ్ తాజ్ ఖాదరీ బగ్దాదీ అలైహిర్రహ్మా బాబె బగ్దాద్ అస్తాన అతాయె ముహమ్మద్ తాజ్ ఖాదరియా, చీమలపాడు, ఎ కొండూరు మండలం ఎన్‌టిఆర్ జిల్లాలో అయామ్ ఉర్స్ నవంబర్ 12, 13, 14 రబి ఉస్సాని 1444 హిజ్రి ముతాభిఖ్ నవంబర్ 8న గుసుల్ షరీఫ్, 9న సందల్ షరీఫ్, 10న చరాగా, శుద్దిస్నానం, గంధ మహోత్సవం, దీపారాధన కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పీర్‌జాదహ్ ముహమ్మద్ ఖ్వాజా మొహియుద్దీన్ షాహ్ తాజ్‌ఖాదరీ, సజ్జాద నషీన్ దర్బార్‌వ దర్గా షరీఫ్ హజ్రత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాహ్‌తాజ్ ఖాదరీ బాబా అలైహిర్రహ్మా, ఎఎంటికె దర్బార్ షరీఫ్ చీమలపాడు గురువారం ప్రెస్‌మీట్‌లో తెలిపారు. భారతదేశం నలుమూలల నుండి కుల మతాలకతీతంగా విచ్చేస్తున్న బాబా వారి భక్తులకు భారీఎత్తున లంగర్ షరీఫ్ ఇంకా ఇతర ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వీరు తెలిపారు.

# భేషజాలకు పోవద్దు.. అందరితో కలిసిమెలిసి నడవండి

## కుప్పం, మంగళగిరి సహా 111 నియోజకవర్గాల్లో ముగిసిన సమీక్షలు

**మంగళగిరి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** తెదేపా నేతలు ఎవరూ భేషజాలకు పోవద్దని..గ్రామస్థాయి వరకు అందర్ని కలుపుకొని వెళ్ళాలని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల ఇన్‌చార్జిలకు గట్టిగా సూచించారు.సీఎం జగన్‌రెడ్డి క్యారెక్టర్ ఏంటో తెలియాలి అంటే ఈ ప్రభుత్వం కుప్పంలో చేస్తున్న అరాచకాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకోవచ్చని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో రివ్యూల్లో భాగంగా గురువారం కుప్పం నేతలతో సమీక్ష నిర్వహించారు.11మంది క్లస్టర్ ఇన్‌చార్జీలు,మండల పార్టీ అధ్యక్షులతో పాటు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,నియోజకవర్గ ఇన్‌చార్జీ పిఎస్ మునిరత్నం,మనోహర్,త్రిలోక్‌తోపాటు పలువురు నేతలు హాజరయ్యారు.సభ్యత్వ నమోదు,బాదుడే బాదుడు నిర్వహణ,ఓటర్ వెరిఫికేషన్ సహా పార్టీ



కార్యక్రమాలపై అధినేత రివ్యూ చేశారు.కుప్పంలో ప్రజలు అభిమానంతో తనను గెలిపిస్తూ వస్తున్నారని...పులివెందుల మాదిరిగదా భయపెట్టి ఓట్లు వేయించుకోవడం లేదని చంద్రబాబు అన్నారు.రాష్ట్రంలో ఒకే సింబర్‌పై అన్ని సార్లు గెలిచిన నియోజకవర్గాలు కుప్పం,హిందూపురం అని చంద్రబాబు గుర్తుచేశారు. కుప్పంలో నేతలను,కార్యకర్తలను కేసులు దాడులు,కుల విద్వేషాలతో నైతికంగా దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని స్థానిక నాయకత్వం సమర్థంగా తిప్పి కొట్టాలని నేతలకు సూచించారు.ఈ సందర్భంగా సమీక్షకు వచ్చిన నేతలు స్థానికంగా జరుగుతున్న పరిణామాలను అధినేత నారా చంద్రబాబు దృష్టికి తెచ్చారు.పార్టీ నేతలపై పెట్టిన అక్రమ కేసులు అరెస్టులు తమను భయపెట్టలేదని పైగా అంతా ఇప్పుడు మరింత ఐక్యంగా పోరాడుతున్నామని చెప్పారు. ఈ తరహా ప్రభుత్వ పోకడలతో ప్రజల్లో అధికార పార్టీపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని వివరించారు. మంగళగిరి నియోజకవర్గంపై ఇన్‌చార్జీ నారా లోకేష్‌తో పార్టీ అధినేత సమీక్ష జరిపారు.పార్టీ కార్యక్రమాలు,కమిటీల నియామకం స్థానిక నేతల పనితీరు వంటి అంశాలపై తన వద్దనున్న నివేదికల ఆధారంగా రివ్యూ చేశారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత 1983,1985ఎన్నికల్లో మంగళగిరిలో టిడిపి గెలిచిందని,1989నుంచి 2009వరకు జరిగిన 5ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా మిత్రపక్షాలకు టిక్కెట్లు ఇవ్వాల్సి వచ్చిందని చంద్రబాబు అన్నారు.పొత్తుల్లో రెండు దశాబ్దాల పాటు మంగళగిరి సీటు వేరు పార్టీలకు ఇచ్చుకుంటూ వచ్చిన కారణంగా నియోజకవర్గంలో అప్పట్లో పార్టీ బలోపేతం కాలేదని చెప్పారు.2019 ఎన్నికల తర్వాత పార్టీ యాక్టివిటీ పెంచడం,కార్యకర్తల సంక్షేమం చూడడం,ఇతర కార్యక్రమాల కారణంగా మంచి మార్పు కనిపిస్తుందని చంద్రబాబు అన్నారు.అయితే దీన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాలని తిరుగులేని విజయంతో మంగళగిరిలో కొత్తచరిత్ర రాయాలని ఇన్‌చార్జీ లోకేష్‌కు పార్టీ అధినేత సూచించారు.గురువారం 4నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో ముఖాముఖీ భేటీలు జరిగాయి.కరూ ్నలు ఇన్‌చార్జీ టిజి భరత్,ఇచ్ఛాపురం ఇన్‌చార్జీ బెందాళం అశోక్ రివ్యూలకు హాజరయ్యారు.ఇప్పటికి మొత్తం 111 నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో ముఖాముః సమీక్షలు ముగిశాయి.

## ఆలిండియా షూటింగ్ బాల్‌పోటీలకు ఎంపికైన కెజిబివి విద్యార్థిని

**ఎ కొండూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం మండల కేంద్రమైన ఎ కొండూరులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థిని 29, 30 తేదీల్లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన ఆలిండియా షూటింగ్ బాల్ పోటీ లకు ఎంపికై ప్రతిభ కనపర్చినట్లు కెజిబివి ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నిసాబేగం గురు వారం ప్రెస్‌మీట్‌లో తెలిపారు. ఎ కొండూరు మండలం రే పూడి తండాకు చెంది న భూక్యా త్రివేణి అనే గిరిజన విద్యార్థినికి ఈ పోటీల్లో తర్ఫీదు ఇచ్చిన పిఇటిలు సిహెచ్ రాఘవేంద్రమ్మ, అపర్ణలను ప్రిన్సిపాల్ మీరునున్నిసా బేగం విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు. మారుమూల గిరిజన తండా గ్రామంలో ఒక పేద గిరిజన



తండా గ్రామంలో ఒక పేద గిరిజన కుటుంబంలో పుట్టి విద్యతో పాటు, క్రీడల్లో నైపుణ్యం చూపించడం స్థానిక కెజిబివి కళాశాలకు, రేపూడి తండా మండల ప్రాంత గిరిజన ప్రాంతాలకు గర్వకారణం అని జడ్పీటిసి మెంబర్ వైసిపి మండల కన్వీనర్ భూక్యా గనియానాయక్ పేర్కొన్నారు. ఈ విద్యార్థిని ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అవరోధించాలని గనియా ఆకాంక్షించారు.

# ఇక రవాణా వ్యవస్థ పటిష్టం

≫ కీలకమైన బెంగుళూరు- విజయవాడ ఎక్స్‌ప్రెస్‌హైవేతో సహా రూ.7500కోట్లు విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారన్నారు.రాష్ట్రంలో జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి అధికారులు నిత్యం కేంద్ర ఉపరితల రవాణాశాఖతోను,జాతీయ రహదారుల అభివృద్ధిసంస్థలతోను అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.పోర్టుల అభివృద్ధి,రహదారుల అభివృద్ధి,పారిశ్రామికరణ దిశలో ప్రభుత్వం చేపట్టిన కార్యచరణ నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి,నిధుల విడుదల తదితరంశాలు విషయంలో అధికారులు సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు.తమ ప్రభుత్వ హయంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకారంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుందన్నారు.2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు.ప్రస్తుతం ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు.ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా,టీపీటీ(టోల్-నిర్వాహణ-బదిలీ) పద్దతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టిఒటి ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్లకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు.వీటిల్లో మన రాష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారులు ఉన్నాయన్నారు.గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులనున్నాయన్నారు.ప్రధాని నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు.రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చేందుతుందన్నారు.రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందన్నారు.రాష్ట్రంలో రూ.15,592కోట్లు విలువైన రహదారుల ప్రాజెక్టులు పూర్తయ్యాయన్నారు.1411 కిలో మీటర్లుకు సంబంధించి ఈ రోడ్డ ప్రాజెక్టులను ఇటీవల కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో కలిసి జాతికి అంకితమిచ్చామన్నారు.గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిందని వివరించావిశాఖపట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వహక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు,రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి,నూతనంగా అనుసంధాన రోడ్ల నిర్మాణం తదితరంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు,-అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు,.తూర్పు గోదావరి,విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. మైదుకూరు-బద్వేలు-నెల్లూరు, మదనపల్లె-పీలేరు-తిరుపతి,అనంతపురం-గుంటూరు,కర్నూలు-దోర్నాల,అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది,ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు.అనంతపురంలో రహదారి విస్తరణ,ఎన్‌హెచ్-42కు అనుసంధానం, పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు.అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు,ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సివుందన్నారు.ఇందుకు అవసరమైన నిధులు,ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు.ఎన్‌హెచ్-67లో భాగంగా కావలి,ఉదయగిరి,సీతారామపురం మధ్య ఉన్న రెండు వరుసల రహదారిని అభివృద్ధి చేయాల్సివుందన్నారు.ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు.2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆ మేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సివుందన్నారు.ఈ రహదారి వల్ల నెల్లూరు,వైఎస్సార్ కడప జిల్లా, ప్రకాశం,చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు.రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు.వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు.

## నేటితో ముగియనున్న దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఫేజ్ గడువు

### 29న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 భాగంగా దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ కౌన్సెలింగ్ నేటి (శుక్రవారం)తో ముగియనుంది. ఈ నెల 25 నుంచి రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి మాత్రమే స్పెషల్ డ్రైవ్‌లో అవకాశమిచ్చారు. 26 నుంచి 28 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. నేడు స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. రేపు(29న) సీట్ల కేటాయింపు చేస్తారు. సీట్లు పొందినవారు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి ఈ నెల 29 నుంచి 31 వరకు అవకాశం కల్పించారు. సెల్ఫ్ రిపోర్ట్ చేసినవారు 31న నేరుగా కాలేజీలో చేరాల్సి ఉంటుంది.

## నేడు అందుబాటులోకి పికెట్ నాలా బ్రిడ్జి

### ప్రారంభించనున్న మంత్రి తలసాని

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) ఆధ్వర్యంలో అమలుచేస్తున్న స్ట్రాటజిక్ నాలా అభివృద్ధి పథకం (ఎస్ఎన్‌డిపి) ద్వారా వరద ముంపు నివారణకు చేపట్టిన పనులలో మొట్టమొదటిగా చేపట్టిన పికెట్ నాలా బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. ఎస్ఎన్‌డిపి ద్వారా రూ.10కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పికెట్ నాలాపై చేపట్టిన బ్రిడ్జి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ బ్రిడ్జి పనులను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం ప్రారంభించనున్నారు. పికెట్ నాలాపై బ్రిడ్జి పునర్నిర్మాణం వల్ల సికిందరాబాద్ కంటోన్మెంట్ బోర్డు వరద పీడిత ప్రాంతాలలో ఉపశమనాన్ని అందించడానికి, ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడానికి దోహదపడుతుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులోని దాదాపు 100 కాలనీలు ప్రయోజనం పొందతాయి. దాదాపు 8000 కుటుంబాలు ఉపశమనం పొందనున్నాయి. ముంపు సమస్యను పరిష్కరించేందుకు పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు.

### బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు అఫ్సర్ పాషా మాట్లాడుతూ కెసిఆర్ డైరెక్షన్‌లో నిర్మాత సంతోష్‌రావు, హరీశ్‌రావుల ఆధ్వర్యంలో వచ్చిన మెగా సినిమా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. మునుగోడులో ఓడిపోతామని కెసిఆర్ పెద్ద డ్రామాకు తెర తీశారన్నారు. ఎన్నికల్లో మళ్లీ గెలవలేని గువ్వల బాలరాజుకు రూ.100 కోట్లు ఇస్తామా? అంటూ ప్రశ్నించారు. జైలుకు వెళ్లే వారి లిస్టులో నలుగురి పేర్లు ఉన్నాయని అన్నారు. స్టీఫెన్ రవీంద్ర గురించి అందరికి తెలుసునని అన్నారు.

## వచ్చే నెల 2 వరకు రాజీవ్ స్వగృహ ఫ్లాట్లకు డిడిలు చెల్లించవచ్చు: హెచ్ఎండిఎ

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాజీవ్ స్వగృహ బండ్లగూడ, పోచారంలలో ఫ్లాటును దక్కించుకున్న వారు డిడిలు చెల్లించేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండిఎ) గడువును పొడగించింది. జూన్ నెలలో లాటరీ నిర్వహించి ఫ్లాట్‌లను అలాట్‌మెంట్ చేసింది. అయితే లాటరీలో ఫ్లాట్లు దక్కించుకున్న వారు ఈ నెల 26వ తేదీలోగా టోకన్ మొత్తానికి డిడిలు చెల్లించాల్సి ఉంది. ప్రజల నుంచి విజ్ఞప్తుల మేరకు అలాట్‌మెంట్ డిడిలకు సంబంధించి తేదీ ఈనెల 26వ తేదీ నుంచి నవంబర్ 2వ తేదీ వరకు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ట్రిబుల్ బెడ్ ఇళ్లకు రూ.3 లక్షలు, డబుల్‌బెడ్ ఇళ్లకు రూ.2లక్షలు, సింగిల్‌బెడ్ ఇళ్లకు రూ.1లక్ష, సీనియర్ సిటిజన్‌లకు రూ.1లక్ష చొప్పున డిడిని హిమాయత్‌నగర్‌లోని కార్యాలయంలో అందించాలని సూచించింది.

# మునుగోడు గడ్డపై బిజెపి పాచికలు పారవు

- రూ. 400 కోట్లతో ఎమ్మెల్యేల కొనుగోలుకు కమలదళం ఆడుతున్న నాటకం
- రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**మునుగోడు, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మతోన్మాద బిజెపిని భారతదేశం నుండి తరిమికొట్టాలని, రూ.400 కోట్లతో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు కొత్త నాటకానికి తెరలేపిన ఈ రాక్షసులను, మునుగోడు ప్రజలను మోసం చేసిన రాజగోపాల్‌రెడ్డిని ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, మునుగోడు గడ్డపై బిజెపి పాచికలు పారవని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ యావత్ భారతదేశం మునుగోడు ఉప ఎన్నిక వైపు చూస్తుందన్నారు. అసలు మునుగోడు ఉప ఎన్నిక ఎలా వచ్చిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తన స్వార్థం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం బిజెపికి అమ్ముడుపోయి బిజెపి నుండి పోటీ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డికి ధర్మయుద్ధం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ధర్మయుద్ధం అంటే తిరిగి పార్టీ నుండి లేదా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలన్నారు.

బిజెపి వేల కోట్ల రూపాయల ధనబలంతో మునుగోడులో గెలవాలని చూస్తుందని అది సాధ్యం కాదన్నారు. మునుగోడు ప్రజలు చైతన్యవంతులన్నారు. మునుగోడు గడ్డ కమ్యూనిస్టుల గడ్డ అని ఎరుపెక్కిన గడ్డ అని, ఇలాంటి మునుగోడు గడ్డపై బిజెపి పాచికలు పారవన్నారు. బిజెపిది రాక్షస పాలన అని, రాక్షస రాజకీయాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి పట్టిన శనిగ్రహాన్ని వదిలించుకోవాలంటే మునుగోడులో బిజెపికి డిపాజిట్ రాకుండా చేయాలన్నారు. మునుగోడులో టిఆర్ఎస్ గెలిస్తే కమ్యూనిస్టులు గెలిచినట్లేనన్నారు.

మునుగోడులో బిజెపిని ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. కమ్యూనిస్టుల బలంతో మునుగోడు గడ్డపై గులాబి జెండా నూరు శాతం ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడులో బిజెపికి మూడవ స్థానమేనన్నారు.

చండూరు పట్టణంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి ఓటర్లను కలుస్తూ కారు గుర్తును గెలిపించుకుంటే మునుగోడు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండలాల, గ్రామాల కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సర్వీస్ బదలాయింపు సులభతరం

### టిఎస్ ఎస్పీడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** విద్యుత్ సర్వీసును వేరొకరి పేరు మీద బదలాయించే విషయంలో ఈ ప్రక్రియను మరింత సులభతరం చేసినట్లు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ ఎస్పీడీసీఎల్) సిఎండి జి రఘుమారెడ్డి తెలిపారు. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గృహ (కేటగిరి-1), గృహేతర (కేటగిరి-2) విద్యుత్ సర్వీస్ కనెక్షన్ల యాజమాన్య హక్కుల బదలాయింపు (పేరు మార్పు) ప్రక్రియను సులభ పద్ధతిలో మార్పు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు కార్డు, 100 రూపాయల నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ మీద ఇండెమ్నిటీ బాండ్, ప్రస్తుత దరఖాస్తుదారుని పేరు మీద గల స్వీయ ధృవీకరణ చేసిన రిజిస్టర్డ్ సేల్ డీడ్, పర్టనర్‌షిప్, విల్ డీడ్, ఏదైనా యాజమాన్య హక్కు ధృవీకరించే ఏదేని పత్రం కాని వీటిలో ఏదో ఒకటి ఉండాలని వివరించారు. అలాగే ఏదైనా సంస్థ పేరు మీద కాని, అవగాహణ ఒప్పందం, భాగస్వామ్య ఒప్పందం ఉంటే సంబంధిత కంపెనీ ఇచ్చే అదజకార పత్రం పొందుపరచాల్సి ఉంటుంది. ఉమ్మడి యాజమాని చనిపోయిన సందర్భంలో చట్ట పరమైన వారసుల లీగల్ హెయిర్ సర్టిఫికెట్ స్వీయ ధృవీకరణ చేసి సమర్పించాలని చెప్పారు. వీటితోపాటు, 25 రూపాయలు మరియు జిఎస్టీని దరఖాస్తు రుసుంగా చెల్లించాలన్నారు. యాజమాన్య బదలాయింపునకు సంబంధించి సంస్థ జారీ చేసిన నిబంధనలు అమలయ్యేలా చూడాలని ఆయన క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు. పేరు మార్పు, యాజమాన్య మార్పు కొరకు నమోదైన దరఖాస్తులు, వాటి తిరస్కరణ, జాప్యానికి గల కారణాలను సమీక్షించాలని, పౌర సేవల పత్రం ప్రకారం దరఖాస్తు అందిన 7 రోజుల్లోగా వాటిని పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు గడువు నవంబర్ 7 వరకు పెంపు

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లో ఈ విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదివే విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎగ్జామినేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఎ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్ కోసం ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించగా.. విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల మంజూరులో జాప్యం జరుగుతున్నందున గడువును కాస్త నవంబర్ 7 వరకు పొడిగిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు బీఎస్ఈ డాట్ తెలంగాణ డాట్ జీవోవి డాన్ ఇన్‌లో ఉన్నట్టు తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు పొందడంలో ఆలస్యం అవుతోందని.. కాబట్టి ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులకు గడువును నవంబర్ 15 వరకు పొడిగించేలా చూడాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాష్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్ర ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ గంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం గురువారం ప్రభుత్వ పరీక్షల డైరక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

## టిఆర్ఎస్, బిజెపిలవి దొంగ నాటకాలు

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్ఎస్, బిజెపిలు దొంగ నాటకాలు ఆడుతున్నాయిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు స్థానిక నాయకుల కొనుగోలే జరిగిందన్నారు. ఇప్పుడు ఏకంగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నాన్నారు. ఇది రాజకీయ వికృతక్రీడకు పరాకాష్ట అన్నారు. టిఆర్ఎస్ పాలనలో శాసనసభ్యుల కొనుగోలు జరిగిందని, ఇప్పుడు అదే బాటలో బిజెపి నడుస్తుం దన్నారు. బిజెపికి చెందిన స్వామీజీలు రాయబారం నడిపారని తెలుస్తుందన్నారు. బిజెపి ఎంచుకున్న నలుగురు ఎమ్మెల్యేలలో ముగ్గురు కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌కు వెళ్లినవారే అన్నారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలను లొంగదీసుకోవడం ఈజీ అని ఆ ముగ్గురు ఎమ్మెల్యేలను ఎంచుకున్నారన్నారు. తలసాని, మల్లారెడ్డి లాంటి వారిని టిఆర్ఎస్‌లో చేర్చుకున్న విషయాన్ని కెసిఆర్ మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడంలో భాగంగానే కెసిఆర్ కుట్ర చేస్తున్నాన్నారు. ఇది దుర్మార్గపు చర్య, ఎప్పుడు ఊహించలేదన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల కిందకు వస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ విచారణ చేయాలన్నారు. టిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను అనర్హులను చేయాలన్నారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్‌తో విచారణ చేయిస్తా అంటూ కిషన్‌రెడ్డి అనడం సంతోషం అన్నారు. దీనిపై అమిత్‌షాకు లేఖ రాయాలన్నారు. దేవుడి మీద ప్రమాణాలు అయ్యేవి, పోయేవి కాదన్నారు. మునుగోడులో మద్యం ఏరులై పారుతుందని, దేశంలో అత్యంత ఖరీదైన ఎన్నిక మునుగోడు అన్నారు.





సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి.సాను

### కేంద్ర ప్రభుత్వ నూతన విద్యావిధానంతో

## మహిళల విద్యాభివృద్ధికి నష్టం

### ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి.సాను

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 27, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన విద్యావిధానంతో మహిళల విద్యాభివృద్ధికి నష్టం కలగడంతోపాటు అసమానతలు పెరిగే అవకాశం ఉందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి.సాను ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నిజాం కళాశాలలో 'నూతన విద్యావిధానం-ఒక పరిశీలన' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసం గించారు. దేశంలో ఇప్పటికే అసమానతలు పెరిగాయని ఈ విద్యావిధానం అమలుతో పాఠశాలలు విలీనమై మహిళల విద్యాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఇప్పటికే దేశంలో మహిళల అక్షరాస్యత 40 శాతం ఉంటే నూతన విద్యావిధానం అమలులో మరింతగా వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మహిళలకు భద్రత కరువైందన్నారు. దేశంలో అసమానతలు, వివక్షతకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల విద్యా సంస్థలకు నిధులు కేటా యించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా, ఉపాధ్యక్షుడు శ్రీమాన్, శ్రావణి, అభిమన్యు, సునీల్, స్టాలిన్, సంధ్య, చరణ్‌శ్రీకవితా తదితరులు పాల్గొన్నారు.

# ఆలు సాగుపై రైతుల్లో సందిగ్ధం

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో బంగాళాదుంపలు (ఆలు) సాగుపై రైతుల్లో సందిగ్ధత నెలకొంది. తెలంగాణలోని సిద్దిపేట్, మెదక్, సంగారెడ్డి తదితర జిల్లాల్లో ఆలు పంటను రైతులు పండిస్తున్నారు. ప్రధానంగా ఆలు విత్తనాల ధరల భారీగా 50 శాతం మేర పెరగడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీనికి తగినట్లుగా ప్రధానంగా బంగాళాదుంప విత్తనాలు కోసం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాకు వెళ్లి విత్తనాలు తీసుకురావడం ఆర్థిక భారంతోపాటు, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఒనర్చాల్సిన పరిస్థితి ఎదురవుతోందని పలువురు ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు వాపోతున్నారు. దీంతో కొందరు రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా వాటి రేట్లు మరింత పెంచి దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. క్వింటాల్ విత్తనాలు గతంలో 2 వేల రూపాయలు లోపు ఉండగా, ఈ సారి 3 వేల రూపాయలకు పైగా పెరిగాయని, అయితే దళారులు మాత్రం క్వింటాల్‌కు 4,600 రూపాయల వరకూ వసూలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. కాగా ఎకరం పొలం సాగుకు దాదాపు 80 వేల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. ఎకరానికి ఏడు క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా వీటికే 25 వేల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక దుక్కి దున్నడం, విత్తనాలు నాటడం, ఎరువుల కోసం మరో 25 వేల రూపాయలు, కూలీలు, రవాణా ఖర్చులు, పురుగు మందులు, వాటి పిచికారీ వంటి వాటికి సుమారు 35 వేల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోందని చెబుతున్నారు.

## మునుగోడు ఉపఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లను బహిష్కరించాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**నిర్మల్, ప్రభాతవార్త :** మునుగోడు ఉపఎన్నికల్లో టీఆర్ఎస్, బీజేపి, కాంగ్రెస్ పార్టీలను బహిష్కరించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. గురువారం నిర్మల్ జిల్లా కడెం మండలంలో ప్రజా ప్రస్థానం పాదయాత్ర నిర్వ హించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునుగోడు ఎన్నికలు చూస్తుంటే టీఆర్ఎస్, బీజేపి, కాంగ్రెస్‌లు వచ్చిల విడిగా డబ్బులు, మద్యం పంచుతున్నారని పేర్కొన్నారు. మునుగోడు నల్లా తప్పితే లిక్కర్ వస్తుందట



ప్రజాప్రస్థాన యాత్రలో మాట్లాడుతున్న వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

అని ఎద్దేవ చేశారు. ప్రజా స్వామ్యం తల దించుకునే పరిస్థితి ఉందన్నారు. ఆత్మ గౌరవం ఎడమ కాలి చెప్పుకింద నలిపి వేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఖూనీ చేశారని, ఒక పార్టీ అధికార మదం మరోపార్టీ అహంకారంతో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

అభివృద్ధి చేశాం అని ఎన్నికలకు వెళ్లే దమ్ము లేదని, తెరాను గెలిపిస్తే 100 కోట్లతో ఐటి హబ్ చేస్తారట, 200 కోట్లు పెట్టి రోడ్లు వేస్తారని అన్నారు. బీజేపిని గెలిపిస్తే 100ల కోట్లు పెట్టి ఆసుపత్రులు కడతారట అని , పార్టీలకు ముందు అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏం తక్కువ తినలేదని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజీనామా చేస్తేనే కదా ఎన్నికలు వచ్చిందన్నారు. ఈ మూడు పార్టీలకు ఓట్లు వేయొద్దని మునుగోడు ప్రజలను ఆమె కోరారు.

## టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బిజెపి గాలంపై ప్రధాని నోరు విప్పాలి

### జెడిఎస్ అధినేత కుమారస్వామి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి చేపట్టిన ఆపరేషన్ లోటస్ గురించి ప్రధాని నరేంద్రమోడీ, ఈడీలు బదులివ్వాలని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, జెడిఎస్ అధినేత హెచ్‌డీ కుమారస్వామి డిమాండ్ చేశారు. తెలంగాణలో బిజెపి, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గాలం వేయడం తనకు ఎలాంటి ఆశ్చర్యం కలగలేదని ఆయన చెప్పారు. పాపపు సొమ్ముతో కర్ణాటకలో ప్రభుత్వాన్ని కూల్చారని, అదే పాపపు సొమ్ముతో వివిధ రాష్ట్రాల్లో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను కూలదోశారని, ఇప్పుడు తెలంగాణలో వారి ప్రయత్నం బెడిసి కొట్టిందని పేర్కొన్నారు. దాంతో బిజెపి అసలు రంగు మరోసారి బహిర్గతమైందని కుమారస్వామి వ్యాఖ్యానించారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అక్రమార్జనతో కుప్పకూల్చటం అసాధ్యమన్నారు. తెలంగాణలో బిజెపి కుట్రపై ప్రధాని మోదీ ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు. దీనిపై ప్రధాని, ఈడీ బదులిచ్చి తీరాలని తప్పించుకోవటం కుదరదని పేర్కొన్నారు. బిజెపి తీరు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. తప్పు దారిలో పయనిస్తున్న బిజెపి ఎప్పటికైనా ఎదురుదెబ్బ తప్పదని కుమారస్వామి హెచ్చరించారు.

## ప్రసవ సమయంలోనే రెయిన్‌బో వైద్య బృందం వినూత్న ఆపరేషన్

### ఎక్సిట్ ప్రొసీజర్‌తో శిశువు ప్రాణాలు కాపాడిన వైద్యులు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రసవం జరుగుతుండగానే వినూత్న శస్త్రచికిత్సను చేసి శిశువు ప్రాణాలను కాపాడారు రెయిన్‌బో ఆసుపత్రి వైద్యబృందం. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా ఎక్స్ యూటెరో ఇంట్రాపార్టమ్ ట్రీట్‌మెంట్(ఎక్సిట్ ప్రొసీజర్)తో శిశువు ప్రాణాలను వైద్యులు కాపాడగలిగారు. బంజారాహిల్స్‌లోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లోని వైద్యుల బృందం ఈ అరుదైన ఆపరేషన్‌ను చేసి శిశువును కాపాడారు. కేసుకు సంబంధించిన వివరాలను ఫీటల్ మెడిసన్ స్పెషలిస్టు డాక్టర్ గాయత్రి చెప్పారు. శిశువు మెడమీద ఉన్న భారీ కణితి శిశువు శ్వాసనాళం మరియు ఆహానాళంకు అవరోధంగా నిలిచిందన్నారు. శిశువు జీవించేందుకు ఏదైనా అవకాశం ఉందా అంటే అత్యంత అరుదైన ఎక్సిట్ ప్రొసీజర్‌ను డెలివరీ సమయంలో చేయడం ఒక్కటే అన్నారు. శిశువు ఇంకా తల్లిగర్భంలోనే ఉండటం వల్ల ఆ శిశువుకు ఆక్సిజన్ సరఫరా మావి(ప్లాసెంటా) ద్వారా ప్రవహించే తల్లిరక్తంతో జరుగుతుందన్నారు. డెలివరీ తరువాత శిశువులు తమంతట తాముగా శ్వాసించాల్సి ఉంటుందన్నారు. కానీ మెడమీద భారీ కణతి రావడం వల్ల శ్వాసనాళంలో అవరోధం వల్ల బ్రెయిన్ డ్యామేజ్ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. ఇలాంటి సందర్భాల్లో ఎక్సిట్ ప్రక్రియ అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. దీని లక్ష్యమేమిటంటే శిశువును పాక్షికంగా డెలివరీ చేస్తుంది.. తద్వారా రక్తం, ఆక్సిజన్ ప్రవాహం ప్లాసెంటా నుంచి యధావిధిగా జరుగుతుందని డాక్టర్ గాయత్రి తెలిపారు. దీనివల్ల నిపుణులు శిశువు శ్వాసించేందుకు తగిన అవకాశాలను ప్రత్యేక గొట్టం ద్వారా కల్పించడం వీలవుతుందన్నారు. ఆ తరువాత డెలివరీ పూర్తి చేస్తారని తెలిపారు. శిశువు తల్లిదండ్రులు ఎక్సిట్ ప్రక్రియ చేసేందుకు తమ సమ్మతి తెలియజేశారని.. తద్వారా తమకు ఇంకా జన్మించని శిశువుకు జీవించేందుకు ఉన్న అవకాశాలను మెరుగుపరిచారని డాక్టర్ చెప్పారు. గర్భం దాల్చిన 37 వారాల తరువాత తల్లికి సిజేరియన్ ఆపరేషన్ చేయడంతోపాటుగా ఎక్సిట్ సైతం చేసి అన్ని స్పెషాలిటీస్‌కు చెందిన 25 మంది డాక్టర్లు డెలివరీ సమయంలో పనిచేశారని డాక్టర్ గాయత్రీ తెలిపారు. డెలివరీకి కొద్ది క్షణాల ముందు ఫీటల్ మెడిసన్ బృందం సిస్ట్ రిడక్షన్ చికిత్స నందించడం ద్వారా కణితి పరిమాణం తగ్గించి శిశువు డెలివరీ సులభంగా జరిగేలా చూశారని డాక్టర్ చెప్పారు. వినూత్న ఆపరేషన్ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, డాక్టర్ స్రవంతి, ప్రసూతి వైద్యురాలు డాక్టర్ శృతి, చీఫ్ అనస్తీషియిస్ట్ డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ గీత, ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ పీవీఎల్ఎన్ మూర్తి, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ హరీష్ జయరామ్, ఎన్ఐసీయూ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ చిర్ల, నియోనాటాలజిస్టు డాక్టర్ విజయానంద్ పాల్గొన్నారు.



# సూపర్‌స్టార్ గొప్పమనసు: బుర్రిపాలెంలో డిజిటల్ క్లాసులు



సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం వరుస హిట్స్ తో కెరీర్‌లోస్టార్‌గా దూసుకుపోతున్న సంగతి తెలిసిందే..ప్రస్తుతం ఆయన త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్న ఎస్ఎస్ఎంబి 28 మూవీ సెట్స్‌పై ఉంది.. ఈ మూవీని వచ్చేఏడాద ఏప్రిల్ 28న విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలుచేస్తున్నారు. ఇదిలా ఉంటే సూపర్‌స్టార్ మహేష్‌బాబుకు గొప్పమనసు ఉందనే విషయం తెలిసిందే . ఎందరో చిన్నారులకు అవసరమైన గుండె చికిత్సలను ఆయన చేయిస్తూ తన మానవతాదృక్పధాన్ని ఎప్పటికపుడు చాటుకూంటూనే ఉన్నారు.తండ్రి కృష్ణ మాదిరిగానే తన సంపాదనలో కొంత భాగాన్ని సేవాకార్యక్రమాలను వినియోగి స్తున్నారు.. ఇప్పటికే నెలకొల్పిన మహేష్‌బాబు ఫౌండేషన్ ద్వారా అనేక మంది చిన్నారులకు గుండె శస్త్రచికిత్సలు చేయిస్తున్నారు. తాజాగా ఆయన దత్తత తీసుకున్న తండ్రి స్వగ్రామం గుంటూరు జిల్లా తెనాలికి సమీపంలోని బుర్రిపా లెంలోని పాఠశాలలో డిజిటల్ శిక్షణా తరగతులు ప్రారంభించారు.. ఇందుకు సహకరించిన స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లు, యాజమా న్యంకు మహేష్ ఫౌండేషన్ ప్రత్యే కంగా సోషల్ మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలిపింది..



# మైసూర్‌లో కీలక షెడ్యూల్ కంప్లీట్




అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో ఎన్‌సి 22గా తెరకెక్కుతున్న చిత్రం ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది.. తాజాగా ఈచిత్రం తారాగణాన్ని మేకర్స్ ప్రకటించారు కూడ..ప్రతిభ కలిగిన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంపై అభిమానుల్లో అంచనాలు పెరిగాయి.. తాజా సమాచారం ప్రకారం రీసెంట్‌గా సెట్స్ పైకి వెళ్లిన ఈచిత్రం మైసూరులో కీలక షెడ్యూల్‌ను కంప్లీట్ చేసుకుంది.. ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యకు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. మైసూరులోని అందమైన లొకేషన్లలో ఈ షెడ్యూల్‌ను పూర్తిచేశారు. ఈచిత్రంలోనాగచైతన్య పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కన్పించనున్నారు. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత భారీ చిత్రంగా ఎన్‌సి22 తెరకెక్కుతోంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాసచిట్టూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంగీతం అందించటం విశేషం..అబ్బూరి మాటలు అందిస్తున్నారు.. పవన్‌కుమార్ ఈప్రతిష్టాత్మక ప్రాజెక్టును సమర్పిస్తున్నారు.

# డిసెంబర్ 23న '18 పేజీస్'



ఇటీవలే కార్తికేయ-2 సినిమాతో హిట్ అందుకున్న నిఖిల్ సిద్ధార్థ , అనుపమ పరమేశ్వరన్ మరోసారి '18 పేజీస్' సినిమాకు జతకట్టారు. ఈ నాస్టాలిజక్ రొమాన్స్‌ను పుష్ప దర్శకుడు సుకుమార్ రాశారు. ఇదేకాకుండా గతంలోకుమారి 21 ఎఫ్ చిత్రానికి కూడ కథను అందించారు.. ఆయన శిష్యుడు పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వం వహించారు.. ఈ 18పేజీస్‌ను సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి జిఎ2 పిక్చర్స్‌పై బన్నీవాసు నిర్మించారు.. ప్రస్తుతం ఈసినిమా తుది దశకు చేరుకుంది. కొంచెం విరామం తర్వాత నిఖిల్ 18 పేజీస్ సెట్‌కి తిరిగి వచ్చారు.. మరియు 18 పేజీస్ చివరి షెడ్యూల్ ఇటీవల ప్రారంభమైంది.. చిత్రీకరణ అద్భుతంగా సాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈసినిమాను డిసెంబర్ 23న విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు.

# 'రుద్రవీణ' ప్రీరిలీజ్ ఈవెంట్



రాగుల గౌరమ్మ సమర్పణలో సాయి విల సినిమాస్ పతాకంపై శ్రీరామ్, ఎల్సా, శుభశ్రీ హీరోహీరోయిన్లుగా మధుసూదన్‌రెడ్డి దర్శకత్వంలో రాగుల లక్ష్మణ్, రాగుల శ్రీను సంయుక్తంగా నిర్మించిన చిత్రం రుద్రవీణ.. ఈచిత్రం నుంచి వచ్చిన ట్రైలర్, టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలుపూర్తిచేసుకుని ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. నిర్మాత రాగుల లక్ష్మణ్ మాట్లాడుతూ, ఇందులో ముగ్గురు అమ్మాయిలు చాలా కష్టపడి చేశారన్నారు. రఘు కుంచె అద్భుతమైన నటన కనబర్చారన్నారు. హీరోకు ఈసినిమాతో మంచి పేరొస్తుందని అన్నారు. కొత్తగా మనం ఎపుడూ చూడని కథ ఇందులో ఉంటుందని, సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. ఈనెల 28న ప్రేక్షకులముందుకు వస్తోందని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మరో నిర్మాత రాగుల శ్రీను, నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె, చిత్ర దర్శకుడు మధుసూదన్‌రెడ్డి, హీరో శ్రీరామ్ నిమ్మల, హీరోయిన్స్ ఎల్సా, శుభశ్రీ, జగదీష్, గెటప్ శ్రీను, శ్రీని ఇన్ఫ్రా శ్రీను, తదితరులు మాట్లాడారు.

# గ్రాండ్‌గా 'యశోద' ప్రమోషన్స్



సమంత ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'యశోద' . ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. దీంతో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ట్రైలర్ కోసం ఆడియెన్స్ వెయిట్ చేస్తున్నారు. కాగా వారి ఆసక్తి పెంచేలా పాన్ ఇండియా హీరోలతో ట్రైలర్ విడుదలకు ప్లాన్‌చేస్తున్నారు. నవంబర్ 14న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. యశోద ట్రైలర్‌ను ఆక్టోబర్ 27న విడుదల చేశారు.. తెలుగులో హీరో విజయ్ దేవరకొండ, తమిళంలో సూర్య, కన్నడలో రక్షిత్‌శెట్టి, మలయాళంలో దుల్కర్ సల్మాన్, హిందీలో వరుణ్ ధావన్ విడుదల చేశారు.. శ్రీదేవి మూవీస్ పతాకంపై నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో యశోద విడుదల కానుంది.. చిత్ర నిర్మాణంలో ఖర్చుకు వెనుకాడనట్టి ప్రమోషన్స్ కూడ రొటీన్‌కు భిన్నంగా పాన్‌ఇండియా ఇమేజ్‌కు ఏమాత్రం తగ్గకుండా వినూత్నంగా దర్శకులు హరి, హరీష్ నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్వహిస్తున్నారు.. సమంత, వరలక్ష్మి శరత్‌కుమార్, ఉన్ని ముకుందనన, రావురమేష్ , మురళీ శర్మ, సంపత్‌రాజ్, శత్రు, మధురిమ, కల్పికా గణేష్, దివ్య శ్రీపాద , ప్రియాంకా శర్మ తదితరులు నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

vaartha.com

లేటెస్ట్ ఫొటోషూట్
కియారా అద్వానీ




# 'రామ్ సేతు'లో నటించానంటే .. నమ్మలేకపోతున్నా: జయశ్రీ రాచకొండ

నేను వారం రోజులు షూటింగ్ చేసినా.. నేను చేసిన సీన్స్ అన్నీ కథు అత్యంత కీలమైనవేనని తెలిసినా..ఎడిటింగ్‌లో ఎగిరిపోతాయేమోననే శంక వెంటాడుతూ ఉండేది.. ట్రైలర్‌లో మెరిసినపుడు తెగ మురిసిపోయినా..నా అదృష్టం మీద నాకు అనుమానం కలుగుతూనే ఉండేది.. కానీ ఇపుడు సినిమా చూసినవాళ్లు పంపిస్తున్న స్క్రీన్‌షాట్స్, కాంప్లిమెంట్స్‌తో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నాను.. అని చెబుతున్నారు లాయర్ టర్న్‌డ్ లీడింగ్ యాక్ట్రెస్ జయశ్రీ రాచకొండ... హిందీలో అసాధారణ విజయం సాధించిన కార్తికేయ-2 లో నటించి మెప్పించిన జయశ్రీ.. అక్షయ్‌కుమార్ తాజా చిత్రం రామ్‌సేతు లోజడ్జి పాత్రలో నటించారు.. ఆ పాత్రను షేర్ చేసుకో వటం ఇప్పటికీ ఓ కలగానే ఉందని చెప్పారామె.. ఈచిత్రం దీపావళికి తనకు లభించిన అత్యంత విలువైన కానుకగా పేర్కొన్నారు. జయశ్రీ నటిస్తున్న లీగల్లీ వీర్, మిస్టర్ వర్క్‌ఫ్రమ్ హోం' మనసున ఉన్నది చెప్పాలని ఉంది.. బ్రేకింగ్ న్యూస్ సల్మాన్‌ఖాన్ బావమరిది ఆయుష్ శర్మ దర్శకత్వం వహిస్తున్న డాక్టర్ రెహానా తదితరల చిత్రాలు వివిధ దశల్లో ఉన్నాయి. అంతేకాదు ఈమె పలు యాడ్స్ ఫిల్మ్‌లో కూడా నటిస్తూ సాగుతున్నారు.






# ఎన్టీఆర్ పురస్కారానికి ఎల్.విజయలక్ష్మి ఎంపిక



బాలనటిగా 'సిపాయి కూతురు'చిత్రంలో తెలుగు ఇండస్ట్రీకి పరిచమై ఆ తర్వాత జగదేకవీరుని కథ , ఆరాధన, గుండమ్మకథ, నర్తనశాల, పూజాఫలం, బొబ్బిలియుద్ధం, రాముడు-భీముడు, భక్తప్రహ్లాద వంటి సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఉర్రూతలూగించి ఎన్నో అద్భుతాలు సృష్టించిన అలనాటి అందాల తార ఎల్.విజయలక్ష్మి.. 50ఏళ్ల క్రితం పెళ్లిచేసుకుని సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉన్నారు. అప్పట్లో సీనియర్ ఎన్టీఆర్‌తో సుమారు 15 సినిమాలకు పైగా నటించారు.. అప్పట్లో ఆమె సినిమాల్లో ఆమె నాట్యం ఇప్పటికీ పలువురి ఆదరణ పొందుతూనే ఉంటుంది.. 50 ఏళ్ల తర్వాత మళ్లీ తొలిసారిగా ఆంధ్రాప్యారిస్, కళలకు కాణాచి తెనాలిలో జరుగుతున్న నటుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఆమె హాజరుకావటానికి రావటం విశేషం. తెనాలిలో జరిగే ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రోజుకొక సినిమా చొప్పు ఎన్టీఆర్ నటించిన అన్నిసినిమాలు ఏడాది పాటు ఇక్కడి పెమ్మసాని థియేటర్ (రామకృష్ణా)లో ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే.. ఇక్కడ జరిగే కార్యక్రమానికి ప్రతి నెలా ఎన్టీఆర్ కుటుంబం నుంచి ఒకరు పాలొంటారు. ప్రతి నెలా ఎన్టీఆర్‌తో పనిచేసిన ఒక లెజెండరీ పర్సన్కుఉ ఈ అవార్డు, గోల్డ్‌మెడల్ ప్రదానం చేస్తున్నారు.. ఈనెల ఎన్టీఆర్ పురస్కారానికి అలనాటి తార, ఎల్.విజయలక్ష్మి ఎంపికయ్యారు.. ఈసందర్భంగా అమెరికాలో స్థిరపడిన ఎల్.విజయలక్ష్మి ప్రత్యేకంగా ఈ అవార్డు స్వీకరించేందుకు ఇన్నేళ్ల తర్వాత అందునా తెనాలికి రావటం కొసమెరుపు.. అయితే ఎల్.విజయలక్ష్మి తెనాలి రావటం పట్ల ప్రేక్షకాభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఆ మరుసటి రోజు అక్కడి థియేటర్‌లో జగదేకవీరుని కథ, రాముడు-భీముడు సినిమాల్లో తనకు నచ్చిన ఒక సినిమాను ప్రేక్షకాభిమానులతో కలిస చూడబోతున్నారు. ఇదిలా ఉండగా ఈకార్యక్రమానికి గౌరవాధ్యక్షునిగా నందమూరి బాలకృష్ణ, అధ్యక్షునిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా బుర్రా సాయిమాధవ్ వ్యవహరిస్తున్నారు.



# ఇది శాంపిల్ మాత్రమే...'వీరసింహారెడ్డి'పై థమన్ కామెంట్




టాలీవుడ్ స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ హీరోగా శ్రుతిహాసన్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న తాజా చిత్రం వీరసింహారెడ్డి.. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఎస్‌థమన్ సంగీతం అందిస్తు న్నారు. ప్రారంభం నుంచి అందరిలో మంచి అంచనాలు ఏర్పరచిన ఈ మూవీ 2023 సంక్రాంతి కానుకగా విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఇటీవల రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్ మూవీపై ఇప్పటివరకు ఉన్న అంచనాలను అమాంతం పెంచేశాయని చెప్పాలి.. ఈ మూవీ టీజర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను కట్‌చేసి మ్యూజిక్ డైరెక్టర్ థమన్ బీజీఎం అదిరిపోయిందని ఆయన్ని ట్యాగ్ చేస్తూ బాలకృష్ణ ఫ్యాన్ ఒకరు ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. అనంతరం ఆ పోస్ట్‌పై స్వయంగా థమన్ స్పందించారు. ఇది జస్ట్ శాంపిల్ మాత్రమే అని, రేపుథియేటర్లు మూవీ దెబ్బకు షేక్ అవ్వటం ఖాయం అని, కొన్ని సీన్స్ చూశాను. వామ్మో అంటూ పోస్ట్‌చేశారు.. ఎదురుచూస్తున్నారు.



# నెవ్వర్ బిఫోర్ లుక్‌లో.. కొత్త చిత్రం

యంగ్ హీరో నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు చేసుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నారు. ఇపుడు తన కెరీర్‌లో 18వ సినిమానుమేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. ఈచిత్రానికి జ్ఞానసాగర్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ చిత్రంలో సుధీర్‌బాబు మంచి నెవర్ బిఫోర్ లుక్‌లో కన్పించనున్నట్టు ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు.. అక్టోబర్ 31న నుంచి మాస్ సంభవం అంటూ మరో ఇంట్రెస్టింగ్ అంశం రివీల్ చేశారు. ఈ అనౌన్స్‌మెంట్‌పై రిలీజ్ చేసిన పోస్టర్ కూడ ఆసక్తిగా ఉందని చెప్పాలి.. ఒక పోస్ట్ కార్డుపై కొన్ని డిటెయిల్స్ పక్కన గన్స్ పాతకాలపునోటు ఇవన్నీచూస్తుంటే ఈచిత్రం ఒక పీరియాడిక్ డ్రామాగా అన్పిస్తోంది. ఇక ఈచిత్రానికి సుమంత్ జి.నాయుడు నిర్మాణం వహిస్తున్నారు. ఈచిత్రంపై మరిన్ని అప్‌డేట్స్ త్వరలో ఇవ్వనున్నామని మేకర్స్ తెలిపారు.






# ఎస్వీ కృష్ణారెడ్డి కమ్‌బ్యాక్ అని గట్టిగా చెప్పవచ్చు: శేఖర్ కమ్ముల

స్టార్ డైరెక్టర్ ఎస్వీకృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ-హైబ్రిడ్ అల్లుడు'.. నటకిరిటీ డాక్టర్ రాజేంద్రప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె.అచ్చిరెడ్డి సమర్పిస్తున్నారు. అమ్ము క్రియేషన్స్ , ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, మృణాళిని జంటగా నటిస్తున్నారు. ఇతర ముఖ్యపాత్రల్లో సినీ పరిశ్రమలోని ప్రముఖ నటులు అందరూ నటిస్తున్నారు.. ఎపుడూ తన చిత్రాలకు కథ, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం వహించే ఎస్వీకృష్ణారెడ్డి ఈచిత్రానికి మాటలు రాయటం విశేషం.. షూటింగ్ శరవేగంగా పూర్తిచేసుకుంది.. ఈచిత్రం ట్రైలర్, టీజర్ లాంచ్ ను హైదరాబాద్‌లో ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ట్రైలర్, టీజర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కృష్ణారెడ్డిగారి సినిమాలంటే ఒక రిలీఫ్ అన్నారు. అన్నివర్గాలప్రేక్షకులకు కావాల్సిన అంశాలన్నీ ఉంటాయన్నారు.. చాలా సంతోషంగా ఉందన్నారు. ట్రైలర్ చూసిన తర్వాత కృష్ణారెడ్డిగారు కమ్‌బ్యాక్ అని గట్టిగా చెప్పవచ్చు అన్నారు. ఆయన మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రముఖ నిర్మాత



సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఈసినిమా అందరికీ హిట్ ఇస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రావటానికి రెడీ అయ్యిందన్నారు. ఇప్పటిదాకా 40 సినిమాలు చేశానని, ఈసినిమా నిర్మాత కల్పనగారి డెడికేషన్, ప్లానింగ్ చూసిన తర్వాత ఈప్రొడక్షన్ హౌస్ నా కెరీర్‌లో ది బెస్ట్ అని చెబుతున్నానని అన్నారు. ఈసినిమా విషయంలో అచ్చిరెడ్డిగారికి, నిర్మాత కల్పనగారికి థాంక్స్ చెప్పాలన్నారు. ఇంత మంది మనుషులు నాచుట్టూ ఉంటే నా నుంచి ఒక పెద్దహిట్ ఎందుకు రాకుండా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో చ్రిర సమర్పకుడు, ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, హీరో సోహెల్, నటుడు ఆలీ, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, దర్శకుడు, పంపిణీదారుడు ముత్యాల రాందాస్, నటి హేమ, నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడారు. ఈచిత్రంలోసునీల్, కృష్ణభగవాన్, సన, ప్రవీణ్, సప్తగిరి, అజయ్‌ఘోష్, రాజా రవీంద్ర, సురేఖవాణి, పృధ్వీ, చలాకీ చంటి, సూర్య, తదితరుల నటిస్తున్నారు.

# సేవచేయడం బాధ్యతగా భావిస్తా..



డబ్బులేక చదువులు ఆగిపోతున్నాయంటే తక్షణమే ఆర్థిక సాయం చేస్తారు. స్వయం ఉపాధితో కుటుంబానికి ఆసరాగా నిలవాలనుకునే ఏ ఇల్లాలికైనా చేయూతనిస్తారు. సుదూరాల నుంచి చికిత్స కోసం నగరానికి వచ్చే చిన్నారుల ఆకలి బాధల్నీ తీరుస్తారు. అనారోగ్యం, ఆపద, అత్యవసరం.. కష్టం ఏదైనా తనను సంప్రదించేవాళ్లని ఖాళీ చేతులతో పంపరు నెల్లూరుకు చెందిన షేక్ పర్వీన్. ఓ సాధారణ ఇల్లాలు ఇవన్నీ ఎలా చేయగలుగుతున్నారంటే..

పిల్లల జీవితంలో స్థిరపడ్డారు.. ప్రభుత్వోద్యోగిగా భర్త షౌకత్ హుస్సేన్ పదవీ విరమణ తర్వాత సొంతూరు నెల్లూరు చేరుకున్నారు. మక్కాకూ వెళ్లొచ్చారు. కానీ తన జీవితం అక్కడితో ఆగిపోకూడదనుకున్నారు. పరోపకారంలోనే సంతృప్తి. స్వచ్ఛమైన ప్రేమ దొరుకుతాయని భావించి.. భర్తతో, పిల్లలతో ఆ మాటే చెప్పారు. అద్దెలూ, భర్త పెన్షన్‌లో కొంత భాగం ఇస్తేసేవ చేస్తాననడంతో వారూ సరేనన్నారు. 'ప్యూర్ స్మైల్' పేరుతో తన సేవా కార్యక్రమాల్ని 2017లో ప్రారంభించారు పర్వీన్. ప్రచార ఆర్భాటం లేకుండా అవసరం ఉన్నవారికి సాయం చేసుకోవడం మొదలుపెట్టారు. అందుకు మొదట నగరంలోని మురికివాడల్ని ఎంచుకున్నారు. టైలరింగ్ నేర్చుకున్నా కుట్టు మిషన్ కొనుక్కోలేకపోతున్నామని చాలామంది చెప్పడంతో వారికి మిషన్లు కొనిచ్చారు. 'జీవనజ్యోతి' పేరుతో ఇప్పటి వరకూ రూ.14 లక్షలతో 200 మందికి కుట్టుమిషన్లు ఇచ్చారు. త్వరలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తానంటారు పర్వీన్. టిఫిన్ దుకాణం పెట్టుకునేవారికి గ్రైండర్లు కూరగాయలూ, పండ్ల దుకాణాలు నడపాలనుకునేవాళ్లకి తోపుడు బండ్లు అందించారు. అక్కడ చాలామంది అర్ధాకలితో రోజులు గడుపుతుంటారని తెలుసుకున్నారు. అందుకే కుటుంబ సభ్యుల, బంధువుల పుట్టినరోజులూ, పెళ్లిరోజుల సందర్భంగా బస్తీల్లోనే అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేస్తుంటారు. వారంలో మూడు రోజులు.. రోజూ కనీసం 100 మంది ఆకలి తీరుస్తున్నారు. లాక్‌డౌన్ సమయంలో 50 రోజుల పాటు వందల మందికి అన్నదానం చేశారు. గతేడాది నెల్లూరులో వరదలు వచ్చినప్పుడు ఆహార పొట్లాలు వంట సామగ్రి, దుస్తులు అందించి ఉదారతను చాటుకున్నారు. నెల్లూరు రెడ్‌క్రాస్‌లో తలసీమియా విభాగానికి కో కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు పర్వీన్. దాదాపు 100 మంది చిన్నారులకు నెలలో రెండుసార్లు రక్తమార్పిడి సదుపాయాన్నీ, చికిత్సనీ అందిస్తోంది రెడ్‌క్రాస్. విడతలుగా వారంలో మూడు రోజులు రక్తం ఎక్కించుకునేందుకు చిన్నారులు వస్తారు. వారితోపాటు తల్లిదండ్రులూ. వీరందరూ మధ్యాహ్న భోజనానికి ఇబ్బంది పడటం చూసి.. సొంత ఖర్చులతో అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నెలలో ఒకరోజు చెన్నైకు చెందిన డాక్టర్ రమ్య అక్కడకు వచ్చి పిల్లల్ని పరీక్షిస్తారు. ఆ ఒక్కరోజే దాదాపు 50 మంది పిల్లలు వస్తారు. ఆ రోజు ఆహారంతోపాటు నిరుపేద కుటుంబాల చిన్నారులకు మందుల్నీ అందిస్తారు. వీటికి నెలకు రూ.30వేల ఖర్చవుతుంది. గత రెండేళ్లుగా ఈ సేవల్ని అందిస్తున్నారు పర్వీన్. స్వర్ణదీపం, కారుణ్య, విశ్వవెలుగు..లాంటి దివ్యాంగుల ఆశ్రమాలకు వాషింగ్ మెషీన్లు, ఫ్రిజ్‌లూ, ఫ్యాన్లూ, సిసి కెమెరాల్లాంటివి అందించారు. తల్లిదండ్రులు చనిపోవడంతోనో, మరో కారణంతోనో చదువులు ఆగిపోతున్నాయంటే వెంటనే ఆదుకుంటారు. ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల్లాంటివి కొనిస్తారు. ఇలా సాయం కోరి వచ్చే ప్రతి ఒక్కరికీ కాదనకుండా అండగా నిలుస్తారామె.

**బాధ్యతగా భావిస్తా...** 'మావారి రిటైర్మెంట్ తర్వాత.. లేనివారికి సాయపడే కొత్త బాధ్యతని దేవుడు అప్పగించాడని భావిస్తా. సేవాకార్యక్రమాలకు కుటుంబ సభ్యులూ, బంధుమిత్రుల నుంచి తప్ప ఇతరుల నుంచి విరాళాలు తీసుకోను. రంజాన్ మాసంలో జకాత్ రూపంలో రూ.లక్షలు సాయం అందిస్తాం. సుకన్య సమృద్ధి యోజన కింద పొదుపు చేసేందుకు 30 మంది పేదింటి ఆడపిల్లలకు ఏటా రూ.వెయ్యి చొప్పున అందిస్తున్నా. మున్ముందు నా సేవల్ని విస్తృతం చేస్తా. సాయం అందుకున్నవారి పెదాలపైన ఒక స్వచ్ఛమైన నవ్వు కనిపిస్తుంది. అదే మరింత మందికి సాయపడేందుకు ప్రేరణ కలిగిస్తుంది. అందుకే మా సేవా కార్యక్రమాలకు ప్యూర్‌స్మైల్ అని పేరు పెట్టా.' ❑



రోజూ అందం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం ఉండకపోవచ్చు. కానీ వారానికి ఒక్కసారైనా ఈ విషయాలపై కొంత సమయం కేటాయించాలంటున్నారు నిపుణులు.

- వారానికి ఒక్కసారైనా హెర్బల్ నూనెలతో శరీరానికి మర్దన చేసుకోండి. దీనివల్ల ఒత్తిడి తగ్గుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది.
- తీరిక దొరికనప్పుడల్లా ముఖంలో పేరుకున్న మృతకణాలను తొలగించుకునేందుకు స్క్రబ్ చేసుకుంటాం. అలానే వారానికోసారైనా శరీరం మొత్తానికి

## వారానికోసారైనా ఇలా చేయాలట !

అంటే.. వీపు, మెడ, కాళ్లకు కూడా స్క్రబ్ అవసరం. డీప్ క్లెన్సింగ్ మిల్క్‌ని అందుకోసం ఉపయోగించవచ్చు. పాలు పంచదార వంటి సహజసిద్ధమైన పదార్థాలనూ వాడచ్చు.

- చర్మంపై మృతకణాలు పోయి నిగారింపు రావాలంటే కనీసం అప్పుడప్పుడు ముఖానికి ఫేషియల్ అవసరం. అలాగని పార్లర్‌కే వెళ్లాలని లేదు. ఇంట్లో పండ్ల గుజ్జుతో కూడా ప్యాక్‌లు వేసుకోవచ్చు. తద్వారా ట్యాన్ పోయి ముఖం తాజాగా కనిపిస్తుంది. ❑

## వాల్‌నట్ హల్వా



**కావాలసిన పదార్థాలు :**

వాల్‌నట్స్ - ఒక కప్పు, పంచదార- అరకప్పు, పాలు - అరకప్పు, నెయ్యి-4 టేబుల్ స్పూన్లు, కుంకుమ పువ్వు-చిటికెడు గార్నిషింగ్ కోసం సిల్వర్ ఫాయిల్

**వాల్‌నట్ హల్వా తయారీ :** వాల్‌నట్స్‌ను బరకగా దంచుకోవాలి. పొడిచేసాకని పక్కనపెట్టుకోవాలి. ఒక గిన్నెలో పంచదార, పాలు, కుంకుమ పువ్వు వేయాలి. పంచదార కరిగి పొంగు వచ్చే వరకు వేడి చేసి, దించి పక్కన పెట్టాలి. ఆ తర్వాత మూకుడులో మూడు టేబుల్ స్పూన్ల నెయ్యి వేడి చేయాలి. అందులో వాల్‌నట్స్ పొడి వేసి, సన్నని మంట మీద బంగారు వర్ణంలోకి వచే ్చంత వరకు వేయించాలి. వేగిన తర్వాత దీనిలో పాల మిశ్రమం పోయాలి. రెండు నిమిషాలు బాగా కలపాలి. ఆ తర్వా మరో టేబుల్ స్పూన్ నెయ్యి కూడా వేసి కొద్దిసేపు బాగా కలుపుకోవాలి. అంచులు విడిచే వరకు ఉడికించుకోవాలి. నెయ్యి రాసిన పళ్ళెంలో ఈ మిశ్రమాన్ని పోసి చల్లారనివ్వాలి. దీనిపైన సిల్వర్ ఫాయిల్ అద్ది, ముక్కలుగా కట్ చేసుకుంటే వాట్‌నట్ హల్వా రెడీ. ❑

## దీపారాధనకు వత్తులు ఎలా వెలిగించాలి?

'దీపం జ్యోతి పరబ్రహ్మ.. దీపం జో యతి మహేశ్వర.. దీపేన సాధ్యతే సర్వం, సంధ్యాదీపం నమోస్తుతే.. అంటూ దీపారాధన చేసి సకల దేవతలను పూజించడం మనందరికీ ఎలిసిన విధానమే దీపారాధన ఎతో శ్రేష్టమైనది. ఇది సకల శుభాలను కలిగిస్తుంది. జీవితంలోవెలుగులు నింపుతుంది. అందుకే ప్రతి ఒక్కరికీ దీపారాధన ఎలా చేయాలో తెలిసి ఉండాలి. మరి, దీపావళి సందర్భంగా దీపం ప్రాముఖ్యం గురించి, దీపారాధన గురించి కొన్ని విశేషాలు తెలుసుకుంది.



**దుర్గుణాలు దూరం..** దీపంలో ఉన్న నూనె మనలో దాగున్న అనేక దుర్గుణాలకి సంకేతం అంటారు పెద్దలు. అందులోని వత్తి మనలోని అజ్ఞానానికి ప్రతీక. ఎప్పుడైతే మనం భక్తి భావనతో మనలోని దీపాని ్న వెలిగిస్తామో.. ఎమ్మదిగా మనలోని అజ్ఞానం దహిస్తుంది. దుర్గుణాలన్నీ మాయమవుతాయి. అని నిగూఢంగా చెబుతుంది దీపం. అందుకే వెలిగే దీపాన్ని అజ్ఞాన తిమిరాలను తరిమే శక్తికి, కాంతికి సంకేతంగా భావిస్తారు.

**వత్తి..** ఎన్నో రకాలు దీపం వెలిగించడంలో వత్తిది ముఖ్యమైన పాత్ర. దీపంలోని వత్తుల్లో చాలా రకాలే ఉన్నాయి. అయితే ప్రధానంగా దూది, తామరపువ్వు కాండం, అరటి కాండంతో చేసిన ఒత్తులు మాత్రమే ఉపయోగిస్తారు. మనం దేవుడికి ఏ రకమైన వత్తితో దీపారాధన చేస్తున్నాం. అనే అంశం మీద మనకు అందే ఫలం ఆధారపడి ఉంటుందని పండితులు చెబుతారు.

- సాధారణంగా దీపారాధనకి ఎక్కువమంది ఉపయోగించేవి దూదితో చేసిన వత్తులు. దూదిని పేని ఈ వత్తులను తయారు చేస్తారు. వీటితో దీపారాధన చేయడం వల్ల అదృష్టం కలిసి వస్తుందం టారు.
- తామరపువ్వు కాండంతో చేసే వత్తిని వాడితే.. సిరి సంపదలకు, విద్యా జ్ఞానానికి రూపాలైన దేవతా మూర్తులు లక్ష్మి, సరస్వతుల కటాక్షాలు సిద్ధిస్తాయని పెద్దల నమ్మకం.
- జిల్లేడు పూలు ఎండిపోయాక వాటి గింజలతో పాటు ఉండే దూది లాంటి పదార్థంతో కూడా వత్తులు చేసుకోవచ్చు. దీంతో వత్తి వెలిగిస్తే వినాయకుడి ఆశీస్సులతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందట.
- పార్వతీ దేవిని ప్రసన్నం చేసుకోవాలంటే.. పసుపు వస్త్రంతో చేసిన వత్తులు మంచివి. వివాహ జీవితం సాఫీగా సాగాలని, పిల్లల సంక్షేమం కోసం ప్రార్థించే వాల్లు ఎర్రని వస్త్రంతో దీపారాధన చేయాలి. దీనివల్ల దంపతుల మధ్య అవగాహన పెరిగి వివాహ జీవితం ఆప్యాయత, అనురాగాలతో కొనసాగుతుంది అంటారు పెద్దలు.

**ఒత్తులు సంఖ్య కూడా ముఖ్యమే..** దీపం వెలిగించడం మాత్రమే ముఖ్యం కాదు. ఎన్ని వత్తులతో వెలిగిస్తున్నామనే విషయాన్ని కూడా పరిశీలించుకోవాలి. ఎందుకంటే వీటి ద్వారానూ మనం పొందే ఫలితం మారుతుందని చెబుతారు పండితులు.

- ఒక ఒత్తితో దీపం వెలిగించిన వారికి విజయం సిద్ధిస్తుంది.
- రెండు ఒత్తుల దీపం ఇంట్లో, కుటుంబంలో సారస్యాన్ని పెంపొందించి శాంతి నెలకొనేలా చేస్తుంది.
- సంతాన ప్రాప్తి కలగాలంటే.. మూడు ఒత్తుల దీపంతోదైవాన్ని ఆరాధించాలి.
- నాలుగు ఒత్తులుతో చేసే దీపారాధన వల్ల పేదరికం దూరమవుతుంది.
- సంపద సిద్ధించాలంటే, ఐదు వత్తులతో దీపారాధన చేయడం శ్రేష్ఠం
- ఆరు ఒత్తులతో చేసే దీపారాధన వల్ల విజ్ఞానం ప్రాప్తిస్తుంది.

అయితే దీపారాధన ఎలాంటిదైనా సరే.. స్వచ్ఛమైన మనసుతో, సంపూర్ణ భక్తితో దేవుడికి మిమ్మల్ని మీరు అర్పించుకొని చేస్తే తప్పనిసరిగా ఫలితం ఉంటుంది. ❑

## కంటికింద వలయాలకు కాఫీ సీరం..


ముఖవర్చస్సును తగ్గించే కంటికింద వలయాలు, వాపు, నలపుదనం వంటివాటిని వీలైనంత త్వరగా దూరం చేయాలి. లేదంటే ఇవి శాశ్వత మచ్చలుగా మారే ప్రమాదం ఉంద. ఇంట్లోని పదార్థాలతోనే వీటిని మటుమాయం చేయొచ్చు అంటున్నారు నిపుణులు.



పావుకప్పు కాఫీగింజలకు పావుకప్పు బాదంనూనె, రెండు చెంచాల గ్రేప్‌సీడ్ ఆయిల్ లేదా ఆలివ్ నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని పొడి గాజుసీసాలో వేసి మూత పెట్టి, చల్లని ప్రదేశంలో ఉంచాలి. మధ్యలో రెండు మూడు రోజులకొకసారి నూనెలో కాఫీ గింజలు కరిగేలా బాగా షేక్ చేస్తుండాలి. రెండు వారాల తర్వాత మెత్తని వస్త్రంతో ఈ నూనెను వేరే పొడిగా ఉండే సీసాలోకి వడకట్టి చల్లని ప్రదేశంలో భద్రపరిస్తే నాలుగైదు వారాలు నిల్వ ఉంచుకోవచ్చు. ఈ సీరంను రాత్రి నిద్రపోయే ముందు కంటి కింద రాసి, మృదువుగా రుద్ది ఆరనివ్వాలి. కాఫీ గింజల్లో కెఫీన్ కంటి కింది వలయాలను వాపును పోగొట్టడానికి దోహదపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ ముఖచర్మంలో పేరుకొనే ఫ్రీరాడికల్స్‌తో పోరాడి, చర్మాన్ని తాజాగా, మచ్చల్లేకుండా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇందులో పుష్కలంగా ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మాన్ని బిగుతుగా చేస్తాయి. దీంతో కంటికింద వాపు మాయమవుతుంది. ఈ మిశ్రమంలో కలిపిన బాదంనూనె కంటికింద చర్మాన్ని కాంతింతంగా, మృదువుగా మార్చి నలుపుదనాన్ని దూరం చేస్తుంది. కంటి చుట్టుపక్కల ఏర్పడే సన్నని గీతలను తగ్గించి వృద్ధాప్య ఛాయలనుంచి సంరక్షిస్తుంది.

**కాఫీ పొడితో...** రెండు చెంచాల కాపీపొడికి ఆరు చెంచాల బాదం నూనెతోపాటు రెండు విటమిన్ ఈ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పొడి గాజుసీసాలో నింపి చల్లని ప్రదేశంలో ఉంచి రెండు రోజులకొకసారి బాగా కలపాలి. వారం రోజుల తర్వాత ఈ మిశ్రమాన్ని వడకట్టి పొడిసీసాలో భద్రపరచాలి. ఈ సీరంను రెండు వారాలు నిల్వ ఉంచుకోవచ్చు. రెండు చుక్కల సీరంను కంటికింద వలయాకారంలో మృదువుగా మర్దనా చేసి ఆరనివ్వాలి. ఇందులోని విటమిన్ ఈ కంటికింద చర్మ కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వృద్ధాప్యఛాయలను త్వరగా రానివ్వదు. కంటి చుట్టూ ఉండే గీతలను మాయం చేసి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ❑

### చెలి చిట్కా



సూపు సిద్ధం చేస్తున్నప్పుడు అందులో కాస్త వెన్న లేదా పాలు జోడిస్తే భలే రుచిగా ఉంటుంది.

## కూర్చొనే పొట్ట తగ్గించేయండి !

తిన్నదంతా పొట్ట దగ్గరికే చేరుతోందని ఎన్నిసార్లు అనుకుంటాం! గంటలకొద్దీ కుర్చీకే పరిమితమయ్యే ఉద్యోగినులకు ఈ సమస్య మరీ ఎక్కువ. పరిష్కారమూ కూర్చొనే సాధించేయండిలా..



- కుర్చీలో రెండు పాదాలూ నేలను తాకేలా కాస్త ముందుకు కూర్చోండి. వెనక్కి తిరిగి మాట్లాడుతుంటాం చూడండి. అలా శరీరాన్ని తిప్పాలి. అయితే తల, భుజాలు, నడుము మాత్రమే తిరగాలి. కాళ్లు నిటారుగానే ఉండాలి. ఒక్కోవైపు పది సెకన్ల చొప్పున ఉండాలి. రోజుకు పది సెట్లు చొప్పున చేస్తే చాలు.
- కుర్చీలో ముందుకు కూర్చొని మడమలు మాత్రమే నేలమీద తాకేలా కాళ్లు చాపాలి. కుర్చీని రెండు చేతులతో పట్టుకొని ముందుకు వీలైనంత వంగాలి. 20 సెకన్లపాటు అలాగే ఉండి. తిరిగి సాధారణంగా కూర్చోవాలి. ఇలా 15 సార్లు చేస్తే సరి. ❑



## రెండుపండ్లు.. మూడు కూరలతో..



రోజూ ఆహారంలో కనీసం అయిదు భిన్న రకాల కూరగాయలూ/ ఆకుకూరలూ, పండ్లూ తీసుకునేవారిలో అనారోగ్య సమస్యలు తగ్గ ఆయుష్షు పెరుగుతోందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

- రోజూ అయిదు విడతల్లో రెండే రకాల పండ్లూ, కూరగాయలు తీసుకునేవాళ్లతో పోల్చితే రెండు పండ్లూ, మూడు కూరగాయలు/ఆకుకూరలు తీసుకునేవాళ్లలో.. గుండె జబ్బుల ముప్పు 12 శాతం, క్యాన్సర్ ముప్పు 10 శాతం, శ్వాసకు సంబంధించిన సమస్యలు 35 శాతం తక్కువని పలు అధ్యయనాల్లో తేలింది.
- ఒక విడతలో 125 గ్రాముల కూరగాయలూ/పండ్లూ, లేదా 250 గ్రాముల ఆకుకూరల్ని సలాడ్‌లుగా ఎలా తీసుకున్నా.. రెండింటి నుంచీ సమాన మోతాదులో విటమిన్లు, ఖనిజాలూ, ఫైబర్ అందుతాయి. కానీ కూరగాయలూ, ఆకుకూరల్లో క్యాలరీలూ, చక్కెర నిల్వలు తక్కువ. అందుకే వీటికే ఎక్కువగా తీసుకోమంటున్నారు. ముఖ్యంగా టైప్-2 మధుమేహం ఉన్నవాళ్లు పండ్లకంటే కూడా వీటికే ప్రాధాన్యమివ్వాలం టున్నారు.
- పండ్లూ, కూరగాయల్లో నిత్యం భిన్నమైనవి తీసుకోవడం చాలా ముఖ్యమని చెబుతున్నారు. అలాంటప్పుడే శరీరానికి భిన్నమైన పోషకాలూ, యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి. దాదాపు అన్ని రకాల పండ్లూ, కూరగాయలూ ఆరోగ్యానికి మేలు చేసేవే. అయితే మొక్కజొన్న, బంగాళాదుంప, బఠానీ లాంటివాటిలో ఉండే అధిక గ్లైసమిక్ వల్ల శరీరంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది. కాబట్టి వీటికి తక్కువగా తీసుకోవాలి.
- తాజావీ, ఫ్రిజ్‌లో ఉంచినవీ, సాధారణ లేదా సేంద్రియ విధానంలో పండించినవి.. వేటినైనా తీసుకోవాలి. స్థానికంగా అందుబాటులో ఉండే వాటిలో ఏవి తీసుకున్నా మేలే.
- సలాడ్లగానే కాకుండా స్మూథీలూ చేసుకోవచ్చు. ఉడికించి తినొచ్చు. కూరలూ వండుకోవచ్చు. ఇలా ఏ రూపంలో తీసుకున్నా వాటితో ప్రయోజనాలుంటాయట. కొద్దిగా నూనెలో కలవడంవల్ల శరీరం విటమిన్లనీ, యాంటీ కాక్సిడంఎట్లనూ బాగా శోషించుకుంటుందనీ చెబుతున్నారు నిపుణులు. మరెందుకు ఆలస్యం 'రెండు, మూడు.. నూరు'ని మీ ఇంట్లోనూ అవలంబించేయండి. ❑

## శుభాలందించే 'కార్తీకమాసం'



శివునికి ఎంతో ప్రీతికరమైన మాసం కార్తీకమాసం! ఈ మాసం ఆకాశదీపంతో ప్రారంభమవుతుంది. దేవాలయాలలో ధ్వజస్తంభానికి తాడు కట్టి చిన్న పాత్రలో దీపం వెలిగించి పైకెత్తుతారు. దీపం ధ్వజస్తంభంపై వెలుగులీనుతూ ఉంటుంది. కార్తీకమాసంలో వచ్చే ప్రతి రోజు శక్తివంతమైన రోజే. అయితే సోమవారాలకు అత్యంత ప్రధాన్యత ఉంది. సోమవారం అంటే అభిషేక ప్రియుడికి పీతికరమైన రోజు కాబట్టి, ఆ రోజు చేసే అభిషేకాలకు పరమేశ్వరుడు ఎక్కువగా ఇష్టపడతాడట. అదే విధంగా ఈ మాసంలో వచ్చే ఏకాదశి, పున్నమి పరమ పవిత్ర దినాలు చెబుతారు. తెలుగు మాసాలలో కార్తీకమాసం ఎంతో పవిత్రమైనది. ఈ మాసంలో శివునికిచేసే పూజకి కొండంత ఫలం లభిస్తుంది. శక్తుల నమ్మకం, దీపారాధనలు, దానధర్మాలు, అన్నదానం అన్నీ కూడా అనంతమైన పుణ్యఫలాలను అందిస్తాయని చెబుతారు. కార్తీకమాసం శివాలయాలలో దీపారాధన చేయడం వలన ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ మసమంతా ఉపవాసాలు, అభిషేకాలు, వ్రతాలు, రపత్యేక పూజలు, దీపారాధనలతో గృహాలు, దేవాలయాలు కళకళ లాడుతూ ఉంటాయి. కార్తీకమాసంలో 'దీపం' ప్రత్యేకత అందరికీ తెలిసిందే! మహిళలు సమీప నదులలో దీపాలను వెలిగించి వదిలే దృశ్యం, దీపాల వరుస చూస్తుంటే, ఎంతో రమ్యంగా, నేత్రపర్వంగా, హృదయానందకరంగా ఉంటుంది. శివకేశవుల అనుగ్రహాన్ని పొందడానికి అవకాశం కలిగించే పవిత్రమైన మాసం కార్తీకమాసం. ఈ మాసంలో ఒకోంకరోజు ఒక్కో విశేషాన్ని సంతరించుకుని కనిపిస్తుంది. కార్తీకమాసంలో మన పాటించే నియమాలే మనకు భగవంతుని అనుగ్రహం దక్కేలా చేస్తూ ఉంటాయి. కార్కీమాసంలో శివుడికి అభిషేకములు, మారేడు దళాలు సమర్పిం చినా శివ కటాక్షం లభిస్తుందంటారు. ఈ మాసంలో కార్తీక స్నానం, తులసి పూజ, శివకేశవుల స్తోత్ర పారాయణం, పూర్ణిమ ఏకాదశులలో చేసే శ్రీ సత్యనారాయణ వ్రతం అత్యంత శుభఫలాలు ఇస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శివునికి సోమవారం, రుద్రాక్షాలు, అభిషేకం, బిల్వపత్రం అంటే చాలా ఇష్టం. ఈ మాసంలో పంక్షాక్షరి నామాన్ని పఠిస్తే పాపాలన్నీ తొలగిపోతాయని, విబూధిని ధరిస్తే అనంత ఐశ్వర్యం కలుగుతుందని, రుద్రాక్షరాలను స్పర్శిస్తే శివుని అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వాసం. శివుడిని, శివతత్వాన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టం. అయితే ఆయన అనుగ్రహం పొందడం మాత్రం చాలా సులభం.

**- కాయల నాగేంద్ర.**

ఆధ్యాత్మికం




# ఇకపై బిసిసిఐ పే ఈక్విటీ పాలసీ

## పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు చెల్లింపు

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో ఇక పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు మ్యాచ్‌ఫీజులు చెల్లించాలని క్రికెట్ అత్యున్నత నిర్ణాయక మండలి బిసిసిఐ నిర్ణయించింది. బిసిసిఐ గౌరవ కార్యదర్శి జైషా మాట్లాడుతూ కాంట్రాక్టులో ఉన్న భారత మహిళా క్రికెటర్లకు పే ఈక్విటీ పాలసీని అమలుచేస్తున్నట్లు చెప్పారు. దీనితో ఇపుడు పురుషులు, మహిళా క్రికెటర్లకు మ్యాచ్‌ఫీజు ఒకేవిధంగా ఉంటుంది. బిసిసిఐ వివక్షను రూపుమాపడంతో మొదటి అడుగు వేసినట్లు జైషా ప్రకటించారు. బిసిసిఐ మహిళాక్రికెటర్లకు పురుషులతోసమానంగా మ్యాచ్‌ఫీజు ఇకనుంచి చెల్లిస్తామని తెలిపారు. టెస్ట్‌క్రికెట్‌మ్యాచ్‌కోసం రుసుములు వరుసగా రూ.15 లక్షలు, వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌కి రూ.ఆరు లక్షలు, టి20 మ్యాచ్‌కి రూ.3 లక్షలుచెల్లిస్తామని తెలిపారు. బిసిసిఐ నిర్ణయాన్ని భారత మాజీ క్రికెటర్ హర్భజన్‌సింగ్‌ప్రశంసించారు. బిసిసిఐ ఇతర క్రీడాసంస్థలకు ఒక ప్రమాణం నిర్దేశించిందని, ఇది ఆటలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు దోహదంచేస్తుందనినిజంగా ఇదొక చరిత్రాత్మక మైలురాయి అని అన్నారు. మాజీ కెప్టెన్ మిథాలిరాజ్ బిసిసిఐ నిర్ణయంపై హర్షం ప్రకటించారు. ఇదొక మంచి రోజని దేశంలో మహిళల క్రికెట్ ప్రోత్సాహానికి ఇదొక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. వచ్చే ఏడాది మహిళల ఐపిఎల్‌తోపాటు పే ఈక్విటీపాలసీ భారత్‌లోమహిళా క్రికెట్ కొత్తశకానికి నాందిపలికినట్లయిందని అన్నారు. 2020లో ప్రపంచకప్‌లో ఫైనల్‌కు చేరిన భారత మహిళా టీమ్ బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్‌క్రీడల్లో రజతపతకంతో మెరిసారు. ఇక ఆసియాకప్ టోర్నీని కైవసంచేసుకున్నారు.

# నెదర్లాండ్స్‌పై భారత్ గెలుపు


## 56 పరుగుల తేడాతో డచ్‌జట్టు ఓటమి




**సిడ్నీ:** టి20 ప్రపంచకప్‌లో భాగంగా నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 56 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందు బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 179 పరుగులుచేసింది. బదులుగా డచ్ నెదర్లాండ్స్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 123 పరుగులకే ఆలౌట్ అయింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్‌ను భువీ భయపెట్టాడు. తొలి ఓవర్ మెయిడిన్ వేసిన భువీ మూడో ఓవర్‌కూడా మెయిడిన్‌వేయడంతోపాటు విక్రమ్‌జిత్‌సింగ్ వికెట్‌తీసాడు. తొమ్మిది బంతుల్లో ఒకే ఒక్క పరుగుచేసిన విక్రమ్‌ను ఔట్ చేసాడు. వేగంగా ఆడిన ఓడౌడ్ 16 పరుగులతో అక్షర్‌పటేల్ బౌల్డ్‌చేసాడు. దీనితో నెదర్లాండ్స్ 20 పరుగులకే ఓపెనర్లు వికెట్లు నష్టపోయింది. తర్వాత బౌలర్లు వరుసగా నెదర్లాండ్స్ వికెట్లు తీసారు. భారత బౌలర్లలో భువీ మూడు ఓవర్లలో తొమ్మిదిపరుగులిచ్చి రెండు వికెట్లు తీస్తే అర్షదీప్, అక్షర్‌పటేల్, అశ్విన్‌లు కూడా తలో రెండు వికెట్లు తీసారు. నెదర్లాండ్స్ జట్టులో టాప్ స్కోరరుగా నిలిచిన ప్రింగ్లే 20ను మహ్మద్ షమీ పెవిలియన్‌చేర్చాడు. అంతకుముందు టాస్ గెలిచిన రోహిత్‌శర్మ ముందుగా బ్యాటింగ్‌చేయడానికి మొగ్గు చూపించారు.

కెఎల్‌రాహుల్ మరోసారి విఫలం కాగా రోహిత్‌శర్మ అర్ధసెంచరీతో టచ్‌లోకి వచ్చాడు. విరాట్‌కోహ్లీ అర్ధశతకంతో కీలక ఇన్నింగ్స్ ఆడగా దూకుడుగా ఆడిన సూర్య చివరి బంతికి సిక్స్ బాది అర్థసెంచరీపూర్తిచేసుకున్నాడు. దీనితోభారతక్ష్ రెండు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది.కోహ్లీ సూర్య మూడు వికెట్‌కు అజేయంగా 48 బంతుల్లో 95 పరుగులు జోడించారు. 25 బంతుల్లో 51పరుగులతో నాటౌట్‌గా నిలిచిన సూర్యకుమార్‌యాదవ్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు లభించింది. ఈ విజయంతో గ్రూప్బఇలో భారత్ పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉంది.



## మ్యాచ్ మధ్యలో స్టాండ్స్‌లో గర్ల్‌ఫ్రెండ్‌కు

# ప్రపోజ్ చేసిన యువకుడు

## ఐసిసి ఇన్‌స్టాలో వైరల్

**పెర్త్:** పార్కులోనో ఎవ్వరూ లేకుండాచూసి రహస్యప్రదేశాల్లోనూ అబ్బాయిలు అమ్మాయిలకు ప్రపోజ్‌చేసే రోజులుపోయాయి. ఇపుడు క్రికెట్ స్టేడియంలు వేదిక అయ్యాయి. నెదర్లాండ్స్ భారత్ మ్యాచ్‌జరుగుతుండగా ఒక వ్యక్తి స్టాండ్‌లో తన గర్ల్‌ఫ్రెండ్‌కు ప్రపోజ్‌చేసాడు. ఆ యువకుడి ప్రపోజ్‌కు అమ్మాయికూడా ఓకే చెప్పేసింది. ఈ విడియోను ఐసిసి ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్‌చేసింది. నెదర్లాండ్స్ బ్యాటింగ్‌లో ఇన్నింగ్స్ ఏడవ ఓవర్‌లో ఈఘటన జరిగింది. నెదర్లాండ్స్ 28/2 స్కోరుతో ఉన్నపుడే ఆ యువకుడు అమ్మాయికి ప్రపోజ్‌చేసాడు. ఐపిఎల్ 2021లో చెన్నై సూపర్‌కింగ్స్ పేసర్ దీపక్ చాహర్ కూడా తన స్నేహితురాలికి క్రికెట్ గ్యాలరీ స్టాండ్స్‌లోనే ప్రపోజ్‌చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఆ ప్రపోజ్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇపుడు ఈ యువకుడు స్టాండ్స్‌లోచేసిన ప్రపోజ్‌కూడా ఏకంగా ఐసిసి తన ఇన్‌స్టాలో అప్‌లోడ్‌చేసి నెట్టింట వైరల్‌చేసింది.

# గాయంతో శ్రీలంక స్టార్‌పేసర్ దూరం

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో శ్రీలంక జట్టును గాయాలు వీడటంలేదు. ఇప్పటికే ముగ్గురు టాప్ ఆటగాళ్లు గాయాలతో జట్టును వీడగా తాజాగా లంక స్టార్‌పేసర్ బినురా ఫెర్నాండో కూడా జట్టును వీడాల్సి వచ్చింది. తొడ కండరాల గాయంతో టి20 ప్రపంచకప్‌నుంచి వైదొలిగాడు. ఆతనిస్థానంలో 27 ఏళ్ల ఆసిత ఫెర్నాండోను ఎంపికచేసినట్లు లంక క్రికెట్‌బోర్డు వెల్లడించింది. ఐర్లాండ్‌తో తొలిమ్యాచ్‌లో గెలిచిన లంకకు తర్వాత ఆస్ట్రేలియా చేతిలో పరాజయమే ఎదురైంది. ఆసీస్‌తో మ్యాచ్‌లో బౌలింగ్‌చేసిన బినురా ఫెర్నాండో తన తొలి ఓవర్‌లోనే గాయపడ్డాడు. ఓవర్‌ఐదో బంతి వేస్తుండగా తొడ కండరాలుపట్టేయడంతో మ్యాచ్‌నుంచి పక్కకు తప్పుకున్నాడు. అప్పటినుంచి గాయంనుంచి కోలుకుని ఫెర్నాండో తాజాగా టి20 ప్రపంచకప్ మొత్తానికే దూరం అయినట్లు బోర్డు ప్రకటించింది. ఇప్పటికే దనుష్క గుణతిలక, దుష్మంత చమీరా, దిల్షాన్ మధుషనకలు గాయాలతో జట్టును వీడారు. గ్రూప్‌వన్‌లో ఉన్న శ్రీలంక ఒక గెలుపు, ఒక ఓటమితో పాయింట్లపట్టికలో రెండోస్థానంలో ఉంది. శనివారం సిడ్నీలో కివీస్‌తో తలపడుతోంది.

# బంగ్లాదేశ్‌ను చిత్తుచేసిన దక్షిణాఫ్రికా

## 104 పరుగుల తేడాతో భారీ విజయం




**సిడ్నీ:** టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా జట్టు బోణీచేసింది. సిడ్నీ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాను ఓడించింది. 206పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కేవలం 16.3 ఓవర్లలో 101 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో దక్షిణాఫ్రికా 104 పరుగుల తేడాతో విజయం సాధించింది. బంగ్లా బ్యాటర్లలో లిటన్ దాస్ 31 బంతుల్లో 34పరుగులు, సౌమ్యసర్కార్ 15 పరుగులుచేసి పర్వాలేదనిపించారు. మిగిలిన బ్యాటర్లు విఫలం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అన్రిచ్‌నోర్జే, నాలుగు వికెట్లతో దుమ్మురేపాడు. షంసీ మరో మూడు వికెట్లతో సత్తాచూపించాడు. 206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాకు మంచి స్టార్ట్ లభించింది. కగిసో రబాడా వేసిన ఓవర్‌లోనే ఏకంగా 17 పరుగులు చేసారు బంగ్లా ఓపెనర్లు. తర్వాతనుంచి దక్షిణాఫ్రికా బౌలర్ల షో ప్రారంభించారు. అన్రిచ్‌నోర్జే ఖాతాలోనే తొలిమూడు వికెట్లు పడిపోయాయి. 39 పరుగులకే మూడు వికెట్లునష్టపోయింది. తర్వాతకూడా ఏదశలోను టార్గెట్‌దిశగా బంగ్లా ఇన్నింగ్స్ సాగలేదు. సఫారీ బౌలర్లు వరుసవిరామాల్లో వికెట్లు తీస్తూ బంగ్లా బ్యాటర్లపై ఒత్తిడిపెంచారు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు రెచ్చిపోయారు. 20 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టానికి 205 పరుగులుచేసారు. రిల్లీ రూసో 56 బంతుల్లో 109 పరుగులు, ఏడుఫోర్లు ఎనిమిది సిక్స్‌లుసాధించాడు. క్వింటన్ డీకాక్ 38 బంతుల్లో 63పరుగులుచేసాడు. ఇద్దరే 168 పరుగులుచేసారు. బువమా రెండు, ట్రిస్టన్ స్టబ్స్ ఏడు, మార్క్రమ్ 10 పరుగులేచేసి నిరాశపరిచారు. బంగ్లా బౌలర్లలో షకీబ్ రెండు వికెట్లుతీస్తే టస్కిన్ , ఆసిప్ హుస్సేన్ హసన్ మహ్మద్ తలా ఒక వికెట్ తీసారు. ఇప్పటివరకూ ఈమెగా టోర్నీలో ఇదే అత్యధికస్కోరు.

# ఐదేళ్ల సగటుకంటే పెరిగిన చమురు ధరలు

**వాషింగ్టన్, అక్టోబరు 27:** రాబోయే రెండేళ్లలో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పడతాయని ప్రపంచబ్యాంకు అంచనా వేసింది. అయితే గత ఐదేళ్ల సగటు ధరతో పోలిస్తే మాత్రం అధికంగానే ఉంటాయని తెలిపింది. చాలా దిగుమతులు భారంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఫలితంగా ఆహార, ఇంధన సంక్షోభం తలెత్తొచ్చని చెప్పింది. ప్రపంచ దేశాల ఆర్థికవ్యవస్థలు మందగించడం కూడా చమురు ధరలు దిగిరావడానికి దోహదం చేస్తుందని తెలిపింది. 2023లో చమురు ధరలు 11శాతం, 2024లో 12శాతం తగ్గే అవకాశం ఉందని ప్రపంచబ్యాంకు ఓ నివేదికలో తెలిపింది. ఈ లెక్కన



బ్రెంట్ చమురు బ్యారెల్ ధర 2023 లో 92 డాలర్ల వద్ద, 2024లో 18 డాలర్ల వద్ద చలించే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. గత ఐదేళ్ల సగటు ధర 60 డాలర్లతో పోలిస్తే ఇది ఎక్కువేనని తెలిపింది. సహజవాయువు, బొగ్గు ధరలు కూడా వచ్చే యేడాదిలో తగ్గుతాయని పేర్కొంది. అయినప్పటికీ, గత ఐదేళ్ల సగటుతో పోలిస్తే

దేశాల కరెన్సీల విలువ క్షీణించిన నేపథ్యంలో ధరలు తగ్గినప్పటికీ, మాత్రం ధరలు రెండింతలకు పైగా ఉంటాయని చెప్పింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, మధ్యాహ్నం ఒక దశలో స్వల్ప నష్టాల్లోకి జారుకున్నాయి. కానీ తిరిగి కొనుగోళ్ల మద్దతుతో చివరి అర గంటలో పుంజుకొని లాభాల్లో ట్రేడింగ్‌ను ముగించాయి. ఆసియా సూచీలు లాభాల్లో ముగియడం దేశీయ మార్కెట్లకు కలిసొచ్చింది. మరోవైపు ఆర్థిక



మాంద్యం భయాలు బలపడుతున్న నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు రేట్లను పెంచడంపై కొంత నెమ్మదించే అవకాశం ఉందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. సెన్సెక్స్ ఉదయం 59,792.32 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 212.88 పాయింట్లు పెరిగి 59,756.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.60 పాయింట్లు పెరిగి 17,736.95 పాయింట్ల వద్ద స్థిరపడింది. టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా,భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాబర్ ఇండియా షేరు 4శాతం పెరిగి ఇంట్రాడేలో 551 రూపాయల వద్ద గరిష్టానికి చేరింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ అమెరికా విభాగం ఆధునికీకరణకు ఇటలీకి చెందిన బ్యాంకు రుణ మంజూరుకు ముందుకొచ్చాయి. దీంతో కంపెనీ షేరు 5శాతానికిపైగా పెరిగింది.

# వాణిజ్యం

## వచ్చే యేడాది జీతాల పెంపు అనుమానమే

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** 2023లో ప్రపంచ వ్యాప్తంగా జీతాల పెంపుపై ఒక సర్వే నిర్వహించారు. 2023లనూ ద్రవ్యోల్బణం పెరుగుతుందని అంచనా వేయడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కంపెనీల పనితీరు కూడా పేలవంగా ఉన్నందున ఊహించిన స్థాయిలో జీతాల పెంపు ఉండదని నిపుణులు చెబుతున్నారు. చాలా దేశాల్లో కంపెనీలు శాలరీ హైక్స్ ప్రకటించవని తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో




కొన్ని దేశాల్లోమాత్రం ప్రస్తుత వేతనం కంటే ఎక్కువ చెల్లించనున్నట్లు సర్వేలో తేలింది. అయితే ఈ జాబితాలో భారత్ ఉంటుందా అని చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధిక ద్రవ్యోల్బణం ఉన్నప్పటికీ, భారత పారిశ్రామిక వృద్ధి శుభసూచికంగానే చెప్పుకోవచ్చు. అందువల్ల వచ్చే యేడాది యథావిధిగా జీతాల పెంపును కంపెనీలు ప్రకటిస్తాయని సర్వే నివేదిక వెల్లడించడం విశేషం. కెయు కార్మికులకు 2022 చెడ్డ సంవత్సరం అని చెప్పవచ్చు. ఎందుకంటే అక్కడి ఉద్యోగులకు సగటున 3.5 శాతం వేతనాలు పెరిగినప్పటికీ, 9.1శాతం మంది ఉద్యోగులకు మాత్రం ద్రవ్యోల్బణం కారణంగా జీతాలు తగ్గించారు. 2023లో మరో 4 శాతం మంది బ్రిటన్‌లో వేతన కోతను ఎదుర్కోవచ్చని వెల్లడైంది. 2023లో జీతాలు పెరుగుతాయని భావిస్తున్న టాప్-10 దేశాల జాబితాను ఒకసారి గమనిస్తే, ఇందులో 4.6 శాతం వేతనాల పెంపుతో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాత 4శాతంతో వియత్నాం, 3.8శాతంతో చైనా, 3.4శాతంతో బ్రెజిల్, 2.3 శాతంతో సౌదీ అరేబియా, 2.2శాతంతో మలేషియా, 2.2శాతంతో కంబోడియా, 2.2శాతంతో థాయిలాండ్, 2శాతంతో ఒమన్, 1.9శాతంతో రష్యా జీతాల పెంపును ప్రకటిస్తాయని సర్వే తెలిపింది.

# ఉబెర్‌కు రూ.20వేల జరిమానా

**ముంబై, అక్టోబరు 27:** ముంబైకి చెందిన ఓ వినియోగదారుల ఫోరం ఉబర్ ఇండియాపై 20వేల రూపాయల జరిమానా విధించింది. క్యాబ్ బుక్ చేసుకున్న వ్యక్తికి ఆలస్యంగా సేవలు అందించిన కారణంగా ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2018లో జరిగిన ఈ ఘటన జరగ్గా, వినియోగదారుడికి అనుకూలంగా తాజాగా తీర్పు వెలువడింది. ముంబైకి చెందిన కవితా శర్మ అనే న్యాయవాది 2018 జూన్ 12న చెన్నైకి వెళ్లాల్సిన విమానం ఎక్కాల్సి ఉంది. విమానాశ్రయానికి 36 కి.మీ దూరంలో ఆమె ఇల్లుంది. అక్కడి నుంచి ఆమె మధ్యాహ్నం 3.29గంటలకు క్యాబ్ బుక్ చేశారు. కానీ యాప్‌లో చూపించిన దాని కంటే క్యాబ్ 14 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది. అదీ మధ్యలో పలుసార్లు డ్రైవర్‌కు కాల్ చేయాల్సి వచ్చిందని కోర్టుకు అందించిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పైగా ఫోన్‌లో మాట్లాడుతూ, ప్రయాణాన్ని మరింత ఆలస్యంగా ప్రారంభించాడని తెలిపారు. ఆపై వేరే మార్గంలో వెళ్లి కొంత సమయం సిఎన్‌జి స్టేషన్‌లో ఆపి మరింత జాప్యం చేశాడని చెప్పారు. దీంతో 15-20 నిమిషాలు ఆలస్యమైందని తెలిపారు. అప్పటికే విమానం వెళ్లిపోయిందన్నారు. దీంతో మరో టిక్కెట్ కొనుక్కొని తర్వాతి విమానానికి వెళ్లాల్సి వచ్చిందన్నారు.




# వాట్సాప్ అంతరాయంపై ఫోకస్


**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ సేవల్లో ఈ నెల 25న అంతరాయం ఏర్పడిన విషయం విదితమే. భారత్‌సహా పలు దేశాలు దాదాపు 2 గంటలపాటు సేవలు నిలిచి పోయాయి. ఆ సమయంలో సందేశాలు పంపడం వీలు పడలేదని, వెబ్ వాట్సాప్ కూడా కనెక్ట్ కాలేదని యూజర్లు ఫిర్యాదు చేశారు. కొంత సమయం తర్వాత సమస్య పరిష్కారమైంది. గతంలోనూ పలుమార్లు వాట్సాప్ సేవల్లో అంతరాయం ఏర్పడినప్పటికీ ఈ స్థాయిలో సమస్య తలెత్తడం ఇదే తొలిసారి. కలిగిన అసౌర్యానికిగానూ వాట్సాప్ క్షమాపణ సైతం చెప్పింది. కానీ అందుకు గల కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ వ్యవహారంపై తాజాగా భారత




ప్రభుత్వం దృష్టిసారించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను తెలియచేయాలని వాట్సాప్‌ను వివరణ కోరింది. సాంకేతిక సమస్య కారణంగా అంతరాయం ఏర్పడిందా? సైబర్ ఎటాక్ ఏమైనా జరిగిందా? అనే కోణంలో వాట్సాప్ నుంచి ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ వివరణ కోరినట్లు తెలిసింది. భారత్‌కు చెందిన కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌తో సమన్వయం చేసుకుంటూ అంతరాయానికి గత కారణాలను అన్వేషించాలని సూచించింది. వాట్సాప్ వివరణ కోరిన విషయాన్ని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ కూడా ధృవీకరించారు.

# ఇండస్ ఇండ్ బ్యాంకుతో కైనటిక్ గ్రీన్ టైఅప్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ కంపెనీ కైనటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ పవర్ సొల్యూషన్స్ వినియోగదారులకు ఫైనాన్స్ సౌకర్యాలు అందించేందుకు ఇండస్ ఇండ్ బ్యాంకుతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా కంపెనీ డీలర్‌షిప్‌ల వద్ద తన ఈవీలను కొనే కస్టమర్లకు సులభమైన, సరసమైన ఫైనాన్స్ అందించేందుకు ఈ ఒప్పందం చేసుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. కైనటిక్ గ్రీన్ ఇప్పటి వరకు 60వేల ఈవీలను విక్రయించింది. ఇండస్ ఇండ్ బ్యాంకు భాగస్వామ్యం ద్వారా వినియోగదారులు 100శాతం రుణాన్ని పొందవచ్చని, సౌకర్యవంతమైన చెల్లింపుల వ్యవధి, సరసమైన వడ్డీతో లభిస్తుందని కంపెనీ తెలిపింది. ఈ రుణ సౌకర్యం వేతనజీవుతలోత పాటు స్వయం ఉపాధి పొందే వినియోగదారులకు కూడా లభిస్తుంది. అంతేకాకుండా తక్కువ డాక్యుమెంటేషన్ ప్రక్రియ ద్వారా డిజిటల్ విధానంలో వేగవంతంగా రుణ ఆమోదం పొందవచ్చని కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వివరించింది. తమ కస్టమర్లకు సరసమైన, సులభమైన ఫైనాన్స్ సౌకర్యాలు అందించడానికి ఇండస్ ఇండ్ బ్యాంకుతో కలవడం సంతోషంగా ఉంది. దీని ద్వారా ఈవీలను కొనాలని భావించే వినియోగదారులకు అనువైన బ్యాంకింగ్, చెల్లింపు సేవలు లభిస్తాయని, పరిశ్రమలో గ్రీన్ మొబిలిటీ వేగవంతమవుతుందని కైనటిక్ గ్రీన్ వ్యవస్థాపకురాలు, సిఇఒ సులజ మోత్వాని అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.